7-19694

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone. 376

కుష్ఠు సమస్త మేహ వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మలేపిసిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథే రఘురామ గుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ చూడాపురం. కర్నూలు జిల్లా.

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 19] విజయవాడ • 2-4-1964 గురువారం [6 పేజీలు 7 న.పై.

పార్టీ విచ్ఛిన్నకులపై కఠినమైన క్రమశిక్షణచర్య తీసుకోవాలని కేంద్ర కార్యదర్శివర్గం నిర్ణయం

పార్టీ ఆంతరంగిక వివాదాన్ని రచ్చకెక్కించి, పార్టీ అధ్యక్షునిపై నీచమైన ఆరోపణలుచేసినందుకు అధిక్షేపణ

న్యూఢిల్లీ, మార్చి 31

పార్టీ ఆంతరంగిక పోరాటాన్ని రచ్చకెక్కించి పార్టీ ఛైర్మన్ శ్రీ ఎస్. ఏ. డాంగేపై తీవ్ర ఆరోపణలు చేసిన జాతీయ సమితి సభ్యులపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం నేడు సూచించింది.

గత రెండు రోజులుగా ఇక్కడ సమావేశమవుతున్న కేంద్ర కార్యదర్శి వర్గం నేటి సాయంత్రం సమావేశంలో నిర్ణయం తీసుకుంది. రేపు కూడ సమావేశం కొనసాగుతుంది. ఏప్రియల్ 9 నుండి ఇక్కడ ప్రారంభమయ్యే కేంద్ర కార్యవర్గం, జాతీయ సమితి సమావేశాల్లో సమర్పించడానికి ఈ సూచనలు తుది ముసాయిదాను కేంద్ర కార్యదర్శివర్గం రేపు పూర్తిచేయ వచ్చునని తెలుస్తోంది

క్రమశిక్షణదర్యాలు ఏ రూపంలో ఉండాలో పార్టీ కేంద్ర కార్యవర్గం, జాతీయ సమితి నిర్ణయిస్తాయి.

40 సంవత్సరాలకు పూర్వం అప్పటి బ్రిటిష్ ప్రభుత్వానికి శ్రీ డాంగే కొన్ని లేఖలు వ్రాసినట్టు, తనను విడుదలచేసే పక్షంలో ప్రభుత్వానికి సహాయపడగలనని ఆ లేఖలలో హామీ ఇచ్చినట్టూ ఆరోపిస్తూ ఒకవార పత్రిక ప్రచురించింది. ఆ లేఖలు పోర్జరీ అని మార్చి13వ తేదీన కేంద్ర కార్యదర్శివర్గం అందించింది. కాని కొంతమంది జాతీయసమితి సభ్యులు శ్రీ డాంగే వ్రాసినట్టు చెప్పబడుతున్న లేఖలు నూటికి నూరు పాళ్ళు నిజమేనని తీవ్ర ఆరోపణలు చేశారు.

పైగా శ్రీ డాంగే అధ్యక్ష పదవినుండి వైదొలగాలని వారు డిమాండు చేశారు. ఆ విధంగా వారు లేవదీసిన ప్రశ్నలను, చేసిన ఆరోపణలను కేంద్ర కార్యదర్శివర్గం ఈ రెండురోజులూ వివరంగా చర్చించి పైన పేర్కొన్న సూచనలను చేసింది.

శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ ఈ సమస్యపై వ్రాసిన లేఖ కూడ కేంద్ర కార్యదర్శివర్గం చర్చించినట్లు తెలుస్తున్నది. ఆ లేఖలో, ఒక కమిషన్ నియమించి ఈ అంశంపై సమగ్రవిచారణ జరపాలని ఆయన సూచించినట్లు తెలుస్తున్నది.

పార్టీ నాయకత్వంపై నీచమైన ఆరోపణలను, అభాండాలను వేసిన విచ్ఛిన్నకులపై తీవ్ర క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర కార్యదర్శివర్గం డిమాండు చేసింది. పార్టీ జాతీయ సమితికి సమర్పించే సూచనలలో శిక్షణాచర్యల స్వరూపాన్నికూడ నిర్ణయించాలని కొంతమంది సభ్యులు పేర్కొన్నారు. విచ్ఛిన్నకులు పార్టీని చీలదీసేందుకు నిర్ణయించుకొని రాజకీయంగా తమ వర్గం గడుపుకోవటంకోసం నాయకత్వంపై ఇటువంటి అభాండాలు వేస్తున్నారని కూడ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు అభిప్రాయపడ్డారు.

ఏప్రియల్ 16 నుండి జరిగే సింహళ కమ్యూనిస్టుపార్టీ మహాసభకు ముగ్గురు సభ్యులతో కూడిన సోహార్ద ప్రతినిధివర్గాన్ని పంపటానికి కేంద్ర కార్యదర్శివర్గం నిర్ణయించింది.

శ్రీ యోగీంద్రశర్మ ప్రకటన

అతివాదుల డాక్యుమెంటుపై

న్యూఢిల్లీ, మార్చి 31

తమ రహస్య కార్యక్రమాన్ని, యావత్తు పార్టీ కార్యక్రమంగా చలామణీ చేయడానికి అతివాదవర్గం ప్రయత్నిస్తున్నదని కమ్యూనిస్టు పార్టీ కేంద్రకార్యదర్శివర్గసభ్యులు శ్రీయోగీంద్ర శర్మ నిన్న ఇక్కడ విమర్శించారు.

పార్టీ కార్యక్రమాన్ని రూపొందించేందుకు నియమించిన కమిషన్‌లో అతివాదులను ఇరువైవారు సహకరించ లేదనీ, పైగా వారుతయారు చేసిన డాక్యుమెంట్లను పార్టీలో తమ వారమ కున్నవారికి మాత్రమే పంపిపెట్టడానికి పూనుకున్నారనీ, శ్రీ శర్మ విమర్శించారు.

"తాము తయారుచేసినడాక్యుమెంటులోఉన్న విషయాలేమిటో తెలుసుకోవడానికి కూడా మాకు అవకాశం ఇవ్వలేదు. దానిలో దాచిపెట్టుకొనేదేదోఉంది, కనుకనేవారలాచేశారు." అని ఆయన అన్నారు.

ఆ డాక్యుమెంటుమీద వారు సంతకాలు చేయకపోవడాన్నిబట్టి కూడా ఇలా అనుకోవలసి వస్తున్నదని ఆయన చెప్పారు.

షేక్ అబ్దుల్లాపై కేసు ఎత్తివేతకు నిర్ణయం

లోక్‌సభలో శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

షేక్ అబ్దుల్లా తదితరులపై నడుస్తున్న కేసును ఉపసంహరించుకొనడానికి నిర్ణయమైనదని నేడు లోక్‌సభలో మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ప్రకటించారు.

ఇందుకు అవసరమైన దరఖాస్తును స్పెషల్ కోర్టులో కాశ్మీరు అడ్వకేటు జనరల్ ప్రవేశపెడుతున్నారని ఆయనన్నారు.

శ్రీ జశ్వంత మెహతా ప్రభుత్వ దృష్టికి తెచ్చే తీర్మానాన్ని ప్రతిపాదించగా దానికి శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ అబ్దుల్లా విడుదల సమస్య కొంతకాలంగా కాశ్మీరు ప్రభుత్వం పరిశీలనలో ఉందనీ, ఆ తరువాత ఆ ప్రభుత్వానికి భారత ప్రభుత్వానికి మధ్య సంప్రతింపులు జరిగాయనీ తెలిపారు.

కాశ్మీరులో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఆ రాష్ట్రంలో నూతన వాతావరణాన్ని నెలకొల్పాలని ఆదుర్దా పడుతున్నదనీ, షేక్ అబ్దుల్లా విడుదలఅయితే అందుకు సహాయకారిగా వుంటుందని తలచబడిందని చెప్పారు.

శ్రీ శాస్త్రి యిలా చెప్పగానే శ్రీ ప్రకాశ్‌వీరశాస్త్రి మరికొంతమంది సభ్యులు 'షేగ్గు' 'షేగ్గు' అని కేకలు వేశారు.

షేక్ అబ్దుల్లాపై కేసు చాలా కాలంగా నడుస్తున్నందున, ఆయన చాలా కాలం డిటెన్షన్‌లో వున్నందున కాశ్మీరు ప్రభుత్వం ఆయనను విడుదలచేసే పక్షంలో భారత ప్రభుత్వం అందుకు అడ్డుపడ దలచలేదని శ్రీ శాస్త్రి వివరించారు

ఇంకా యిప్పుడు కాశ్మీరు ప్రభుత్వం ఆయనపై కేసును ఉపసంహరించడానికి నిర్ణయము తీసుకున్నది.

శ్రీ జశ్వంత్ మెహతా,

భారత ప్రభుత్వంతో ఈ సందర్భంలో కాశ్మీరు ప్రభుత్వం సంప్రతించినదా? అబ్దుల్లా విడుదలవలన కాశ్మీరులోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిలో ఏమైనా మార్పు కలుగుతుందేమో ఆలోచించటం జరిగిందా?

శాస్త్రి భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరిగాయని యింతకుముందే నేను చెప్పాను రెండో ప్రశ్నకు జవాబు లేదు,

శ్రీ ప్రకాశ్‌వీరశాస్త్రి ప్రశ్నకు ఆ మంత్రి సమాధానం చెపుతూ ఈ విషయంలో భారత ప్రభుత్వంపై ఎలాంటి వొత్తిడి రాలేదన్నారు,

అబ్దుల్లాను అరెస్టుచేసింది కాశ్మీరు ప్రభుత్వమే గాబట్టి విడుదలచేసే నిర్ణయంకూడా ఆ ప్రభుత్వమే తీసుకొన్నది, అందువలన మధ్యలో భారతప్రభుత్వ సమస్యేమీలేదు.

కాశ్మీరును యిచ్చివేయడానికి అబ్దుల్లా విడుదల నాందీప్రస్తావన అని వ్యంగంగా శ్రీ శాస్త్రి బదులుచెపుతూ కాశ్మీరు భారత అంతర్భాగమనీ, ఇంక కాశ్మీరును వదలివేసే సమస్య లేనేలేదని స్పష్టంగా చెప్పారు.

'పవిత్ర ప్రజా సేవనుండి ఏ విచ్ఛిన్నకులూ నన్ను వేరుపర్చలేరు'

కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ శ్రీ డాంగే ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 31

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంపైన, తనపైన అభాండాలువేసే "ఉద్యమాని"కి దేశంలోపల, వెలుపల నాయకత్వం వహిస్తున్న విచ్ఛిన్నకులు, పార్టీనిగాని - తననుగాని నాశనం చేయలేరనీ, సుఖవంతమైన జీవితానికి, సోషలిజానికి సాగే మహత్తర ప్రజోద్యమాన్ని వీరు విచ్ఛిన్నం చేయడం అసాధ్యమనీ కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ శ్రీ ఎస్. ఏ. డాంగే నేడు ఉద్ఘాటించారు.

తనపై కొంతమంది జాతీయ సమితి సభ్యులు చేసిన ఆరోపణలపై నేడు శ్రీ డాంగే పత్రికా ప్రకటనచేశారు.

ఈఅభాండాలుమోపేవారిని తుదకంటా ఎదుర్కొంటాననీ, ప్రజలకు సేవచేసే కర్తవ్యోన్ముఖత నుండి తన నెవరూ వేరుపరచ జాలరనీ శ్రీ డాంగే పక్కాగాచెప్పారు.

"ఉద్యమ కార్యక్రమం ముందుకు సాగుతుంది" అని శ్రీ డాంగే ఉద్ఘాటించారు.

కొంతమంది జాతీయసమితి సభ్యులకోర్కె ప్రకారం కేంద్ర కార్యవర్గం, జాతీయ సమితి సమావేశాలకు మీ రధ్యక్షత వహిందబోవటం లేదని వచ్చిన వార్తలు నిజమేనా అన్న ప్రశ్నకు ఆయన ఇలా సమాధాన మిచ్చారు,

'ఆవిధంగా నేను ఎందుకుచేయాలి? పార్టీ ఛైర్మన్‌గా అధ్యక్ష స్థానంలో ఉండేహక్కు నాకుంది".

శ్రీ డాంగే ప్రకటన పూర్తి పాఠం ఇలా ఉంది:

"అత్యంత ఆందోళనతో కూడిన బందలాదిలేఖలు నాకు వస్తున్నాయి వ్యక్తిగతంగా నాపైన, అదే విధంగా మొత్తం పార్టీపైన మోపిన ఈ నీచమైన అభాండాలను ఎదుర్కొనేందుకు నేను చేయనున్న దేమిటనీ, కార్మిక సంస్థలూ, పార్టీ ప్రారంభించిన ప్రజాపుద్యమాల కార్యక్రమాన్ని నేను కొనసాగించబోతున్నానా? అనీ అడుగుతున్నారు.

"ఈ సమస్యను చర్చించేందుకు జాతీయ సమితి త్వరలో సమావేశం కానున్న సందర్భంలో నా స్వవిషయాన్నిగురించి ప్రజలకు కొంత చెప్పవలసిన బాధ్యత నాపైన ఉంది ఈ పోర్జరీలను 40 సంవత్సరాలకు పూర్వం బ్రిటీషు గూఢచారులు సృష్టించారు. వీటిని నాపైన వ్యక్తిగతంగా మోపారు. నా ద్వారా మొత్తం కమ్యూనిస్టుపార్టీని విచ్ఛిన్నం చేయాలనీ, సర్వ నాశనంచేయాలనీ వారు ప్రయత్నించారు.

"నా కామ్రేడ్స్‌కు, శ్రేయోభిలాషులకు, కార్మికులకు, యావన్మందికీ ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఈ అభాండాలను తుదకంటా పోరాడి తీరుతాను, ప్రజల ఎడ నాకుగల సేవా తత్పరతనుండి ఇవేమీ నన్ను వేరుపరచజాలవు ఉద్యమ పురోగమనం మున్ముందుకు సాగితీరుతుంది."

దేశం లోపల వెలుపల - ఈ అభాండాలకు నాయకత్వం వహిస్తున్న పార్టీ విచ్ఛిన్నకులను ఎదుర్కొనితీరాలి. తొలగించాలి. పార్టీనిగాని లేదా నన్నుగాని వీరు నాశనం చేయలేరు. సుఖమయ జీవితానికి, సోషలిజానికి నాగే ప్రజోద్యమాన్ని విచ్ఛిన్నంచేయటంలో వీరు కృతకృత్యులు కాలేరు"

"మనమంతా కార్యరంగంలోకి దూకుదాం, ఎటువంటి శంకలూ లేకుండ కృతనిశ్చయంతో ఈ కొత్త ప్రమాదాన్ని ఎదుర్కొందాం".

బ్రెజిల్‌లో అభివృద్ధినిరోధక సైనికవర్గాల విద్రోహ చర్యలు

విదేశీ గుత్త వ్యాపారవర్గాల కుట్రను గురించి అధ్యక్షులు గౌలార్ట్ వెల్లడి

రియోడిజనిరో, మార్చి 31

బ్రెజిల్‌లోని మినాస్ గెరియాస్‌రాష్ట్రంలోని జాయిజా డిఫోరా నగరంలోని సైనికదళం, జోవో గౌలార్ట్ అధ్యక్షుడుగాఉన్నప్రస్తుతప్రభుత్వంపై "తిరుగుబాటు" ప్రకటించింది. "ప్రజాస్వామ్యరక్షణకోసం" తిరుగుబాటు చేస్తున్నామని వారు అన్నట్లురాజధాని రియోడిజనిరోలో కర్నల్ బాయి సోరెస్ గోవ్ పాంతోవ్ ప్రకటించారు.

జాయిజ్ డి ఫోరాలో ఉన్న నాలుగవ సైన్యం మినాస్ గెరియాస్ రాష్ట్రానికి, రియోడిజనిరో రాష్ట్రానికి మధ్యగల సరిహద్దువద్దకు తరలిందని, ఇంతకుముందే, వార్తలు వెలువడ్డాయి.

మినాస్ గెరియాస్ రాష్ట్ర ముఖ్యపట్టణం నుండి సైనికులతోనూ, ఆయుధాలతోనూ నిండిన బస్సులూ, ట్రక్కులూ, జాయిస్ డిఫోరాపైపు సాగిపోతున్నాయని కూడా వార్తా సంస్థ ప్రకటించింది.

బ్రెజిల్ పర్యవేక్షణ జనరల్ కాస్టెల్లో బ్రాంకో యుద్ధశాఖ కార్యాలయంలో ఉన్నత సైనికాధికారులతో సమాలోచనలు జరుపుతున్నారని, అధికారులు తెలిపారు. ఈకార్యాలయం చుట్టూ రెండువేలమంది పాయుధ సైనికులు, టాంకులు, సాయుధ శకటాలతోసహా కాపలా ఉన్నారు.

సావోపౌలోని బ్రెజిల్ రెండవ సైన్యాన్ని సర్వసన్నద్ధం చేశారనీ, అక్కడ అంతా సన్నద్ధంగా ఉన్నదనీ, రేడియో వార్తలు తెలుపుతున్నాయి.

విదేశీ గుత్త సంస్థల కుట్రలపై గౌలార్ట్ ఖండన

శాంతి, తటస్థ విధానాలపైపు బాగా మొగ్గుచూపుతున్న గౌలార్ట్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి విదేశీనూవె గుత్తస్వామ్యవర్గాలు కుట్రలు పన్నుతున్నాయనీ, ఇప్పటి సంఘటన ఇందులో భాగమేననీ, అధ్యక్షులు గౌలార్ట్ నేడు, తన దేశప్రజల నుద్దేశించి చేసిన రేడియో, టెలివిజన్ ప్రసంగంవలన బయటపడుతుంది.

ఆయన తన ప్రసంగంలో ఈ దిగువ విషయాలు తెలిపారు.

గౌలార్ట్‌నీ, ఆయన ప్రభుత్వం అనుసరిస్తూన్న విధానాలనూ వ్యతిరేకిస్తూ దేశమంతటా ఒక ఉద్యమాన్ని లేవదీయడానికి అంతర్జాతీయ సూనె గుత్త వ్యాపారసంస్థలు డబ్బు గ్రుమ్మరిస్తున్నాయి. ఈ అంతర్జాతీయ గుత్తవ్యాపారస్తుల, దేశంలోని కొన్నిసంస్థల, ప్రయోజనాలకోసమే ఈఖర్చు.

ప్రభుత్వం ఏర్పరచిన జాతీయ సూనె పరిశ్రమ సంస్థకు దేశంలోని సూనెగుడ్డి పరిశ్రమపై గుత్తాధికారాన్ని దఖలుపరుస్తూ ప్రభుత్వం ఇటీవల ఒక ఉత్తరువు జారీచేసింది. ఇప్పుడు దేశంలో ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాన్ని ప్రేరేపిస్తున్నవారు ముఖ్యంగా ఈ ప్రభుత్వచర్యపట్ల వ్యతిరేకతతోనే వ్యవహరిస్తున్నారు.

తాను తలపెట్టిన సంస్కరణలను కొనసాగించి తీరుతానని, అధ్యక్షులు గౌలార్ట్, గత రాత్రి నాన్ కమిషన్డ్ సైనికోద్యోగుల సభలో ప్రసంగిస్తూ నొక్కి చెప్పారు.

దేశంలోని నావికోద్యోగుల ప్రవర్తన 1954 లో అప్పటి అధ్యక్షుడు వార్గాస్ ఆత్మహత్యకూ, 1961 లో ఆనాటి అధ్యక్షుడు క్వాడ్రోస్ రాజీనామాకూ కారణమయిందనీ, 1961 లో నాన్ కమిషన్డ్ సైనికోద్యోగులూ, ప్రభుత్వానికి విదేయులైనవారిలోనూ అధికారులూ అరెస్టు కాడానికికూడానావికోద్యోగులే కారణమనీ, గౌలార్ట్ ఈ ప్రసంగంలో అన్నారు ఇప్పుడు 'సైనిక క్రమశిక్షణ' పేరిట వీరిప్పుడు మరొక ప్రతిష్టంభనను తెచ్చిపెట్టడానికీ, పాయుధబలాల్లో చీలిక తేవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.

గతవారం ఈస్టర్ పండగ రోజుల్లో నావికోద్యోగులు కొందరు తిరుగుబాటు చేస్తున్నామన్నారు. ఆ కుట్రను ప్రభుత్వం ఆదిలోనే భగ్నం చేసింది.

తిరుగుబాటును అణచేందుకు గట్టి చర్యలు

జాయిజ్ డిఫోరాలోని సైనికదళం ప్రకటించిన తిరుగుబాటునుఅణచడానికి బలమయిన సైనికదళాలు బయలుదేరాయని ఆ ధ్యక్షవనంనుండి ప్రకటన వెలువడింది.

పార్లమెంటుముందు మహిళల ప్రదర్శన

చౌకడిపోలు పెట్టాలని, కరువుభత్యం పెంచాలని

న్యూఢిల్లీ మార్చి 31

తూర్పు పాకిస్తాన్‌లో మైనారిటీ మతానికు చెందిన స్త్రీల ప్రాణాలను, వారి గౌరవాన్ని కాపాడటానికి గట్టి దృఢమైన చర్యను తీసుకోవలసిందిగా కోరుతూ నేడు పార్లమెంటు ముందు అనేకమంది ఢిల్లీ స్త్రీలు, కొంతమంది తమ చంకల్లో చంటిబిడ్డలను వుంచుకొని ప్రదర్శనలు జరిపారు.

ఈ మహిళా ప్రదర్శనను ఢిల్లీజనసంఘం మహిళా విభాగంవారు ఏర్పాటు చేశారు.

ఢిల్లీలో ఇంకా ఎక్కువ చౌకడిపోలను ఏర్పాటుచేయాలనీ, ధరలు బాగా పెరిగిన దృష్ట్యా ఉద్యోగులందరికీ 25 శాతం కరువు భత్యం పెంచాలని ప్రదర్శకులు డిమాండ్ చేశారు.

ప్రదర్శకుల నుద్దేశించి ప్రసంగించినవారిలో శ్రీమతి కమల మధోక్, శ్రీ యు. యస్ త్రివేది (యస్. పి. జనసంఘం), శ్రీ యశ్‌పాల్‌సింగ్ (యస్. పి. స్వతంత్ర), శ్రీ మణిరామ్‌బాగ్రి (యస్. పి. సోష) వున్నారు.

అంతకుముందు మహిళా ప్రదర్శకులు పూరేగింపుగా కాన్నాట్‌ప్లేస్ పార్లమెంట్ స్ట్రీట్ గుండా నినాదాలతో పూరేగింపు జరిపారు

సుందరయ్య మొదలైనవారిపై కఠినచర్య అవసరం

ఉ. ప్రదేశ్ కమ్యూనిస్టు సెక్రటేరియట్ సిఫార్సు

లక్నో, ఏప్రిల్ 1

"పార్టీ విచ్ఛిన్నతకు పూనుకుంటూ, క్రామిక ప్రజల ఉద్యమానికి ద్రోహం తలపెట్టి, పార్టీ అధ్యక్షులు శ్రీ డాంగేపై అభాండాలు వేస్తున్న శ్రీ పి. రామమూర్తి, శ్రీ యం ఐనవఫున్నయ్య, శ్రీ పి సుందరయ్య, శ్రీ టి నాగిరెడ్డి గారలపై గట్టి దర్య తీసుకోవాలంటూ ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గం కేంద్ర పార్టీని కోరింది.

కార్యదర్శివర్గ సమావేశం యీ వారం జార్గండ్‌రాయ్ అధ్యక్షతనజరిగింది. పార్టీపైనా, పార్టీ నాయకత్వంపైనా మొదటైన అభాండాలు వేస్తూ యీ నాయకులు పార్టీలో తీవ్రమయిన పంతొభాన్ని సృష్టించారనీ వారిప్రవర్తన చాలా జుగుప్సాకరంగా వుందనీ చెబుతూ, పార్టీ ఐక్యతను కాపాడవలసిందిగా కార్యదర్శివర్గం సభ్యులకు విజ్ఞప్తి చేసింది.

సత్యాగ్రహకులు 5 బారాల శిక్ష

కావలి, ఏప్రిల్ 1

అదనపు భూమిశిస్తు చట్టానికి విరసనగా సత్యాగ్రహం చేసిన కావలి సత్యాగ్రహులకు అయిదు వారాల సాధారణ శిక్ష విధించాడు.

శిక్షపడినవారిలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సుబ్బారావు టౌన్‌పార్టీకార్యదర్శి శ్రీ రమణయ్య, కోవూరుటౌన్ కార్యదర్శి, శ్రీ ఓ. యస్. సుబ్బారెడ్డి, షేకర్‌నూల్, రామతుంద్రయ్య, పి. కోటారెడ్డి, ఎస్. చెన్నయ్య, ఎస్. సుబ్బరామయ్య, డి. ఆదిశేషయ్య, మస్తాన్ రెడ్డిగార్లు వున్నారు.

గుంటూరు పొగాకు కార్మికుల విజయం

వేతనాల పెంపుదలకు యజమానుల అంగీకారం

గుంటూరు, ఏప్రిల్ 1

ప్రస్తుతం యిస్తున్న కూలీరేటును ఏప్రిల్ 1 వ తేదీ నుంచి రూపాయికి 25 న పైసలు, వచ్చే సంవత్సరం జనవరి నుంచి 4 న. పైసలు, 1966 జనవరి నుంచి 5 న. పైసలు, పెంచడానికి పొగాకు కంపెనీల యజమానులు అంగీకరించిన ఫలితంగా నేషనల్ టుబాకో కంపెనీ కార్మికులు మినహా మిగతా కంపెనీల కార్మికులు సమ్మె విరమించారు.

దినవేతనాలను పొందే కార్మికులకు ఈ పెరుగుదల వర్తించుతుంది

ముఠా కార్మికుల వేతనాలను 10 శాతం పెంచడానికి అంగీకారం కుదిరింది

ఈస్టిండియా కంపెనీలో పనిచేసే కార్మికులకు, పనిరోజుల సంఖ్యతో నిమిత్తంలేకుండా ప్రసూతి సౌకర్యాలను కలిగి వడానికి మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వై. కె. ఎస్ ప్రకాశరావు అంగీకరించారు మిగతా కంపెనీలు కూడ ఈ విషయంలో అంగీకారాన్ని తెలిపే అవకాశం వుంది

ఈ వేళ తెల్లవారు ఝామున ఇండియన్ టుబాకో అసోసియేషను ప్రతినిధులకు గుంటూరు టుబాకో వర్కర్సు యూనియను ప్రతినిధులమధ్య ప్రారంభం అయిన రాజీ సంప్రతింపులు ఉదయం 8 గంటలకు ముగిశాయి

కార్మికులతరపున శాసనసభ్యులు, గుంటూరు టుబాకోవర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కనపర్తి నాగయ్య, కార్యదర్శి, కె. యం. లింగం, శ్రీయుతులు కట్టా వెంకట్రావు, జి. సూర్యనారాయణ, జి వి. కృష్ణారావుగార్లు సంప్రదింపులలో పాల్గొన్నారు.

ఇండియన్ టుబాకో అసోసియేషన్ తరపున శ్రీ యుతులు కె ఎస్. ప్రకాశరావు, నాళం నరసింహారావుగుప్తా, నరహరి, కొల్లూరి వెంకటేశ్వర్లు, మంగళదాస్, పార్థసారథి, సాల్మన్, కె. రామకృష్ణమూర్తి, వి వి. అప్పారావు, నాలాల వీరభద్రరావు, శ్రీ విశ్వనాథ రెడ్డిగార్లు పాల్గొన్నారు.

ఈ వివాద పరిష్కారానికి శ్రీ విశ్వనాథ రెడ్డి (నవభారత ఎంటర్ ప్రైజెస్) ప్రత్యేక కృషిసల్పారు, అందుకు కార్మిక సంఘం ఆయన్ను అభినందించింది.

వి. ఐ. టి. కంపెనీలో పనిచేసే కార్మికులకు కూడా ఈ వేతనాల పెంపుదల వర్తించుతుంది, ఈ కంపెనీ బ్రాంచీలలో పనిచేసే కార్మికులకు కూడా ఈ నిర్ణయాలు వర్తించుతాయి.

ఒంగోలు, మేదరమిట్ల కార్మికులకు కూడా గుంటూరు స్ప్యాక్టరీ రేట్లు అమలుపర్చడానికి అంగీకారం కుదిరింది.

వి. ఐ టి క్షణధర కంపెనీల ముఠా కార్మికులకు కూడా ఈ ఒప్పందం వర్తించుతుంది

నేషనల్ టుబాకో కంపెనీ వివాదం ఇంకా పరిష్కారంకాలేదు. సంప్రదింపులు సాగుతున్నాయి. ఈ కంపెనీ కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారు.

ఈ సందర్భంలో గాంధీపార్కులో జరిగిన కార్మికుల సభలో శ్రీయుతులు కనపర్తి నాగయ్య, కె యమ్. లింగం, జి. సూర్యనారాయణ, కొట్టా వెంకటాద్రి, జి. వి. కృష్ణారావు తదితరులు మాట్లాడారు. కోర్కెల సాధనకు ఐక్యంగా నిలబడిన కార్మికులను వక్తలు అభినందించారు. (వి. వి.)

అడ్వకేట్ జనరల్‌గా శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 1

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీ బుర్రా వెంకట సుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్ జనరల్‌గా నియమించబడ్డారు.

కర్నూలు విస్తు రూట్ల జాతీయకరణకు సంబంధించిన దావా విషయంలో సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పుపై అప్పటి ముఖ్యమంత్రి సంజీవరెడ్డి చేసిన వ్యాఖ్యానానికి నిరసనగా తన పదవికి రాజీనామా యిచ్చిన శ్రీ డి. నరసరాజు స్థానంలో ఈయన నియమితులయ్యారు.

శ్రీ బి సుబ్రహ్మణ్యం ప్రముఖ న్యాయవాదేకాకుండా రచయితకూడా. అభివృద్ధికర భావాలుకలవాడుగా ఈయనకు మేధావి వర్గంలో ప్రఖ్యాతి ఉంది. ఈయన వయస్సు 55 సంవత్సరాలు.

ఆర్. టి. సి. న్ ప్రకటన

హైదరాబాద్ ఏప్రిల్ 1

ఎస్. జి. ఓ. లకు, తదితర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కరువు భత్యాన్ని పెంచిన విధంగా ఆర్. టి సి. కార్మికులకు కూడా కరువు భత్యాన్ని పెంచే విషయమై పరిశీలన జరుపుతానని ఆర్. టి. సి. అధ్యక్షులు తమకు హామీ యిచ్చారని నేషనల్ రోడ్డుట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రకటనచేసి కార్మికులలో గందరగోళాన్ని సృష్టించి దానికి ప్రయత్నిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నేడొక ప్రకటనలో కార్మికులకు హెచ్చరించింది.

కరువుభత్యాన్ని 15 రూపాయలు పెంచాలని రోడ్డు ట్రాన్సుపోర్టు వర్కర్సు యూనియన్ డిమాండుచేస్తున్న సంగతిని ఈ ప్రకటనలో గుర్తు చేసింది.

కృష్ణాడివిజన్‌లో సమ్మెకు పిలుపిచ్చి, విఫలమయిన నేషనల్ యూనియన్ తన ప్రతిష్టను నిలబెట్టుకోవడానికి ఇటువంటి ప్రకటనలు చేస్తున్నదని పేర్కొన్నది.

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బుల్లెయ్య ప్రమాణ స్వీకారం

హైదరాబాద్. ఏప్రిల్ 1

ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టర్‌గా శ్రీ యల్ బుల్లెయ్యగారు నేడు తన బాధ్యతలను స్వీకరించారు. ఇంతవరకు ఆ బాధ్యతలను నిర్వర్తించిన వామన్‌రావుగారు మిన్నుశనివారం నాడు పదవీ విరమణ చేశారు.

జాతీయ సమైక్యతకు రష్యా విధానాలు

భారతదేశం నేర్చుకోవాలని శ్రీ కె. వి. ఎస్. మీనన్ హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 1

అనేక భాషలతో కూడిఉన్నా, పెద్దదేశమైనా సోవియట్ రష్యాలో ఉన్నతస్థాయిలో సమైక్యత ఉందని సోవియట్ రష్యాలో మాజీ భారత రాయబారి శ్రీ కె వి ఎస్. మీనన్ నిన్న యిచ్చట తెలియజేశారు

బైటనుండి వచ్చే బెదిరింపులవలన వచ్చే సమైక్యత ఎక్కువ కాలం నిలువదనీ, అనేక సమైక్యతాకమిటీలు సాధించిన దానికంటే చైనా దాడివలన ఎక్కువ సమైక్యత సిద్ధించినప్పటికీ అది ఎక్కువకాలం నిలవదని హెచ్చరించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోరష్యాలోని జాతీయ సమైక్యత అనే విషయంపై ప్రసంగిస్తూ యీ విషయం చెప్పారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ డి. ఎస్. రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని దుర్దటం మూలకంగా మతంతోసహా యితర సిద్ధాంతాలన్నీ పోయాయనీ, అయితే ప్రజల నిత్యజీవితంలో పలితాలను చేకూర్చని సిద్ధాంతం సమైక్యతను సాధించలే దన్నారు,

ఉమ్మడి వ్యవసాయం భారీపారిశ్రామికీకరణద్వారా ఆర్థిక సమైక్యత సాధించారని జాతిపితమహాత్ముని వారు నిమ్ము క్రిచెందారని సోవియట్‌రష్యాలో సాంస్కృతిక సమైక్యతకు విద్యఎక్కువగా తోడ్పడిందన్నారు.

భారతదేశంలోని పరిస్థితులను ప్రస్తావించి రష్యా అనుసరించిన విధానాలు మక్కికి మక్కి మనం అనుసరించ నవసరం లేదనీ, జాతీయ సమైక్యతను సాధించటంలో రష్యా మంచి నేర్చుకోవాల్సింది ఉందన్నారు.

భారతీయులు తమ సాంప్రదాయాలకు కట్టుబడి, విజ్ఞానంతోనూ, పట్టుదలతోనూ పనిచేస్తే బరాసలోనో, భద్రత సంఘంలోనో గొప్ప వారవటమేకాకుండా, దేశంలోకూడా గొప్పవాళ్ళమౌతామన్నారు.

• రెండు కూటములలోనూ మనకు స్నేహితులు ఉన్నప్పటికీ మన స్వాతంత్ర్యం రక్షించుకోవాలనీ ఉద్బోధించారు.

ఏప్రిల్ 3 న జాతీయ ఆందోళన కమిటీ సమావేశం

హైదరాబాద్. ఏప్రిల్ 1

ఏప్రిల్ 15 వ తేదీన పార్లమెంటు ముందు జరిగే సత్యాగ్రహ రూపాన్ని గురించి చర్చించి తుదినిర్ణయం చేసేందుకు జాతీయ ఆందోళన కమిటీ ఏప్రిల్ 3, 4, తేదీలలో ఢిల్లీలో సమావేశం అవుతున్నది.

పార్లమెంటుముందు సత్యాగ్రహం జేయడానికి నియమితులయిన వివిధ యూనియన్ల ప్రతినిధులు ఏప్రిల్ 13 వ తేది నాటికే ఢి

విశాలాంధ్ర

దండుగమారి ఖర్చులు

లోక్‌సభకు అంచనాలసంఘ అధ్యక్షులు శ్రీ అరుణచంద్రగుహ అందచేసిన నివేదికను పరిశీలించితే, ప్రభుత్వ యంత్రాంగంలో కొనసాగుతున్న దుబారా స్పష్టంగా కన్పించుతుంది. నివేదికలోని కొన్ని అంశాలు దినపత్రికల్లో ప్రకటిత మయ్యాయి.

ప్రభుత్వ రంగంలోని బృహత్ పారిశ్రామిక సంస్థ హిందూస్తాన్ స్టీల్ లిమిటెడ్ అధికారులు చేస్తున్న దండుగమారి ఖర్చులను గురించి కొన్ని సంగతులను అంచనాలసంఘ నివేదిక బయట పెట్టింది. ఈ సంస్థ ఉన్నతోద్యోగులు న్యూఢిల్లీ నగరం వెళ్ళినపుడు నివసించడానికి అశోకా హోటల్లో ప్రత్యేక వసతి సౌకర్యాలను ఏర్పరచుకున్నారు. అందుకుగాను ప్రతినెలా 1700 రూపాయలు చెల్లించుతున్నారు. ఇలాగే యితర ముఖ్యనగరాల్లోని హైక్లాసు హోటళ్ళలో వసతికిగాసుప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. ఐతే ఎంతో అద్దె చెల్లించుతున్న ఈ వసతిని సగటున నెలలో సగం రోజులు మాత్రమే వాడుకుంటున్నారు, ఇలా వృథా ఖర్చు ఎందుకుచేస్తున్నారని ప్రశ్నించితే, ప్రత్యేక అతిథి గృహాలను ఏర్పరచుకుంటే వాటి నిర్వహణకు నెలకు 4 వేల రూపాయలకు పైగా ఖర్చు అవుతుంది. కాబట్టి హైక్లాసు హోటల్లో నెలకు 1700 చెల్లించి శాశ్వత వసతిని ఏర్పరచుకోవడమే పొదుపుగా వుంటుందని సాకు చెబుతున్నారు.

ఈ వితండ వాదనను అంచనాల కమిటీ నిరాకరించింది. అలాగే ఉన్నతోద్యోగులు వాడుకునేందుకు కార్లను, ఇతర వాహనాలను ఎక్కువగా ప్రత్యేకించుట ద్వారా దుబారా జరుగుతోందనికూడ ఆక్షేపించింది.

హిందూస్తాన్ స్టీల్ లిమిటెడ్ అధికారులు వాడుకునేందుకు1962 సంవత్సరానికి ముందు ఆ సంస్థకు ఒక విమానంపుండగా, తదనంతరం 2వ విమానాన్ని కొన్నారు. 1961ఏప్రిల్ నుంచి 1963 మార్చివరకు ఈ సంస్థ విమానాలలో ప్రయాణంచేసినవారిలో ఇతరులు 680 మంది వున్నారు. అనగా ఈ ప్రయాణాల నిమిత్తం సంస్థ చేసిన మొత్తం ఖర్చులో మూడోవంతు ఇతరుల కొరకు వినియోగపడిందని అంచనాల కమిటీ విమర్శించింది.

అలాగే ప్రభుత్వ రంగంలోని హిందూస్తాన్ విమాన నిర్మాణ సంస్థకు చెందిన విమానంతూచ సరిగా వినియోగపడలేదని అంచనాల సంఘం అధిక్షేపించింది. ప్రభుత్వ రంగంలోని పారిశ్రామిక సంస్థల అధికారులు ఈ విధంగా ప్రత్యేక విమాన వసతి ఏర్పరచుకోవడం అవసరమూకాదు విపరీతంగా డబ్బు దండగవుతుంది; "అంతేగాక అధిక ఖర్చుతో పాటు నిశిత విమర్శనకు గురిఅవుతుంది" అని నివేదిక తేటతెల్లం చేసింది.

దిన పత్రికల్లో ప్రకటితమైన కేంద్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి నివేదికలోని అంశాలు కూడా ప్రభుత్వ యంత్రాంగంలో ప్రజల సొమ్ము ఎలా దుబారా అవుతుందో తెలుపుతున్నాయి. సంగీతనాటక అకాడమీకి కేటాయించిన సొమ్ములో లక్ష 89 వేలు గల్లంతు ఐనట్లుగా అనుమానించి, ఈ కేసును 1960 లో పోలీసు అన్వేషణకు పంపారు. కాని ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదనీ, అక్కౌంట్స్ కమిటీ ప్రభుత్వాన్ని ఆక్షేపించింది

పారిశ్రామిక కార్మికుల కొరకు నిర్మించిన గృహ వసతిలో కొంత భాగాన్ని ఇతరులకు కేటాయించినందుకు కొన్నివేల ఇండ్లు ఖాళీగా ఉంచినందుకు కమిటి విమర్శించింది. 1962 నాటికి కేంద్రప్రభుత్వ సబ్సిడీ 17 కోట్లు, అప్పుద్వారా 21 కోట్లు ఈ పథకానికి ఖర్చు చేశారు. లక్ష నాలుగువేల ఇళ్లు నిర్మించగా, అందులో 77 వేల ఇళ్లు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. నిర్మించిన ఇళ్లలో ఆంధ్రలో 34 శాతం, బీహారులో 42 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 38 శాతం, పారిశ్రామిక కార్మికులకు వినియోగపడటంలేదు. ఈ విధంగా అద్దె రూపంలోనే ప్రభుత్వానికి 23 లక్షలకు పైగా నష్టమొచ్చిందని కమిటీ నిరూపించింది.

దుబారాను అరికట్టాలనీ, పొదుపు చేయాలనీ ప్రతినిత్యం ప్రజలకు ప్రభుత్వాధికారులు మంత్రివర్యులు ఉపదేశాలిస్తుంటారు. కాని ప్రభుత్వ సంస్థలలోనూ, ప్రభుత్వ నిర్వహణలోనూ మరోవైపున విపరీతంగా దుబారా జరుగుతోంది. దండుగమారి ఖర్చులు పెరుగుతున్నాయి. అందుచేతనే ప్రభుత్వాధినేతల ఉపదేశాలు కేవలం అపహాస్యంగా ప్రజలకు తన్పించుతున్నాయి. కాబట్టి ప్రభుత్వ సంస్థలలోనూ, పరిపాలనా యంత్రాంగంలోనూ జరుగుతున్న దుబారాను అరికట్టేందుకు మంత్రివర్యులు ముందుగా చర్యలు తీసుకోవాలి. అలాగే ప్రభుత్వోద్యోగులలోని అవినీతిని, లంచగొండితనాన్ని నిర్మూలించాలి. అపుడే ప్రభుత్వాధినేతల మాటలకు ప్రజల్లో విలువ ఏర్పడుతుంది.

ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు చేస్తున్న దుబారా ఖర్చులు

అంచనాల సంఘం విమర్శ

న్యూఢిల్లీ మార్చి 31

పబ్లిక్ రంగంలో ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ఉపయోగించే కార్లు, విమానాలకొరకు అధిక ఖర్చులుచేయడాన్ని అంచనాల కమిటీ ఖండించింది.

కమిటీ అధ్యక్షులు శ్రీ అరుణచంద్ర గుహ నేడు కమిటీ 50 వ నివేదికను లోక్‌సభకు సమర్పించారు ముఖ్య పట్టణాలలో వసతి గృహాలు, అతిథిగృహాలను, సంస్థ కార్లను పబ్లిక్ సంస్థలు నిర్వహించే విషయం ఆ నివేదికలో చర్చించారు.

వివిధ పబ్లిక్ సంస్థలు వసతి, అతిథిగృహాలు సంస్థ కార్లు, బంధు రూపంగా నిర్వహిస్తున్న విషయం వారి పరిశీలనలో వచ్చిన వ్యత్యయి యీ విషయంలో సర్వే చేయాలని కమిటీ నిర్ణయించింది

హిందూస్తాన్ మెషిన్‌టూల్స్ కంపెనీ న్యూఢిల్లీలో అశోక హోటల్‌లో రెండు గదులను, నెలకు సగటున 1750 రూపాయల చొప్పున శాశ్వతంగా అద్దెకు తీసుకుంది. సగటున చూచినప్పుడు యీ గదులలో నెలలో పదిహేను రోజులు మాత్రం ఉంటారని ఆ నివేదికలో వెల్లడించారు.

హిందూస్తాన్ స్టీల్ కంపెనీకి యిప్పుడు రెండు విమానాలు ఉన్నాయనీ, 1962 సెప్టెంబరుకు పూర్వం ఒక్క విమానమే వుండేదనికూడా ఆ నివేదికలో పేర్కొన్నారు. కంపెనీ ఉద్యోగులే కాకుండా 1961 ఏప్రిల్ నుండి 1963 మార్చి మధ్య 680 మంది యితర ప్రయాణీకులు కూడా యీ విమానాల్లో ప్రయాణం చేశారనీ, యీ కాలంలో మూడేళ్ళు ఖర్చుఅయిన దాంట్లో మూడోవంతుకు కొంచెం తక్కువగా ఖాళీగా ప్రయాణం చేసినందున ఖర్చు అయ్యిందనీ నివేదికలో వెల్లడించారు.

హిందూస్తాన్ విమాన కంపెనీకి కూడా ఒక విమానం ఉందనీ, 1960-61 సంవత్సరంలో ఎనిమిది మంది యీ విమానంలో ప్రయాణంచేశారనీ, 1961-62 సంవత్సరంలో అసలు ఎవరూ ప్రయాణం చేయలేదనీ, 1962-63 సంవత్సరంలో 13 మంది మాత్రం ప్రయాణం చేశారని కూడా ఆ నివేదికలో, తెలియజేశారు.

ఈ కంపెనీకి విమానం అవసరంలేదనీ అందువలన దానిని వెంటనే అమ్మివేయాలని కమిటి అభిప్రాయ పడింది. 1962 సంవత్సరంలో అప్పటి ఒరిస్సా ముఖ్యమంత్రి కొరకు బెంగుళూరు, భువనేశ్వర్‌ల మధ్య రెండుసార్లు మాత్రం తిరిగిందని వివరాలు కూడా వెల్లడించారు.

హిందూస్తాన్ స్టీల్‌కంపెనీ నిర్వహిస్తున్న విమానాల విషయం ప్రస్తావించి, ప్రస్తుతం పబ్లిక్‌రంగం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా, ఆర్థికరీత్యాగానీ, అవసరం దృష్ట్యాగానీ దీనిని సమర్థించడం చాలా కష్టమైన విషయమని అభిప్రాయం తెలిపింది. ఖర్చు ఎక్కువ అవుతుందనేదే కాకుండా, ఆటువంటి సౌకర్యం కలిగించడం కంపెనీ అమిత వ్యయం చేస్తుందనే అభిప్రాయం కలిగి, విమర్శకు గురౌతుందని కూడా ఆ నివేదికలో తెలియ జేశారు.

విచారణ చేయాలని సూచన

హిందూస్తాన్ స్టీల్‌కంపెనీ విమానంలో కంపెనీ ఉద్యోగులు కాకుండా యితరులు ప్రయాణం చేయడానికి గల పరిస్థితులను విచారించాలని కమిటీ సూచించింది.

హిందూస్తాన్ మెషిన్ టూల్స్‌కంపెనీఅశోక హోటల్‌లో గదులు తీసుకోవటం విషయం ప్రస్తావించి పబ్లిక్ సంస్థలలోప్రభుత్వరహస్యంఉంచి కాబట్టి నిరాడంబరంగా ఉండి యితరులకు ఆదర్శంగా ఉండాలని కమిటీవిమర్శించింది. గదులు అద్దెకుతీసుకునేకంటే ఒకఇంటినో, ఒకబంగ్లానో అద్దెకు తీసుకుంటే అద్దెలు, మెయిన్‌టినెన్సు ఖర్చులు కలసి నాలుగువేలకు మించి అవుతాయనే వాదనను కమిటీ అంగీకరించలేదు. ఎక్కువ ఖర్చు అయ్యే హోటల్‌లో ఒకభాగం ఉన్నతాధికారుల కోసరం అద్దెకు తీసుకోవటం పబ్లిక్ రంగానికి తగినది కాదనీ, ఇతర ఉద్యోగులపట్ల వివక్షచూపించినట్లు అవుతుందనికూడా అందులో తెలియజేశారు. వసతి గృహం నిర్వహించేకంటే అశోక హోటల్‌లో ఏర్పాటు చేయటం చౌకగా అవుతుందని కంపెనీ అధికారులనటం ఏమర్కుకు గురౌతుందనీ, ఇటువంటివాటిని ఉదాహరణలుగా తీసుకొని యితర పబ్లిక్ కంపెనీలుకూడా దీనినే అనుసరిస్తాయనికూడా కమిటీ వివరించింది.

వ్యవసాయాభివృద్ధికి ప్రధాన ఆటంకాలు

తొలగింపుకు సహకార వ్యవసాయమే శరణ్యమని వివరణ

వ్యవసాయానికి ఎరువులూ అభివృద్ధికరమైన వ్యవసాయ పద్ధతులూ వ్యవసాయాభివృద్ధికి అవసరమనేది నిజమే. సోవియట్‌యూనియన్, అమెరికా దేశాలు యిలాంటి పద్ధతుల్ని చేబట్టడం ద్వారానే, వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధినీ, ఆసారమైన అభివృద్ధినీ సాధించిన మాటగూడా కాదనం.

ఈ పద్ధతులనే మన దేశంలోనూ అమలు జరుపుతున్నారు. అయితే ఫలితం మాత్రం వుండటంలేదు. లోపమక్కడుంది?

మన దేశీయ వ్యవసాయరంగానికి గుదిబండలుగా తయారైన రెండు ప్రధాన అవరోధాలున్నాయి అనినీతి, లంచగొండి తనం మొదలైన అవలక్షణాలన్నీ మూర్తీభవించిన ఉద్యోగి బృందం, ఆర్థికంగా బొత్తిగా లాభపాటికాని స్వల్పతూవసతులు యీరెండు మన పథకాలన్నింటినీ తారుమారుచేస్తున్నవి. గ్రామీణ ప్రాంతాలలో 84 శాతం వ్యవసాయ దారులు కుటుంబాలు. కుటుంబానికి ఒక ఎకరాకుమించి సాగుచేయడంలేదు. 64 శాతం కుటుంబాలు 5 ఎకరాలకుతోపు భూమినిమాత్రమే సాగుచేస్తున్నాయి. కాగా అలాంటి సన్నకారు రైతాంగానికి ప్రభుత్వంనుండి లభిస్తున్న పరపతి సౌకర్యం చాలా స్వల్పం. పరిశంగూడా తగు మోతాదులోనే వుండకతీరదుకదా!

వృథాశ్రమ

5 ఎకరాలలోపు వ్యవసాయదారు ఇలా ధారకోసం గొట్టపుబావిమాట అటుంచి, పుట్టా బావిని కూడా యేర్పాటు చేసుకోజాలడు. మేలురకం వ్యవసాయ సాధనాలుగాని, రసాయనిక ఎరువులుగాని అతనికి అందుబాటులో ఉండవు. అలాంటి సన్నకారు రైతాంగంకోసం మంటూ ప్రభుత్వంఇచ్చే రుణాలు సైతంఉత్పత్తిఖర్చుల క్రిందగాక, సాధారణ ఖర్చుల క్రింద వాడుకఅయిపోతున్నవి. గ్రామీణ ప్రజల రుణభారం నానాటికీ పెరుగుతోంది. ఉత్పత్తి ఎదుగూ బొదుగూ లేకుండా స్తంభించిపోతూ వుంది.

ఉద్యోగి బృందంలో లంచగొండితనం విపరీతంగా వుంది. ఇది అధికోత్పత్తి సాధనకు మరో ప్రధాన అవరోధం. గ్రామ స్థాయిలో యీ అవినీతి మరింత హెచ్చుగా వుంది. వ్యవసాయదారునికోసం ఉద్దేశించిన అనేక పెద్దమొత్తాలు, వారికి చెందకుండా మధ్యలోనే కైంకర్యం అౌతున్నవి. పేరు పొందిన రైతాంగానికి సహాయకులుగానూ వారి కృషికి అడ్డంకిగా వుంటున్నారు. పేద రైతాంగ ప్రయోజనాల్ని కాపాడేబదులు, వారిని జలగల్లా పట్టి పీడిస్తున్నారు.

పోలీసులు, పట్వారీలు, వెద్యవుసీరు వదిలే ఉద్యోగులు, రైతాంగంపాలిట ప్రధానమైన పీడకులు. గ్రామాలలోని వడ్డీ వ్యాపారులూ, పట్టణంలోని న్యాయవాదులూ, వర్తకులూ యీ పీడకులకు తోడవుతున్నారు. చెమటోడ్చి పంటలు పండించే రైతు కష్టగాళ్లలో పీరంతా ప్రముఖపాత్రధారులు.

గ్రామ పట్వారీకి దక్షిణ సమర్పించుకుంటేగాని రైతుకు ప్రభుత్వం రుణం దొరకదు, భూమికి నీరు కావాలంటే, ముందుగా వీటిపాడు దల శాఖ వారి చేయి తడపాల్సే వుంటుంది సహకార శాఖనుండి రుణం పొందాలన్నా ఏ సూపర్వైజరునో, మరో ఉద్యోగినో అతను సంతోషపెట్టాలి. ఇక పోలీసువారిని చిన్నచూపు చూస్తే రైతు బాధలకు అంతే వుండదు.

ఇంకా ఏ యిరుగుపొరుగు తగాయిదాలోనో, గట్టు వివాదాలోనో రైతు యిరుక్కున్నాడంటే అతని జీవితం కోర్టుపాలు. ఇక నాతని జీవితంలో న్యాయవాది తిష్టవేశాడన్నమాటే!

వడ్డీవ్యాపారీ, రైతువద్ద సరుకునుకొనుగోలు చేసే వ్యాపారీ వేరువేరు వ్యక్తులైనా కావచ్చు. లేదా ఒకరే కావచ్చు. అయినావారికి అనిశాభావ సంబంధంవుంటే తీరుతుంది. రైతు కష్టపరిశ్రమ దోచి వేయడమే వారి యేకైక వ్యాపకం.

రైతాంగాన్ని పట్టి పీడిస్తున్న యీ అంట సమస్యలకు ఒకే ఒక పరిష్కారంవుంది-పెద్ద వ్యవసాయ క్షేత్రాల నేర్పాటుచేసి వాటిని సహకార పద్ధతులపై నేద్యం చేయడం. తద్వారా రైతాంగం సుఖపుగా దోపిడీ శక్తుల బారినుండి విడివడి, తమకున్న వనరులన్నింటినీ సమీకరించుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి పరుచుకోగల్గుతుంది.

గరిష్ట పరిమితులు

సాధారణ రైతాంగానికి ప్రయోజనకారిగా, సాంఘికన్యాయం దృష్ట్యా భూవనరులపై గరిష్ట పరిమితుల విధింపు మంచిదే. అయితే గరిష్ట పరిమితుల నేర్పాటు చేయడంతోబాటే సహకార ప్రాతిపదికపై భారీ వ్యవసాయ క్షేత్రాల నేర్పాటు చేస్తే తప్ప ఆ యిరే ఈ లక్ష్యాన్ని సాధించడం ఎలా అనే సమస్య వస్తుంది. అమాయకులయిన సాధారణ రైతులు. తిరిగి యీ పద్ధతిలో గూడా తెలివైన వారు తమను మోసగిస్తారనీ, తమను నష్ట పరుస్తారని భయపడటం సహజం. అందుకని ప్రస్తుతం తమ ఎదిస్థితి యేమంత బాగా లేకున్నా, తమ స్థితి గతులు మరింత అధ్వాన్నమై పోతాయేమోనని వారు భీతిచెందుతున్నారు.

సహకార వ్యవసాయంయొక్క లక్ష్యాలన్నీ, వారికి నచ్చచెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. క్రమ చేసే విషయంలోనూ పరిపాలనాన్ని అనుభవించే విషయంలోను వారికి న్యాయం చేకూరగలదనే హామీ కల్పించాలి. ఏకరా రెండెకరాలు మాత్రమే భూవనతి కల్గిన రైతు రీనాడు తమ భూమిని సాగుచేయకుండా విడిచిపెట్టడమో, లేదామరోరికి అప్పగించి తామే పట్టణాలకో వెళ్లి పొట్టబోసుకోవడమో స్తుచేస్తారు. అలాంటి సన్నకారు రైతులు లాభసాటిగా వుండేపద్ధతిలో తమ భూములలో సహకార పద్ధతికి అంగీకరించ రమకోవలసిన అవసరమేమీ లేదు.

సహకారం

సహకార వ్యవసాయం సిద్ధాంతరీత్యా ఎంత మేలైన పద్ధతిగా కన్పించినా, ఆ పద్ధతిపట్ల రైతాంగానికున్న భయాలను, అనుమానాలనూ నివృత్తిచేస్తే తప్ప ఆ పథకం సఫలం కాజాలదు. అయితే, సమాజంలో నష్టంలందరికి న్యాయం చేకూర్చే పరిపాలనా యంత్రాంగం మనకి నాడు కొరవడింది. ఇది చాలా గడ్డు సమస్య. అవినీతి మొదలయిన అవలక్షణాలన్నింటికీ పేరుమోసిన ఉద్యోగిబృందం గ్రామసీమల నావరించి యడేదుగా పరిపాలిస్తూవుంది, అలాంటి వారి నుండి యీపన్మాత్రం గూడా మంచిని ఆశించడాలం.

ప్రధానమైన వ్యవసాయంపంటలకు, ఉత్పత్తి దారులకు లాభసాటిగా వుండే ధరలను నిర్ణయించాలని పదే పదే కోరుతూ వచ్చాం. ఈ విషయంపట్ల ప్రభుత్వం ఇటీవలనే కొంత శ్రద్ధ చూపనారంభించింది. అయితే, యీ విషయంలో త్వరగా సమర్థవంతమైన చర్యలు తీసుకోవలసి వుంది.

కేంద్రఆహార, వ్యవసాయశాఖలమంత్రి యిటీవలనే వ్యవసాయరంగంలో ఉత్పత్తి వ్యయం గురించి పరిశీలనజరిపించడానికి నిర్ణయించినట్లు ప్రకటించారు. వ్యవసాయానికి పెట్టేపెట్టుబడులు, కూలి, యితర అంశా లన్నింటినీ పరిగణించి ఉత్పత్తి వ్యయాన్ని నిర్ధారణ చేయాల్సి వుంటుంది.

ఆహారధాన్యాల డిగుమతి ఖర్చు

అయితే యిలాంటి సమగ్ర సహకార సేకరణ జరిగేటందుకు రెండు మూడేండ్లయినా పట్టుతుందని ఆయన చెప్పారు: అతి ముఖ్యమయిన ఈ కర్తవ్య నిర్వహణకు మనం విలువన బొత్తిగా తగదు. ఇందుకు మనం చాలా పెద్దమూల్యాన్ని చెల్లిస్తున్నామనీ, అపారంగా నష్ట పోతున్నామని గుర్తుంచుకోవాలి. ఏటేటా దు. 150కోట్లు, అపైగాగూడా డబ్బు పోసి 40, 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను విదేశాలనుండి దిగుమతిచేసుకుంటున్నాం. మన జాతీయ వనర్లు హారతి కర్పూరంలా హరించుకుపోతున్నవి. ఈ వృథా వ్యయాన్ని తక్షణమే అరికట్టాల్సిన అవసరం వుంది.

ఆహార ధాన్యాలను పండించే రైతాంగానికి సరసమైన ధరలు లభించే గ్యారంటీ యిస్తే వారు యింతోధికంగా కష్టించి పంటలుపండిస్తారు. ఎంత హెచ్చుగానైనా పెట్టుబడులుపెట్టి పెద్ద పంటలుపండిస్తారు. అయితే దొక్కలెందుకున్న రైతాంగం యీ పని చేయకూలదని గుర్తుంచుకోవాలి —(పేట్రియట్)

మధ్రాస్‌లో 55మంది రైతుల అరెస్టు

భూమి కావాలని పికెటింగు చేసినందుకు

మద్రాసు, ఏప్రిల్. 1

నది మంది స్త్రీలు. 23 గ్గురు పిల్లలతోసహా 55 మంది గల 20 రైతుకుటుంబాలను నిన్నటి రోజున యిక్కడ పికెటింగు చేస్తుండగా కలెక్టరు కార్యాలయం గేట్లపద్ద అరెస్టుచేశారు.

1961 తో తమకు యివ్వబడిన ప్రభుత్వ భూములనుండి తొలగించారనీ, 500 మందిగల తమ కుటుంబాలను సాగుకు లాయకైన భూమిని కేటాయించవలసిందిగా వారు కోరుతున్నారు.

ఆల్జీర్స్ సభపై భారత ప్రతినిధి వివరణ

అల్జీర్స్, మార్చి 31

ఆసియా-ఆఫ్రికా సంప్రదాయ సమితి సమావేశాన్ని తమ ప్రయోజనాలకోసం వాడుకోవాలనే చైనా-పాకిస్తాన్ దేశాల ప్రయత్నాలు విఫలమయినాయని అల్జీరియాలో జరిగిన ఆసియా - ఆఫ్రికా సంప్రదాయ సమావేశంలో పాల్గొన్న భారత ప్రతినిధి వర్గ సభ్యులు శ్రీ గోవిందసాహా అన్నారు.

చైనా, పాకిస్తాన్ దేశాలను ఇదివరకటి సమావేశంలో బంధ్రీస దేశాలు ఈ సారి బలపర్చలేదని ఆయన అన్నారు.

విశేషాలమగురించి, పైరుద్యాలను గురించి చర్చించాలని పాకిస్తాన్, చైనా చేసిన ప్రయత్నాలు ఫలించలేదని చెప్పారు.

మిజో నేషనల్ ఫ్రంట్ వ్యవహారాలు

లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

భారతదేశంనుండి విడిపోవాలని ఆందోళన సాగించుతున్న అస్సామ్‌కోని 'మిజో నేషనల్ ఫ్రంట్" పట్ల కేంద్రప్రభుత్వం 'జగిసలాడే' విధానాన్ని అనుసరిస్తున్నదని నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎడుగురు సభ్యులు విమర్శించారు.

ప్రశ్నలకు సమాధానమిస్తున్న దేశ వ్యవహారాల మంత్రి శ్రీ నందా ఫ్రంట్ పాయకులపై ప్రభుత్వం కఠిన చర్యలను తీసుకొంటున్నదని చెప్పారు. తూర్పు పాకిస్తాన్‌కు రహస్యంగా వెళ్ళివచ్చిన తరువాత వారిని అరెస్టు చేయడమైనదన్నారు ఆ తరువాత వారు వ్యక్తిగతంగా అస్సామ్ ముఖ్యమంత్రికి హామీలు యిచ్చిన తరువాతనే వారి విడుదలకు ఆర్డరు జారీచేయడమైనదన్నారు.

అంతకుముందు చేశవ్యవహారాల సహాయ మంత్రి శ్రీ హాతీ కొన్ని ప్రశ్నలకు సమాధాన మిస్తూ "మిజో నేషనల్ ఫ్రంట్" అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, మరొక నాయకుడు రహస్యంగా తూర్పు పాకిస్తాన్‌కు 1963 నవంబరు, డిశంబరులో సందర్శించినట్లు ధృవపడిందనీ ఆ తరువాత వారిని అరెస్టు చేశామనీ ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనబోమని హామీ యిచ్చిన తరువాతనే వారిని విడుదల చేశామనీ, ఇప్పటికీ వారిపై గట్టినిఘా వుంచామని తెలిపారు.

భారత వైమానిక దళం 31 వ వార్షికోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 31

భారత వైమానిక దళం 31 వ వార్షికోత్సవం సందర్భంలో వైమానిక నిబ్బంది ప్రధాన ఎయిర్ మార్షల్ ఎ యమ్. ఇంజనీర్‌కు రాష్ట్రపతి రాధాకృష్ణ, ప్రధాని నెహ్రూ, రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ శుభకాంక్షలను తెలుపుతూ సందేశాలను పంపించారు.

రైలు కొట్లాటలో గాయాలు, తగిలిన ఆంధ్ర పోలీసు మరణం

కతియవాడ్, మార్చి 31

కురీసీలా రైల్వేస్టేషన్‌వద్ద గత గురువారం నాడు జరిగిన కొట్లాటలో గాయాలు తగిలిన ఆంధ్రప్రాంతానికి చెందిన కేంద్ర రిజర్వు పోలీసు నేడు యిచ్చట రైల్వే ఆస్పత్రిలో మరణించారు.

దీనితో ఈ కొట్లాటలో చనిపోయినవారి సంఖ్య ఏడుగురికి పెరిగింది.

రైల్లో ప్రయాణంచేస్తున్న యీ రిజర్వు పోలీసు బటాలియన్‌లోని వారిలో ఒకరిని అపెట్టెలోని యాత్రికులలో ఒకరు పోడవటంతో యీ కొట్లాట ప్రారంభమైంది.

అంటు వ్యాధుల నిర్మూలనకు కృషి

న్యూఢిల్లీ, మార్చి 31

అంటువ్యాధులను నిర్మూలించడానికి, వాటిని అరికట్టడానికి భారతదేశంలో అనుసరించుతున్న కార్యక్రమాలు ఫలవంతమవుతూనే వున్నాయని 1963-64 సంవత్సరానికి సంబంధించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వారి నివేదిక తెలియజేస్తోంది.

అయిదు రాష్ట్రాల్లో ఎనిమిది కోట్ల ప్రజలకు వర్తించే 70 మలేరియా నిర్మూలన బృందాలు పనిచేస్తున్నాయనీ 1964 ఆఖరుకల్లా మలేరియా నిర్మూలన కార్యక్రమం పూర్తికావచ్చునని ఆ నివేదికలోవుంది.

బాలల గ్రంథోత్సవం

మాస్కో, మార్చి 23

సోవియట్ దేశంలో ప్రతి సంవత్సరమూ వసంతకాలపు పెలవురోజులలో ఒకవారంపాటు బాలలగ్రంథోత్సవం జరుగుతుంది.రష్యన్ గ్రంథ ప్రచురణ చతుర్థశతాబ్దోత్సవం జరుగుతున్న ఈ సంవత్సరం బాలల గ్రంథోత్సవం మరీ బాగా జరుగుతుంది.

దేశమంతటా బాలల గ్రంథాల ప్రదర్శనలు యేర్పాటు చేయబడుతున్నాయి బాల గ్రంథాల రచయితలను బాలలు కలుసుకొనేందుకు సభలు యేర్పాటు చేయబడుతున్నాయి. ప్రఖ్యాత రచయితలు ఇలాంటి సభల్లో ఉపన్యసిస్తారు.

సోవియట్ ప్రభుత్వ కాలంలో 67,000 బాలల గ్రంథాలు 300 కోట్ల ప్రతుల్లో ప్రచురింపబడ్డాయి. దేశంలో బాలలకోసం 28 వార్తాపత్రికలు, 36 మేగజైన్లు వున్నాయి.

బంగారు నాణాల వర్షం

మాస్కో, మార్చి 24

భవన నిర్మాణం జరుగుతున్న ఒకచోట ఎక్స్‌కవేటర్ మట్టిని త్రవ్వి యెగురవేసింది. అలా యెగురవేయబడిన మట్టిలోంచి బంగారు నాణాలు వర్షించటం చూచి కార్మికులంతా ఆశ్చర్యపోయారు ఈ సంఘటన లత్వియాలోని లెయేపజా అనేచోట జరిగింది. 1880 - 1910 మధ్యకాలానికిచెందిన రష్యన్ జర్మన్, అమెరికన్ నాణాలు వీటిలోవున్నాయి ఆశ్చర్యకరమైన విషయ మేమిటంటే యీ నాణాలు అక్కడ యెలాంటి పాత్రలోనూ లేవు. విడిగా పడివున్నాయి.

అదనపు భూమిశిస్తు చట్టానికి ప్రొద్దుటూరు కౌన్సిల్, పంచాయతీ సమితుల నిరసన

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 1

మున్సిపల్ చైర్మన్ శ్రీ యన్. సి. సుబ్బారాయుడు అధ్యక్షతన నిన్న సమావేశమయిన ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్, శ్రీ జి. నారాయణరెడ్డి అధ్యక్షతన సమావేశమయిన పంచాయతీ సమితి అదనపు భూమిశిస్తు భారాన్ని తొలగించమనీ, బంజర్లను పేదలకు సక్రమంగా పంచమనీ ప్రభుత్వాన్నికోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించాయి.

మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించిన తీర్మానంలో యిలా వుంది

"అదనపు భూమిశిస్తు చట్టంద్వారా రైతులపై వేసిన అదనపుశిస్తు భారాన్ని తగ్గించమనీ, భూమిలేని పేదలకు బంజర్లను సక్రమంగానూ త్వరగానూ పంచిపెట్టి చేయమని ఈ కౌన్సిల్ ప్రభుత్వాన్ని కోరుతున్నది."

శ్రీ మహ్మదాలీ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించగా శ్రీ వల్లా సుబ్బారాయుడు బలపరిచారు.

పంచాయతీ సమితి తీర్మానం

శ్రీ జి. నారాయణరెడ్డి అధ్యక్షతన సమావేశమయిన ప్రొద్దుటూరు పంచాయతీసమితి అదనపు భూమిశిస్తుకు నిరసనగా సాగుతున్న సత్యాగ్రహాన్ని బలపరుస్తూ విన్న తీర్మానించింది.

ఆ తీర్మానంలో యిలా వుంది:

"అదనపు భూమిశిస్తు తగ్గింపుకోసం, బంజర్ల సక్రమ పంపిణీకోసం పాగుతున్న సత్యాగ్రహాన్ని ఈ సమావేశం హృదయపూర్వకంగా బలపరుస్తున్నది. సత్యాగ్రహ ఉద్యమ డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించి రైతులకు, కూలీలకు న్యాయం చేకూర్చమని విజ్ఞప్తి చేస్తున్నది.

శ్రీ కె వెంకట్రామయ్య ఈ తీర్మానాన్ని ప్రతిపాదించగా, జక్కు సుబ్బారెడ్డి బలపర్చారు.

తిరుపతిలో సత్యాగ్రహులకు శిక్ష

తిరుపతి మార్చి, 31

చిత్తూరుజిల్లా తిరుపతి సబ్‌రిజిస్ట్రారుఆఫీసు ఎదుట సత్యాగ్రహముచేసినందుకుగాను శ్రీ జి. రామయ్య, శ్రీ పి. గురునాథం గార్లను పోలీసువారు అరెస్టుచేసి దేశరక్షణ నిబంధనల క్రింద కేసు పెట్టారు. నిన్న తిరుపతి పట్టణాన్ను మేజస్ట్రేటు వారిని విచారించి శ్రీ జి. రామయ్య (పంచాయతీ సభ్యులు కరకరబాబాది) శ్రీ పి. గురునాథం (మాజీ అధ్యక్షులు, అవిలాలి పంచాయతీ)గార్లకు 5 దినములు కఠినశిక్షను విధించారు.

తిరుపతి కోర్టులలో జరుగుతున్న అధిక వన్నుల వ్యతిరేక పుద్యమ సత్యాగ్రహాలు కేసులలో సత్యాగ్రహుల తరపున స్థానిక అడ్వకేటు శ్రీ కె. వెంకటసామి వాదించుచున్నారు. (వి.వి.)

నర్సంపేటలో శిక్షలు

వరంగల్‌జిల్లా నర్సంపేట తాలూకాలో మార్చి 24 వ శ్రీ గోపె లింగారెడ్డిగారి నాయకత్వాన రుద్రగూడెంగ్రామంనుండి సత్యాగ్రహం చేసినవారలకు మార్చి 30 వ తేదీన మునసబ్ మేజస్ట్రేట్ నలభై రూపాయలు జరిమానా విధించారు జరిమానా కట్టనియెడల ఒక నెల సాధారణ శిక్ష విధించారు. సత్యాగ్రహులను వరంగల్ సెంట్రల్ జైలుకు పంపించారు. దేశరక్షణ నిబంధనలక్రింద అరోపణలను త్రోసిపేస్తూ క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్‌క్రిందమాత్రమే శిక్షలు వేశారు. శిక్షలుపడిన వారి పేర్లు: గోపె లింగారెడ్డి (దళ నాయకుడు). కోటిరెడ్డి రామస్వామి, ఓడపెల్లి బాలయ్య, పెర్వాల పెద రాజయ్య, మాలగాని మల్లయ్య.

సూజీపీడు

జనసంఘం సభ్యులు శ్రీ గంగవెల్లి సద్మనాథరావు, చెరుకూరి రఘుపతి, పి. సత్యనారాయణ, కిసాన్ సమ్మేళనకు చెందిన బి. కోటేశ్వర రావు, వి. వెంకట కృష్ణారావుగారలు జాతీయ సత్యాగ్రహసమితి ఆధ్వర్యాన మార్చి 30 వ తేదీన సూజీపీడులో సత



కార్మికవర్గంలో మతకలహవ్యాప్తిని పార్టీగా అరికట్టండి!

అనుబంధ సంఘాలకు, కార్యకర్తలకు ఎ. ఐ. టి. యు. సి. విజ్ఞప్తి

కార్మికోద్యమం మనుగడకు అది ప్రమాదకరమని హెచ్చరిక

కార్మికవర్గంలోనికి మతకలహావిషం వ్యాపించకుండా చూడటం కార్మిక సంఘాలు తమ ప్రధాన కర్తవ్యంగా భావించి కృషిచేయాలని విజ్ఞప్తిచేస్తూ అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ తన అనుబంధ సంఘాలన్నింటికీ మార్చి 28వ తేదీన జారీచేసిన ఒక సర్క్యులర్‌లో విజ్ఞప్తి చేసింది.

మార్చి 22 వ తేదీన వివిధ కేంద్ర కార్మిక సంస్థల ప్రతినిధులు కేంద్ర హోం మంత్రితో సమావేశం అరిరి. దేశంలోని పారిశ్రామిక ప్రాంతాలలో పెరుగుతున్న తీవ్రమైన మతకల్లోలాల స్థితిని చర్చించారు. ఈ సమావేశం అనంతరం ఏ. ఐ. టి. యు. సి. ప్రచురించిన సర్క్యులర్‌లో యీ క్రింది విధంగా వుంది

దేశంలోని వివిధ ప్రాంతాలలోనూ, ముఖ్యముగా పారిశ్రామిక కేంద్రాలలో సంభవిస్తున్న మతకలహాల పట్ల ఏ. ఐ. టి. యు. సి. తీవ్రమైనగా ఆందోళన చెందుతూవుంది. మన స్థానిక సంఘాలు, కార్యకర్తలు యీ పరిస్థితిని చక్కదిద్దడానికి, తమ శక్తియుక్తులన్నిటినీ వినియోగించి కృషిచేయాలని యింతకు ముందే విజ్ఞప్తి చేశాం.

పారిశ్రామిక ప్రాంతాలలో శాంతిని కాపాడేటందుకూ, సజైన అదను లోకల్లోలాలను నివారించేందుకూ, త్రైపాక్షిక సంఘాలను యేర్పాటు చేయాలని హోం మంత్రిత్వశాఖ చేసిన నిర్ణయాన్ని ఏ. ఐ. టి. యు. సి. ఆమోదిస్తూ వుంది.

కార్మికవర్గంలోనికి మత కలహాల విష వ్యాప్తిని అరికట్టేటందుకు పోరాడటం కార్మిక సంఘాలన్నింటి, కార్మిక కార్యకర్తలందరి ప్రప్రథమ విధి అని ఏ. ఐ. టి. యు. సి భావిస్తూవుంది. కార్మికవర్గమే గనుక అభివృద్ధి నిరోధక శక్తుల దుష్టవిధానాల వాత బడిపోతే మనలాంటి దేశంలో కార్మికోద్యమానికి ఆస్కారమే లేకుండా పోతుంది.

తూర్పు పాకిస్తాన్‌లో జరుగుతున్న దురాగతాలకు ప్రతిగా మన దేశంలోనూ అలాంటి కల్లోలాలు జరగడం సహజమేననే ధోరణిలో అభివృద్ధినిరోధక, మతవాద శక్తులు వీటిని సమర్థించ బూనుకుంటున్నాయి. కార్మికులో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి, తూర్పుపాకిస్తాన్‌లోని అల్ప సంఖ్యాకులను రక్షించేటందుకు ఇదేమార్గమని వాదు చెప్ప జూస్తున్నారు. మత సమస్యా పరిష్కారానికి జనాభా మార్పిడివంటి పరిష్కారాలను గూడా వారు సూచిస్తున్నారు

ఏ. ఐ.టి. యు సి. అనుబంధ సంఘాలన్నీ యీ దుష్టప్రచారాన్ని అరికట్టేందుకు పూనుకోవాలనీ, కార్మికవర్గం యిలాంటి ప్రచారానికి లోనుగాకుండా చూడాలనీ విజ్ఞప్తి చేస్తున్నాం. మన దేశంలోని పైనారిటీ ప్రజలు మన దేశీయులే, పాకిస్తాన్ పాలకులు జరుపుతున్న దురాగతాలకు వారిని బాధ్యులు గావించడం గానీ, వారిని శత్రువులుగా పరిగణించడంగానీ తగదు

పాకిస్తాన్‌లో ప్రజాస్వామిక ఉద్యమాన్ని అణచి వేసేటందుకే ఆ దేశ పాలకులు మతకలహాలను సృష్టిస్తున్నారు. మన దేశంలో సైతం అభివృద్ధి చెందుతున్న కార్మికోద్యమాన్ని విభజించేటందుకూ, అణచివేసేటందుకూ, అభివృద్ధి నిరోధక వర్గాలు మతకలహాలను సాధనగా వినియోగించుకోజూస్తున్నారనే వాస్తవాన్ని మనం కార్మికవర్గానికి నచ్చజెప్పాలి.

పాకిస్తాన్‌లో మైనారిటీలు

భారతదేశంలో జరిగే మతకల్లోలాలు పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకుల పై విధంగా మారాలని కూర్చుకొలవు. పైగా వీటి వలితంగా ఆదేశంలో క్రమేణా పెంపొందుతున్న ప్రజాస్వామిక భావాలను, వయోజన ఓటింగ్, మత ప్రసక్తి రహితమైన లౌకిక ప్రజాస్వామ్యం మొదలైన కోర్కెలను అణచివేయడానికి బలం చేకూరుతుంది.

అందుకని, అభివృద్ధినిరోధక దుష్టశక్తులన్నాగాన్ని పమ్మచేసేటందుకు కార్మికవర్గాన్ని అంతటినీ సమీకరించడం ప్రతి ఒక్క ట్రేడ్ యూనియన్ కార్యకర్త తన విధిగా భావించాలి తోత్తో మతోన్మాదాన్ని రేపెడ్తున్న గ్రూపులు, పత్రికల చర్యలను, ప్రచారాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం గట్టిచర్యలుతీసుకోవాలని ఏ. ఐ. టి. యు. సి డిమాండు చేస్తున్నది.

కల్లోలిత ప్రాంతాలలో ట్రేడ్ యూనియన్లు శాంతికమిటీల నేర్పాటు చేయాలి అవసరమైన సందర్భాలలో అధికారులనుండి అనుమతి పత్రాలు సంపాదించి కల్లోలిత ప్రాంతాలలోకి వెళ్ళాలి పరిస్థితిని కుదుట పరచేటందుకు కరపత్రాలు, పోస్టర్లు మొదలగు అన్ని ప్రచార సాధనాలను వినియోగించుకోవాలి

ఇలాంటి కార్యకలాపాలకు అవసరమైన సమ్మె చేశారు. ఈ దేశంలోని ప్రధాన ట్రేడ్ యూనియన్లన్నీ కలిసి యీ సమ్మెను నిర్వహించాయి 4½ లక్షల మంది తోటి కార్మికులు, 2 లక్షల మంది మోటారు పరిశ్రమ కార్మికులు, 2 లక్షల మంది రిసాయనిక పరిశ్రమ కార్మికులు, మరో 12 వేల మంది వివిధ వైద్య సర్వీసుల్లో పనివారూ ఈ సమ్మెలో పాల్గొన్నారు.

పశ్చిమ జర్మనీ, హాలెండు, డెన్మార్క్, మరి ఇతర పశ్చిమ దేశాలలోనూ సమ్మెలు జరుగుతున్నవి.

ఆర్.టి.సి. పోర్టర్స్ సమావేశాలు

భీమవరం, మార్చి 30

శ్రీ కుంచె అప్పారావుగారి అధ్యక్షతన స్థానిక ఆర్ టి సి. పోర్టర్ల సమావేశం ఈ నెల 28 వ తేదీన జరిగింది, శ్రీయుతులు బంద్రెడ్డి సూరన్న, కె. వెంకటేశ్వర్రావ్‌గారలు యూనియన్ నిర్మాణ కృషి గురించి, కార్మికుల సమస్యల గురించి ప్రసంగించారు. శ్రీ అప్పారావుగారు పోర్టర్లంతా జిల్లా యూనియన్‌లో సభ్యులుగా చేరాలని విజ్ఞప్తి చేశారు.

స్థానిక శాఖకు అధ్యక్షులుగా శ్రీ డి. సత్యనారాయణ, కార్యదర్శిగా శ్రీ కె. వెంకటేశ్వరరావు, కోశాధికారిగా శ్రీ వి. పి అప్పారావు, కమిటీ సభ్యులుగా శ్రీ బంద్రెడ్డి సూరన్న, అందే అప్పారావుగారలు ఎన్నికైనారు.

తాడేపల్లిగూడెం

స్థానిక ఆర్. టి. సి రైస్సెస్ పోర్టర్ల సమావేశం మార్చి 28 వ తేదీన జరిగింది, శ్రీ కుంచె అప్పారావు అధ్యక్షత వహించారు. సమావేశానికి కృష్ణాజిల్లా పోర్టర్లసంఘం అధ్యక్షులు శ్రీ పి నాగయ్య, యితర ముఖ్యులు హాజరైనారు శ్రీ సి. నాగయ్య, పుట్టిపు వరహాలుగారలు, ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ ఆర్గనైజర్ శ్రీ టి. సోమిసీతుగారు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

స్థానిక శాఖ అధ్యక్షులుగా శ్రీ టి. సోమిసీతు, కార్యదర్శిగా శ్రీ తోట వీరాస్వామి, కోశాధికారిగా పూతిక గవరయ్యగారు, కమిటీ సభ్యులుగా సంక్రాంతి అన్నలస్వామి, చిలుకా రాములు, పట్నాల దుర్గారావు, ఎ. వి, పి. ఏసోబ్‌గారలు ఎన్నికైనారు

పశ్చిమ యూరప్‌లో సమ్మెల వెల్లువ

వేతనాల పెంపుదల నరికట్టేవిధానానికి, ప్రభుత్వ గుత్తపెట్టుబడిదారీపద్ధతులకు ప్రతిఘటన

వేతనాల పెరుగుదలను నిరోధించేటందుకు డిగోల్ ప్రభుత్వం అమలు జరుపుతున్న విధానానికి నిరసనగా మార్చి 18 వ తేదీన 60 లక్షల మంది స్పెంచి కార్మికులు ఒక రోజంతా జనరల్ సమ్మె జరిపారు.

ప్రభుత్వం చేపట్టిన యీ అక్రమ విధానం రద్దుకావాలనీ, తమ వేతనాలు పెరగాలనీ, పని పరిస్థితులు మెరుగుకావాలనీ నీటు డిమాండు చేశారు.

వివిధ ప్రభుత్వ సంస్థలక్రింద, ప్రభుత్వ పరిశ్రమల్లోనూ పనిచేస్తున్న 80 లక్షల మంది ఉద్యోగులు, కార్మికులు గూడా యీ సమ్మెలో పాల్గొన్నారు. ఫలితంగా పారిస్, యితర నగరాలన్నింటిలో నిత్య జీవితం పూర్తిగా స్తంభించిపోయింది.

ప్రయివేటురంగ పరిశ్రమల్లో నూ, సంస్థల్లోనూ పనిచేసే మరో 80 లక్షలమంది కూడా వారితో కలిశారు. గ్రామికవర్గమంతా మూక ఉమ్మడిగా కదిలి. అణ్వస్త్ర పోటీ భారాన్ని తమపై విధిస్తున్న డిగోల్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తీవ్రమైన తమ అసమ్మతిని ప్రకటించింది.

దేశవ్యాపిత సమ్మెఫలితంగా ఫ్రాన్స్ అంతటా, పారిస్‌లోని భూగర్భ రైళ్ళతోసహా మూల పడ్డాయి విమానయానం నిలిచిపోయింది అత్యవసర సర్వీసులనీ, వీటిలో సమ్మెల్యుజరగ రాదని ప్రభుత్వం నిషేధించిన తంతి, తపాలా, విద్యుచ్ఛక్తి, గ్యాస్ పరిశ్రమలు కూడా ఆ 24 గంటలసేపూ బంద్రైనాయి పరిశ్రమలకే గాక, యీ సార్వత్రిక సమ్మె స్కూళ్ళకు, ఆఫీసులకు, ఆసుపత్రులకు సైతం వ్యాపించింది. ఆసుపత్రులలో అత్యవసరమైన శేసులను మాత్రమే సమ్మెనుండి మినహాయించారు.

ఈ సంవత్సరకాలంలో ఫ్రాన్స్‌లో జరిగిన సమ్మెలన్నింటిలోకి యిదే చాల పెద్ద సమ్మె. దేశంలోని వివిధ కేంద్ర కార్మికసంఘాలన్నీ కలిసినయుక్తంగాయీ సమ్మెకు పిలుపిచ్చాయి.

పశ్చిమ యూరప్‌లో

ఫ్రాన్స్‌లోనేగాక యితరచోట్ల పశ్చిమ యూరప్ అంతటా సమ్మెలవెల్లువయేర్పడుతూ వుంది. గుత్తపెట్టుబడిదారీ సంస్థలవిలీనీకరణకు వ్యతిరేకంగానూ ప్రభుత్వ గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థ కల్పించబడ్తున్న దుస్థితిని అరికట్టేటందుకు వ్యతిరేకంగానూ పశ్చిమ యూరప్ కార్మికవర్గం పెద్దపెట్టున పోరాడుతూవుంది

ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ఇటలీలో ఏ ప్రభుత్వపరిశ్రమల్లో 10 లక్షల మందికార్మికులు ఉద్యోగులు, కార్మికులు గూడా యీ సమ్మెలో పాల్గొన్నారు. ఫలితంగా పారిస్, యితర నగరాలన్నింటిలో నిత్య జీవితం పూర్తిగా స్తంభించిపోయింది.

ప్రయివేటురంగ పరిశ్రమల్లో నూ, సంస్థల్లోనూ పనిచేసే మరో 80 లక్షలమంది కూడా వారితో కలిశారు. గ్రామికవర్గమంతా మూక ఉమ్మడిగా కదిలి. అణ్వస్త్ర పోటీ భారాన్ని తమపై విధిస్తున్న డిగోల్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తీవ్రమైన తమ అసమ్మతిని ప్రకటించింది.

దేశవ్యాపిత సమ్మెఫలితంగా ఫ్రాన్స్ అంతటా, పారిస్‌లోని భూగర్భ రైళ్ళతోసహా మూల పడ్డాయి విమానయానం నిలిచిపోయింది అత్యవసర సర్వీసులనీ, వీటిలో సమ్మెల్యుజరగ రాదని ప్రభుత్వం నిషేధించిన తంతి, తపాలా, విద్యుచ్ఛక్తి, గ్యాస్ పరిశ్రమలు కూడా ఆ 24 గంటలసేపూ బంద్రైనాయి పరిశ్రమలకే గాక, యీ సార్వత్రిక సమ్మె స్కూళ్ళకు, ఆఫీసులకు, ఆసుపత్రులకు సైతం వ్యాపించింది. ఆసుపత్రులలో అత్యవసరమైన శేసులను మాత్రమే సమ్మెనుండి మినహాయించారు.

ఈ సంవత్సరకాలంలో ఫ్రాన్స్‌లో జరిగిన సమ్మెలన్నింటిలోకి యిదే చాల పెద్ద సమ్మె. దేశంలోని వివిధ కేంద్ర కార్మికసంఘాలన్నీ కలిసినయుక్తంగాయీ సమ్మెకు పిలుపిచ్చాయి.

మున్సిపల్ కార్మికుల ఇళ్ళకు రు 2 లక్షలు

బోధన్, మార్చి 28

మున్సిపల్ కార్మికులకు ఇళ్లు కట్టుకొనేందుకు రెండులక్షల రూపాయలను ఉచితంగా క్రింది విధంగా రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది.

బోధన్	ఇళ్ళు 22,	రూ 16,500
మెదక్	ఇళ్ళు 17,	రూ 12,750
టాండూరు	ఇళ్ళు 30,	రూ 22,550
నిర్మల్	ఇళ్ళు 30,	రూ 15,000
విజయవాడ	ఇళ్ళు 60,	రూ 44,950
నెల్లూరు	ఇళ్ళు 50,	రూ 37,450
బాపట్ల	ఇళ్ళు 30,	రూ 22,450
మచిలీపట్నం	ఇళ్ళు 30,	రూ 7,450
పిఠాపురం	ఇళ్ళు 28,	రూ 20,950
	267 రూ,	1,9,9950

ఇవిగాక ఈ మొత్తానికి నూటికి డు 20 రూపాయలు అదనంగా అయా మునిసిపాలిటీలు ఉచితంగా యివ్వవలసివుంది. యిళ్ళు 1964 వ సంవత్సరం ఆఖరులోగా నిర్మించవలసి వున్నది. (పి పి.)

మద్రాస్, మార్చి 30

మద్రాస్ నగరంలో కనకదుర్గా తెలుగు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం యీ నెల 25 వ తేదీన యిక్కడ జరిగింది. సభకు మద్రాసు కార్పొరేషన్ మాజీ పరిషత్ శ్రీ ఎంబేరు మన్నార్ చెట్టి అధ్యక్షత వహించారు.

నూలుపైన ఎక్సైజు డ్యూటీనితొలగించాలి

ప్రభుత్వ నిర్ణీత ధరలకు చేనేత పారిశ్రామికులకు నూలు సరఫరా చేయాలి

వ్యాసకర్త

1964-65 సంవత్సరంకొరకు పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి బడ్జెట్‌లో ప్రతిపాదించిన నూలు, రంగులు, రసాయనములపై విధించిన ఎక్సైజు డ్యూటీవల్ల ప్రస్తుతం బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్మే నేరుమెదపకుండా చేసింది. అందువల్ల వీరు ఒకప్పుడు (మిల్లులపై అధికారము పైకి రాకపూర్వము) నూలు ధరలు పెరుగుదలకు వ్యతిరేకముగా మాట్లాడేవారు. ఇప్పుడది వారు పదలుకున్నారు.

మిల్లుయజమానుల దొంగ తనంపట్ల కపటనటన

ఆంధ్ర ప్రదేశములో పని చేయుచున్న 5 లక్షల చేనేత పారిశ్రామికుల్లో 5 మార మిలు 50% పారిశ్రామికులు చేనేత సహకార సంఘాలలో చేరినారు. వీరికి నూలు సరఫరా సరియైన పద్ధతిలో సల్లయి కావటము లేదు. అందువల్ల వీరికి లభించే మజూరీ పరిశ్రమం తగ్గుచుంది ఎందుకనగా టెక్స్‌టైల్ కమిషనర్ ద్వారా అలాటుచేయబడిన కోటా ప్రకారంగా సన్న రకము నూలు, మిల్లు యజమానులు సరఫరా చేయుటలేదు ఈసన్నరకముసూలుధరలు చాలా పెరిగిపోయినవి ఇందువల్ల తమస్వార్థముకొరకు టెక్స్‌టైల్‌కమిషనర్ అలాటుచేయుడిన కోటాప్రకారంగా కేంద్రం ప్రాతిమిక సంఘాలకు సల్లయిచేయక మిల్లుయజమానులు నేరుగా బ్లాక్‌మార్కెటులో అమ్ముకుంటున్న సంగతి భారత ప్రభుత్వానికి మరి రాష్ట్రప్రభుత్వానికి బాగా తెలుసు. ఐనా భారత అధికారులు మాత్రం ఇట్టి విషయంలో తమ కెట్టి సంబంధం లేనట్లు నటించు చున్నారు.

మిగతా 50% అనగా2లక్షల 50 వేల పారిశ్రామికులు మాస్టర్ వీవర్సు చేతుల్లో పని చేయుచున్నారు. ఈ మాస్టర్ వీవర్సు తమ పరిశ్రమకొరకు మార్కెట్‌లో అధిక ధరల నుండి నూలు కొని యీ పరిశ్రమల్లో బ్యాక్టరీలకు తక్కువ మజూరీలు యిచ్చి సహకార సంఘాలతో పోటీపడి, తమ పరిశ్రమను కాపాడుకునే ప్రయత్నాలు చేయుచున్నారు.

మాస్టర్ వీవర్ల ఆందోళన

నహకార సంఘాలకు సరఫరా చేసిన ప్రకారంగానే మాస్టర్ వీవర్లు గూడ ప్రభుత్వ నిర్ణీత ధరలనుండి నూలు, రంగులు రసాయనములు ప్రభుత్వము సల్లయిచేయవలయునని మాస్టర్ వీవర్లుకూడ ప్రభుత్వాన్ని కోరవలయును పై కారణాలవల్ల చేనేత పరిశ్రమలో 8/1-క్లిష్టపరిస్థితి నిర్మాణము అయినందువల్ల నిరుద్యోగం పెరిగిపోతుంది. మరియు చేనేత పారిశ్రామికుల మజూరీలు తగ్గిపోవడం వల్ల, మరి జీవితావసర వస్తువుల ధరలు దినదినం పెరగడమువల్ల చేనేత పారిశ్రామికులు నానా కష్టాలకు గురికావలసి వస్తుంది, అందు గురించి ప్రభుత్వము చేనేత పరిశ్రమకు ఉపయోగించే నూలు, రంగులు, రసాయనముల మీద కొత్తగా వేయబడిన ఎక్సైజుడ్యూటీ తొలగించి ప్రస్తుతము అమలులో వున్న ప్రభుత్వ నిర్ణీత సీలింగు రేటునుండి నూలు, రంగులు, రసాయనములు సల్లయి చేయుటకు తగు ఏర్పాటు ప్రభుత్వము చేయాలని కోరుచున్నాము.

అనగా2లక్షల 50 వేల పారిశ్రామికులు మాస్టర్ వీవర్సు చేతుల్లో పని చేయుచున్నారు. ఈ మాస్టర్ వీవర్సు తమ పరిశ్రమకొరకు మార్కెట్‌లో అధిక ధరల నుండి నూలు కొని యీ పరిశ్రమల్లో బ్యాక్టరీలకు తక్కువ మజూరీలు యిచ్చి సహకార సంఘాలతో పోటీపడి, తమ పరిశ్రమను కాపాడుకునే ప్రయత్నాలు చేయుచున్నారు.

మాస్టర్ వీవర్ల ఆందోళన

నహకార సంఘాలకు సరఫరా

శ్రీ మాణిక్యరావు చిల్వేరి

హైద్రాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు

నూలును చట్టరీత్యా అమ్మటానికి మిల్లు యజమానులకు సదవకాశము కల్పించడానికే ఉద్దేశించబడినదనుటకు ఏ మాత్రము సందేహములేదు.

గత ఆరుమాసముల నుండి మార్కెటులో ప్రభుత్వ నిర్ణీత (సీలింగ్) ధరలకు సన్న రకము నూలు లభించుట కష్టతరమైనది. లభించినను ఖరీదు రేటుకు బిల్లుమాత్రము లభిందదు. ఈ అక్రమ పద్ధతులకు వ్యతిరేకంగా దేశము నలుమూలల నుండి చేనేత పరిశ్రమకు సంబంధించినవారు మొర పెడుతుండగా భారత ప్రభుత్వము, మిల్లు యజమానులను అదుపులో పెట్టి వారు నిర్ణయించిన ధరలకు నూలు సరఫరా చేసే బాధ్యతను గుర్తించవలసియుండెను, కాని అట్లు తన బాధ్యతను గుర్తించకుండా చేనేత పరిశ్రమ అభివృద్ధిపేరట కొత్త కొత్త సుంకాలను వేయటము సరియైన పద్ధతికాదు. కాబట్టి భారత ప్రభుత్వము ఇట్టి ఎత్తుటలను వదులుకొని కొత్తవన్నులు వేయకుండా ఇంతకు పూర్వము ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు చేనేతపారిశ్రామికులకు సరళంగా నూలుసరఫరా చేసే ఏర్పాటు చేయవలయును

ప్రస్తుతం నూలుపై భారతప్రభుత్వముచే కొత్తగా వేయబడిన ఎక్సైజుడ్యూటీతో నూలు ధరలు ఇంకా పెరిగేప్రమాదం వుంది. పార్లమెంటులో బడ్జెటు ప్రవేశపెట్టగానే నూలు మార్కెటుధరలు దాలావరకు పెరిగిపోయినవి, ఈ దిగువ ధరల పట్టికను పరిశీలించినచో గత ఎడిసంవత్సరములలో నూలుధరలు ఎంతవరకు పెరిగిపోయినవో బోధపడగలదు.

	నెం. 20	నెం. 26	నెం. 32	నెం. 40	నెం. 60	నెం 60/2	నెం. 80	నెం. 80/2
	రు.	రు.	రు.	రు.	రు.	రు.	రు.	రు.
1952 – 53 సంవత్సరంలో ప్రభుత్వ నూలు కంట్రోలు రేటు	14-50	20-56	23-12	24-44	—	—	—	—
1961 – 62 సంవత్సరంలో ప్రభుత్వం నిర్ణయించిన సీలింగు రేటు	20-75	23-70	25-53	28-35	—	—	—	—
ప్రస్తుత సీలింగు రేటు	25-09	28-77	31-56	36-58	49-88	—	80-00 నుండి 82-82 వరకు	88-00
ప్రస్తుత మార్కెటు రేటు	36-10	38-62	38-00	39-25	557-00	75-00	91-00 నుండి 81-00 వరకు	106-00 నుండి 99-00 వరకు

ఈ రేట్లు ప్రస్తుత కోయంబత్తూరు మార్కెటులో నున్నవి ఇక్కడికి సరఫరా అయినచో ట్రాన్స్‌పోర్టు బట్టు, సేల్‌టాక్స్, ఎక్సైజ్ డ్యూటీ ఇత్యాది ఖర్చులతో ప్రతి పెట్టెకు రహరమి రు. 3/-లు అధికము కాగలదు.

ఇంతకు పూర్వము ప్రభుత్వము నిర్ణయించిన సీలింగు ధరలు, ప్రస్తుతము మార్కెటు ధరలు, ఇప్పుడు కొత్తగా వేయబోతున్న ఎక్సైజ్ డ్యూటివల్ల నూలు ధరలు ఇంకా పెరిగి పోగలవనుటలో ఎవరికి సందేహము ఉండబోదు నూలు, రంగులు, రసాయనముల ధరలు పెరగడమువల్ల ఉత్పత్తి అయ్యే వస్త్రముల ధరలుకూడా పెరిగిపోతాయి

కొనుగోలుతగ్గి మజూరీ పడిపోయే ప్రమాదం

మన దేశంలో క్రింది తరగతి రైతులు, మధ్యతరగతివారు, పారిశ్రామికులు ఇత్యాది దేశములోయున్న మొత్తము జనాభాలో 50% కంటే ఎక్కువ. గ్రామికముయొక్క తలసరి వైనిక ఆదాయము 5 అణాలనుండి 8 అణాల వరకు సంపాదనలేదని గత పార్లమెంటు సమావేశములో, ప్రణాళికలగురించి జరిగినచర్చల్లో ప్రభుత్వము అధికారరీత్యా ఒప్పుకొన్న సంగతి అందరికి తెలిసిన విషయమే. ఇంతమించిన దేశజనాభాలో 70% ప్రజానీకముయొక్క కొనుగోలు శక్తిపూర్తిగా పడిపోయిందని తెలుస్తున్నది అటువంటప్పుడు యీ కొత్త ఎన్నులవల్ల చేనేత వస్త్రముల ధరలు, పెంచిన మార్కెటులో నిలువదల అగుట కష్టతరము. దీనివల్ల ప్రస్తుతము చేనేత పారిశ్రామికులకు లభించే మజూరి తగ్గించేప్రమాదం చేనేతపరిశ్రమకు మరి చేనేత పరిశ్రమలకు రెండు వేరుగా ఉత్పత్తి రంగాలు ఏర్పాటు చేయబడుతాయని, మరియు వ్యత్యాసాలు, న్యాయ సమ్మతముగా తగ్గించబడుతాయని ఇందుకే మిల్లులలో ఉత్పత్తి అయిన వస్త్రముల పై పెన్సు విధించి, చేనేత పరిశ్రమలో ఉత్పత్తి అయిన వస్త్రాల అమ్మకముపై రిబేటు యిచ్చుచు ఈ రెండు రంగాలు క్రమంగా అభివృద్ధి అగుటకు సదవకాశము కల్పిస్తామనిఅన్నారు కాని గత 10 సంవత్సరములు అనుభవముతో చూసినచో చేనేత పరిశ్రమను సవతి తల్లి ప్రేమలో చూసినదనుట జరుగుచున్నది. ఇట్టి తర్కములవల్ల పరిశ్రమకు పెద్దదెబ్బ తగిలినది.

నోరుమూయించే ప్రభుత్వ ప్రలోభ కార్యక్రమం

మిల్లు యజమానులు తమ స్వార్థముకొరకు నూలుధరలు పెంచుతున్న విషయాన్ని ప్రభుత్వం అలస్యంగా గుర్తించినది. ఇది సంతోషమైన విషయమే. కాని, ప్రభుత్వం వారి అక్రమ పద్ధతులను అరికట్టకుండ ఎంతైనా అవసరం. అట్లు చేయక చేనేత రంగంలో కొన్ని సహకార నూలు మిల్లులు స్థాపించే అవకాశం కన్పించింది ఈమిల్లులు కొన్నిప్రాంతాలలో నూలు ఉత్పత్తి కూడ చేయుచున్నవి కాని, యిట్టి నూలు చేనేత పారిశ్రామికులకు సీలింగు రేటుపై లభించదు. ఈ సహకార రంగములో కూడా ప్రభుత్వము కొంతమంది చేనేత పెద్దలకు మిల్లు యజమానుల హోదా కల్పించి వారిని నోరుమూయించే ప్రలోభ కార్యక్రమం చేపట్టినది. మిల్లు పరిశ్రమకు మరి చేనేత పరిశ్రమలకు రెండు వేరుగా ఉత్పత్తి రంగాలు ఏర్పాటు చేయబడుతాయని, మరియు వ్యత్యాసాలు, న్యాయ సమ్మతముగా తగ్గించబడుతాయని ఇందుకే మిల్లులలో ఉత్పత్తి అయిన వస్త్రముల పై పెన్సు విధించి, చేనేత పరిశ్రమలో ఉత్పత్తి అయిన వస్త్రాల అమ్మకముపై రిబేటు యిచ్చుచు ఈ రెండు రంగాలు క్రమంగా అభివృద్ధి అగుటకు సదవకాశము కల్పిస్తామనిఅన్నారు కాని గత 10 సంవత్సరముల అనుభవముతో చూసినచో చేనేత పరిశ్రమను సవతి తల్లి ప్రేమలో చూసినదనుట జరుగుచున్నది. ఇట్టి తర్కములవల్ల పరిశ్రమకు పెద్దదెబ్బ తగిలినది.

అసమ్మతిని తెలుపండి

నూలుమీద వేయబడిన ఎక్సైజు డ్యూటీ సమస్యమీద జీవితావసర వస్తువుల ధరలు తగ్గించే సమస్యపైన గ్రామగ్రామాన ప్రతిచోట అసమ్మతి సభలు, సమావేశాలు జరిపి, తీర్మానాలుచేసి భారత ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా చేనేత పరిశ్రమాభిమానులందరిని కోరుచున్నాను.

కృష్ణాజిల్లా చివగొల్లపాలెం జిల్లాపరిషత్ మిడిల్‌స్కూలు వార్షికోత్సవం మార్చి 22 న అతి వైభవముగా జరిగింది.

ప్రపంచ కార్మికసమాఖ్య ఐక్యతను కాపాడాలి

కార్యవర్గ సమావేశంలో సోవియట్ కేంద్ర కార్మిక సంఘాధ్యక్షుని హెచ్చరిక

సోఫియా (బల్గేరియా), మార్చి 25

అంతర్జాతీయ కార్మిక వర్గానికి పోరాట కేంద్రంగా వుంటూ ఆ వర్గం యొక్క మౌలిక ప్రయోజనాల సాధనకు ప్రధాన ఆలంబనగానూ, సామ్రాజ్యవాదపు విధానాలకు వ్యతిరేకంగానూ, శాంతి సాంఘిక అభ్యుదయాల సాధనకోసం జరిగే పోరాటానికి సమీకరణ కేంద్రంగానూ వున్న ప్రపంచ కార్మిక సమాఖ్యను, విచ్ఛిన్నకారుల దాడులనుండి కాపాడుకోవడం యావత్తు కార్మిక వర్గం తన ప్రధాన బాధ్యతగా గుర్తించాలని సమాఖ్య ఉపాధ్యక్షుడూ, సోవియట్ కార్మిక సంఘాల కేంద్ర కౌన్సిల్ అధ్యక్షుడూ అయిన విక్టర్ గ్రిషిన్ ఈ నెల యిక్కడ జరిగిన ప్రపంచ కార్మిక సమాఖ్య కార్యవర్గ సమావేశంలో హెచ్చరించారు.

సమాఖ్య కార్యవర్గం 27 వ సమావేశం మార్చి 18 వ తేదీ నుండి సోఫియా (బల్గేరియా రాజధాని)లో జరిగింది.

లూయీసాయా ప్రసంగం

సమాఖ్య కార్యకలాపాల గురించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో కార్మికోద్యమ ఐక్యతా ప్రాయత్నాల పరిణామం పురోగతి గురించి, ప్రధాన కార్యదర్శి లూయీసాయా యీ సమావేశంలో సుదీర్ఘమైన నివేదికను ప్రవేశపెట్టారు.

వివిధ దేశాల ప్రజల నిరంతర కృషి ఇటీవల దశలో కొన్ని ముఖ్యమైన సత్ఫలితాలు నిచ్చిందని ఆయన తమ నివేదికలో చెప్పారు.

అణ్వస్త్రాల పాక్షిక నిషేధం సమస్యపై మాస్కోలో జరిగిన ఒప్పందాన్ని అత్యంత ప్రముఖమైన విజయమని ఆయన పేర్కొన్నారు, ప్రాదేశిక, సరిహద్దు సంబంధమైన వివాదాలపరిష్కారానికి బలప్రయోగం విసర్జించేటందుకు ఒప్పందం కుదుర్చుకోవాలంటూ, వివిధ రాజ్యాధినేతలుకు సోవియట్ ప్రభుత్వాధినేతకార్యక్రమ్ యిటీవలచేసిన ప్రతిపాదనను అంతర్జాతీయ రంగంలో మరో ప్రముఖమైన విజయమని ఆయన తెలిపారు. ఈ పద్ధతిపై జరిగే ఒప్పందాలనీ, సంధినీ, పాక్షికత నిరాయుధీకరణ లక్ష్యసాధనకూ, యితర మౌలిక సమస్యల పరిష్కారానికి పూర్తిగా ఉపయోగపడగలదన్నారు.

పై రెండు జాంబాలూ యిటీవలి దశలో శాంతి కృషికి ప్రముఖమైన విజయాలుగా భావించాయనీ, వీటి పరిణామంగా అంతర్జాతీయ ఉద్రిక్తత కొంత సడలిందనీ ఆయనఅన్నారు.

ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ నానాటికీ పటిష్ఠమౌతున్నదనీ, వివిధ పెట్టుబడిదారీదేశాలలోని కార్మిక, ప్రజా స్వామికోద్యమాలు ముందుకు సాగుతున్నవనీ, జాతీయ విముక్తి ఉద్యమాలు గూడా అప్రతిహతంగా పురోగమిస్తున్నవని ఆయన అన్నారు.

ఫ్రాన్స్, ఇటలీ పశ్చిమ జర్మనీ స్పెయిన్, జపాన్, అర్జెంటీనా, యురుగ్వే, చిలీ తదితర పెట్టుబడిదారీ దేశాలలో యిటీవల జరిగిన భారీ ఎత్తు సమ్మెపోరాటాలను ప్రస్తావించి, శాంతి, నిరాయుధీకరణ లక్ష్యాల సాధనలోనూ, ఫాసిజం, వలస సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా జరిగే కృషిలోనూ, యీ సమ్మె పోరాటాలకు అత్యంత ప్రాముఖ్యత వుందని ఆయన వివరించాడు

గ్రిషిన్ ప్రసంగం

కార్మికోద్యమ ఐక్యత, అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యతా ప్రయత్నాల ప్రాతిపదికపై వర్గ ఐక్యత సాధనకోసం ప్రధాన కార్యదర్శి తమ నివేదికలో చేసిన వివిధ సూచనలను సమర్థిస్తూ, గ్రిషిన్ ప్రసంగించారు.

సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలోనూ, ప్రపంచ శాంతి పరిరక్షణకోసం జరిగే కృషిలో

రేడియో

శుక్రవారం, ఏప్రిల్ 3
శక 1886 చైత్ర 14

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం. వా: 6-45 హైదా. రిలే, 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా: 7-15 గాంధీమార్గము; 7-40 డి. పాండురంగరాజు, 8-00 అం. వా. 8-15 హైదా. రిలే, 8-30 హైదా. పలె, 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు, 1-00 వనితావాణి, 1-40 హిం. వా. 1-50 తె. వా: 2-00 సమాప్తి.

సాయంత్రం 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం వా. 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థులకు, 7-00 తె వా. 7-15 గ్రామస్థులకు, 7-30 జయభేరి (బూతకం), 7-45 మ. రిలే, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం వా: 9-15 ఆంగ్లమున, 9-25 స్వరలహరి, 9-30 హైదా. రిలే 9-45 డి. పాండురంగరాజు, 10 30 అం. వా: 10-35 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - ఏ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 అం. వా. 6-45 భక్తిరంజని - తూదగిరి లక్ష్మీనరసింహ సుప్రభాతం, 6-55 బులాన్-ఇ-షెహిన్, 7-00 తె. వా. 7-15 వి. రిలే, 7-40 నాదస్వరం, 7-45 బయాల్, 8-00 అం. వా, 8-15 లలితసంగీతం; 8-30 డి. సరోజ, 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 వి. రిలే. 1-00 వి. రిలే, 1-40 హిం వా. 1-50 తె. వా, 2-00 హైదా. వి పలె. 2-10 ఉ. వా: 2-20 హైదా. వి. పలె: 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం; 6-20 తహల్ ఎహల్ (ఉర్దూ): 7-00 తె. వా. 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 హైదా. వి. పలె; 7-45 మ రిలే, 8-50 ఈరోజు పార్లమెంటు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం. వా: 9-15 ఉ. వా 9-30 రెండు రత్నాలు (నాటిక) రచన: పి. సాంబశివరావు; 9-45 బయాల్, 10-30 అం. వా. 10-35 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - బి

కడప

256.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు
39.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హైదా. ఎ. పలె: 7-45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హైదా. ఎ. పలె. 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హైదా. ఎ. పలె, 2-00 వాద్యసమీకరణం 2-30 సమాప్తి.

సాయంత్రం 6-00 హైదా. ఎ. పలె. 6-20 గ్రామస్థులకు, 7-00 తె. వా. 7-15 గ్రామస్థులకు, 7-30 వి. రిలే, 7-45 హైదా. ఎ. పలె; 8-15 ఆంగ్లమున, 8-25 విరామసంగీతం, 8-30 హైదా. ఎ. పలె, 8-45 డి. సరోజ; 10-30 హైదా. ఎ. పలె; 10-35 సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.06 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం; 7-00 తె. వా. 7-15 సంగీతమంజరి, 7-30 మ. ఎ. పలె, 8-00 అం. వా: 8-10 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12-30 సమాప్తి.

1-00 మాదర్ నిగర్నీ (స్త్రీలకు): 1-30 అం. వా: 1-40 గీతమంజరి, 1-50 తె. వా. 2-00 మధురగీతం, 2-10 మ. ఎ. పలె, 2-30 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా. 6-05 మ. ఎ. పలె: 6-25 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం), 6-35 తంగం గోపాలన్. 7-00 తె. వా, 7-15 సంగీతమాల, 7-30 వీణ, మృదంగం: 8-50 ఈరోజు పార్లమెంటు; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం వా. 9-15 ఆంగ్లమున, 9-30 ఆంగ్లప్రసంగం; 9-40 విరామసంగీతం; 9-45 పాశ్చాత్యసంగీతం, 10-30 అం. వా. 10-35 సమాప్తి - జనగణమన.

ఉత్తమ పంచాయతీగా వీరులపాడు ఎన్నిక

వీరులపాడు, మార్చి 31

1963-64 లో కృష్ణాజిల్లా నందిగామ తా॥ కంచికచర్ల బ్లాకు స్థాయిలో వీరులపాడు ఉత్తమ పంచాయతీగా ఎన్నిక అయింది. కంచికచర్ల బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ డి చింతాలు మార్చి 28 న సాయంత్రం వీరులపాడు పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఆదినుమిల్లి సూర్యనారాయణరావుకు రు. 1000 ల చెక్కును బహూకరించారు

అదేరోజు సాయంత్రం శ్రీ వీరులపాడు పంచాయతీకార్యాలయం ప్రాంగణంలో ఒక కమ్యూనిటి నెట్టుబు కంచికచర్ల సమితి అధ్యక్షులు శ్రీ అరుంబిల్లి సూర్యనారాయణరావుచే ప్రారంభోత్సవము చేయించారు.

తుందుర్రు, బేతపూడి గ్రామాలలో జప్తులు

బేతపూడిలో జప్తు, సామానులు విరిగి నష్టపడగా అధికారుల పెడసరి సమాధానం

పాలకొల్లు, మార్చి 27

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా తుందుర్రు గ్రామ మునసబ్ గ్రామ రైతాంగం ఒకటి రెండు రోజులలో ఏదో విధంగా చూసి శిస్తుకట్టుకొమని చెప్పినా వినిపించు కోనకుండా నిరంకుశంగా పై అధికారుల ఆతురై జేషన్ లేకుండానే జప్తులు ప్రారంభించారు 26 వ తేదీన సాయంత్రం 7 గంటలకు జప్తులకై బయలుదేరి వెళ్ళి పూడి భూషణం, చీదే సుబ్బారావు గార్ల యిండ్లకు నోకరులను పంపి పాడిగేదెలను తోలించుకు వచ్చి బందెల దొడ్డిలో పెట్టించారు. ఇంటి వద్ద యజమానులు లేరని వచ్చాక డబ్బు కట్టుదురని యింటిలోని స్త్రీలు చెప్పినా నొక్కచే దౌర్జన్యంగా తోలించుకు పోయారు. ప్రొద్దుబోయి యేడుగంటలకు తోలుకువెళ్ళడమేగాక, ఏవిధమైన జప్తు నోటీసులు డిమాండు నోటీసులు యివ్వలేదు

మునుపటి పై రివెన్యూ అధికారులసుండి జప్తుచెయ అధికారముకూడా పొందలేదని తెలియచున్నది. (వి. వి.)

బేతపూడిలో

రేపల్లె, మార్చి 28

గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా బేతపూడి గ్రామ హరిజన ఏజెంటే యిటీవల రెవెన్యూ యిన్‌స్పెక్టరు, గ్రామ మున్సబ్ శిస్తులు కట్టలేదని పేదవైన హరిజనుల యిండ్లలోని మంచాలు, అన్నంతినే గిన్నెలు, వంటపాత్రలు, చెంబులు లాగుకొని బండ్లమీద వేయించుకొని గ్రామకచ్చేరివద్దకు తీసుకొనివెళ్ళారు, అలా వెళ్ళుతుండగా బండి బోల్తాపడి సామానులన్నీ ముక్కలై పోయినవి. పేదలు మిక్కిలి ఆందోళనచెందిమహాసామాన్యములుక్క లైపోయాయనిఎట్లా అనిఅడగ్గా,మిగిలినసామానుకూడవిరగగొట్టుతామని పెడసరంగా సమాధానం చెప్పాడు. సామాను జప్త చేసేందుకు ఎట్టినోటీసులు ఇవ్వలేదు, రెవెన్యూ ఉద్యోగుల అక్రమ చర్యల వలన పేదలలో వీరాహం వ్యాపించింది.

చంద్రసాగర్‌లో కార్మికుల వెట్టిచాకిరి

మహబూబ్‌నగర్, మార్చి 31

అచ్చంపేట తాలూకా చంద్రసాగర్ యిరిగేషన్ బ్రాంచి నెక్షన్ ఆఫీసర్ శ్రీ నుబ్బారావు అనే ఆయన ప్రభుత్వం పనులకోసం నియమించబడిన కార్మికులతో తన స్వంత పనులనూ, కంట్రాక్టర్ల యింటిపనులనూ చేయిస్తూ కంట్రాక్టర్లమెప్పు పొందుతూ, వారినుండి అన్యాయంగా డబ్బు సంపాదిస్తున్నాడనీ, ఆ విధంగా వెట్టి చేయ నిరాకరించిన పనివారిని అక్రమంగా పనులనుండి తొలగిస్తున్నాడనీ, మహబూబ్ నగర్‌జిల్లా పి. డబ్ల్యు డి. ఇరిగేషన్ బ్రాంచి ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పంపతీరావు వ్రాస్తున్నారు. శ్రీ నుబ్బారావు అవలంబిస్తున్న అక్రమాలపై విచారణ జరిపి, కార్మికులకు న్యాయం చేకూర్చవలసిందిగా ఆయన ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

రేపల్లెలో అభ్యుదయ రచయితల సంఘ నిర్మాణం

రేపల్లె, మార్చి 28

యంగ్‌మెన్స్ ఆర్ట్స్ అకాడమీ కార్యాలయంలో మార్చి 22 న రేపల్లె ప్రాంతీయ అభ్యుదయ రచయితల సంఘ సమావేశం జరిగింది. ఈ సభకు అకాడమీ ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మపూడి బ్రహ్మానందరావుగారు అధ్యక్షత వహించారు.

ఈ సభకు ప్రత్యేక ఉపన్యాసకులుగా వచ్చిన రాష్ట్ర అభ్యుదయరచయితలసంఘ కార్యవర సభ్యులైన శ్రీ కాసుమంచి వెంకటేశ్వరరావుగారిని సభికులకు అకాడమీ అధ్యక్షులు డా॥ మైత్రాగారు పరిచయం చేశారు.

శ్రీ కాసుమంచి మాట్లాడుతూ, ఈనాడు ప్రజలలో పున్న ఆర్థిక, సాంఘిక వ్యత్యాసాలను తొలగించుటకు, రచయితపాత్ర ప్రముఖమైనదన్నారు. అభ్యుదయ రచన పురోభివృద్ధికై ప్రాంతీయ సంఘాలన్నీ కలసి కాన్క్రీట్ నిర్ణయములను పాటించుటకు వీలుగా ఒక వేదికను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని చెప్పారు.

శ్రీ కాసురాజుగడ్డ సుబ్బారావుగారు మాట్లాడుతూ, అభ్యుదయరచయితలు తమరచనలలో వ్యక్తపరచిన ఆదర్శములను నిత్య జీవితములో తాచారపరించుట అవసరమన్నారు.

రేపల్లె ప్రాంతీయ అభ్యుదయ్య రచయితల సంఘం ఈ క్రింది కార్యవర్గంతో ఏర్పడింది.

అధ్యక్షులు శ్రీ చేబ్రోలు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు, శ్రీ నాంచారయ్యశాస్త్రి కార్యదర్శి శ్రీ అంజటిపూడి ఆంజనేయులు, సహాయకార్యదర్శి, శ్రీ పడవల ఉదయ భాస్కరరావు.

ఇతర కార్యవర్గసభ్యులను ఎన్నుకొనుటకు కార్యవర్గమునకు అధికారమిచ్చారు. ప్రముఖ అభ్యుదయ రచయిత శ్రీ అప్పనపల్లి సూర్యారావుగారి ఆకస్మిక మరణమునకు విచారిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తపరుస్తూ తీర్మానించారు.

శ్రమదానం

గుడివాడ, మార్చి 26

గుడివాడ పంచాయతీ సమితిలోని కొమరవోలు గ్రామపస్త్రీల్యాప హరిజనవాడల (రిజిస్టర్డు) నత్యులు 25 మంది మార్చి 22, 23 తేదీలలో శ్రీ పి.లక్ష్మణస్వామిగారి పొలములో పనుపు పీటలకువెళ్ళి శ్రమదానం చేశారు. తత్ఫలితంగా సంపాదించిన రు 25/-లు పంచాయతీ నిధికి జమకట్ట బడినవి.

శ్రీ రామచంద్రారెడ్డికి జోహారులు

చింతలగిరివారిఖండిక, మార్చి 30

నెల్లూరుజిల్లా కావలి తాలూకా చింతలగిరి వారి ఖండిక కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సామాజికవర్గపు సమావేశం మార్చి 29 న రాత్రి జరిగింది, శ్రీ అల్ల-పాటి రామచంద్రారెడ్డిగారికి జోహారులర్పిస్తూ తీర్మానించారు.

కావలి తాలూకాలో రైతు ఉద్యమాన్ని నిర్మించడమేగాక, దానికి శ్రీ రామచంద్రారెడ్డి నాయకత్వం వహించారు గత 20 సంవత్సరాలుగా తాలూకా ప్రజానీకమునకు సేవచేస్తూ వచ్చారు. కావలి తాలూకా అఖిలపక్ష కార్యాచరణ సభ్యుడుగను కన్వీనరుగాను ఉండి సత్యాగ్రహ ఉద్యమానికి చేసిన సేవ మరువరానిది అని సంతాపతీర్మానంలో పేర్కొన్నారు.

గుడివాడ సమితిలో స్వర్ణకారులకు, చర్మకారులకు రు.4,500 అప్పులమంజూరు

గుడివాడ, మార్చి 27

గుడివాడ పంచాయతీ సమితిలో 1963-64 సంవత్సరమునకు గాను ఏడుగురు స్వర్ణకారులకు పునరావాస సౌకర్యాలను కలుగజేసే నిమిత్తం ఒక్కొక్కరికి రు. 500/- లు చొప్పునన్నూ, అయిదుగురు చర్మకారులకు తమ వృత్తి నిర్వహణ సహాయార్థం ఒక్కొక్కరికి రు. 200/- లు చొప్పునన్నూ మొత్తం రు. 4,500/-లు అప్పులక్రింద యివ్వబడినవి.

తెనాలి మున్సిపల్ ఉపఎన్నికలు

పోటీలేకుండా కార్మికఅభ్యర్థి గెలుపు

తెనాలి, మార్చి 26

తెనాలి మునిసిపాలిటీలోని 7 వ వార్డు, 11 వ వార్డుల జరుగనున్న ఉపఎన్నికలకు నామినేషన్లు దాఖలయ్యాయి. 11 వ వార్డుకు షేక్ ఇబ్రహీం ఒక్కరే నామినేషన్ దాఖలుచేసినందున వారు పోటీ లేకుండా ఎన్నిక కాగలరు. వీరు బాపట్లబీడీ కార్మికుల ప్రతినిధిగా, ఆ వార్డులోని పేదప్రజల సమస్యలలో పాల్గొంటూ ఉంటారు. 7 వ వార్డు నుండి 3 మంది నామినేషనులు చేశారు. (వి. వి.)

వైరాలో ఎన్.జి.ఓ.ల నిరసన దినం

ఖమ్మం, మార్చి 28

ఖమ్మంజిల్లా వైరా మండలాయితి సమితి ఉపాధ్యాయుల, ఎన్. జి. ఓ ల నిరసన దినం వైరాలో జరిగింది. స్థానిక మాధ్యమిక పాఠశాల ఆవరణలో జరిగిన సభకు ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ జి. సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు, సమితి ప్రాంతంలోని ఉపాధ్యాయులు, ఎన్. జి. ఓ లు 200 మంది సభకు హాజరయ్యారు

ఉపాధ్యాయుల, ఉద్యోగుల స్థితిగతులను గురించి నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరిగి వారు పతితమగు విధానం లనుక విస్తున్నసమితి అధ్యక్షులు శ్రీ చింతనిప్పు నర్సయ్య, శ్రీ ప్రభాకరరావు, శ్రీ వెంకట రత్నం, శ్రీ చంద్రమౌళీశ్వరరావు, శ్రీ రెడ్డి వెంకయ్య, శ్రీ వట్టికొండ నాగేశ్వరరావుగారలు మాట్లాడారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ద్విసభ్యపథకం సిఫారసులు ఉద్యోగులందరికి ఆశాభంగాన్ని కలిగించిందని, కాబట్టి ప్రభుత్వం జీవనవ్యయ ప్రమాణాన్ని దృష్టిలో పెట్టుకొని కనుపు భత్యాన్ని 10 రూపాయలకు పెంచవలసిందని ఏకగ్రీవంగా తీర్మానించారు.

కార్యదర్శి కె. గోపాలకృష్ణయ్యగారి వందన సమర్పణతో సభముగిసింది.

ఆ తదనంతరం ఉపాధ్యాయులు, ఎన్.జి.ఓలు గొప్ప ఊరేగింపు జరిపారు.

తోరుట్ల

కరీంనగం జిల్లా కోరుట్లలో మార్చి 20 న ఎన్ జి. ఓ. ల నిరసనదినం జరిగింది. ఈ సందర్భంలో సమితి ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ సి. హెచ్ చెన్నయ్య అధ్యక్షతను సమావేశం జరిగింది. కోరుట్ల పంచాయితీ సమితి కార్యాలయంలోని, ఇతర కార్యాలయములలోని ఎన్. జి. వో. ల సమితిలోని ఉపాధ్యాయులు, నాల్గవతరగతి ఉద్యోగులంతా యిందులో పాల్గొన్నారు.

తరువాత వ్యాయంగా కడుపుకు తైం పెంచవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలని రు 5-6 ల స్థానే రు 10-00 కడుపు భత్యంగా నిర్ణయించాలని విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించినారు.

పార్వతీపురం

మార్చి 20 వ తేదిన పార్వతీపురంలో శ్రీ ఎ సోమేశ్వరాచార్యులుగారి అధ్యక్షతను, ప్రభుత్వోద్యోగుల నిరసన సభ జరిగినది, ఉపాధ్యాయులు, ఉద్యోగులు 100 మందికిపైగా హాజరయినారు. యస్ జి ఓ సంఘ కార్యదర్శి నివేదిక నిచ్చారు.

రూ 10 లు కనుపుభత్యం పెంచాలని సభతీర్మానించారు.

కంబదూరు సమితి ఉపాధ్యాయ సమావేశం

కందుర్పి, మార్చి 26

అనంతపురంజిల్లా, కళ్యాణదుర్గం తాలూకా కంబదూరుసమితి పుపాధ్యాయసంఘ కార్యవర్గ సమావేశం కందుర్పిలో శ్రీ భాషా హాజీగారి అధ్యక్షతను మార్చి 21 న జరిగింది. జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ పి ఎస్ శాస్త్రిగారు కాసనమండలి ఎన్నికలను గూర్చి నివేదించారు. శ్రీ విజయరామరాజుగారి విజయము సుకాంక్షిస్తూ వారి ఎన్నికల నిధికి ఈ సమితి పరముగ మూడుపందలరూపాయలకు తక్కువ గాకుండా విరాళము పంపుటకు నిర్ణయించారు. అప్పటికప్పుడు రూ 70/- సమర్పించారు సెకెండరి సెక్షన్‌లో పనిచేయు సోదరోపాధ్యాయులు సందరికి తమ ప్రభుత్వ ఓటును శ్రీ విజయరామరాజుకు వేసి, వేయించవలసిని విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

శ్రీ సాధువమ్మ సేవా సదన వార్షిక సభలు

సత్తెనపల్లి, మార్చి 27

"గుంటూరు జిల్లాలో పేరుకబడిన ప్రాంతమైన సత్తెనపల్లిలో గత 18 సంవత్సరాలుగా దినదినాభివృద్ధి పొందుతూ విజయవంతముగా సేవాసదనం నిర్వహింపబడడం చాల గొప్ప విషయం, ఈ ఉత్తమ సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం ఎందరో నిరుదాలికలు, నిరాశ్రయ మహిళలు, భద్రజీవితాన్ని సాధించటానికి కారకులయిన శ్రీమతి సాధువమ్మగారి కృషి అమోఘం." అని జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డిగారు, శ్రీ సాధువమ్మ సేవా సదనం 18 వ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ ప్రసంగించారు.

ఈ ఉత్సవ కార్యక్రమాలకు అధ్యక్షత వహించిన గుంటూరు జిల్లా- కలెక్టరు శ్రీ వి. శ్రీ నివాసాచారి సాధువమ్మ కృషినుశ్లాఘించారు.

కుమారి శ్రీ గిరి రాజ్యలక్ష్మి నరసమ్మ స్వాగత ఎత్రాయ సమర్పించి, వార్షిక నివేదిక విన్నవించారు. శ్రీమతి సాధువమ్మ ఈ సేవా సదనం చరిత్రను ఆశయములను వివరించి తమ కృషికి అన్ని విధముల సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు సమర్పించారు.

కుమారి మోగేశ్వరి, శ్రీ వేదాంతం కృష్ణమాచార్యులు గూడ ఉపన్యసించారు.

శ్రీమతి కాసుశేషమ్మ పోటీలలో పాల్గొన్న సేవాసదన వాయులకు బహుమతి ప్రదానం గావించారు.

అమెయిక్కడ బాలానంద కేంద్రానికికూడ ప్రారంభోత్సవం జరిపారు. ఈ బాలానంద కేంద్రం శ్రీ సాధువమ్మ సేవాసదనానికి సూతన ఆనుబంధశాఖ.

ఫొటోగ్రఫీలో మహిళలకు పాఠశాల

సత్తెనపల్లి, మార్చి 27

ఫొటోగ్రఫీలో మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు సూతనంగా ఏర్పాటు చేసిన ఒక శాఖను కూడా శ్రీ వెంగళరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు.

తిరుపతిలో 120 మందిచే సామూహిక సత్యాగ్రహం

ఏడుమంది కార్యకర్తలకు 14 రోజుల కఠినశిక్ష విధింపు

తిరుపతి, మార్చి 30

తిరుపతి సబ్‌రిజిస్ట్రారు ఆఫీసు ముందు మార్చి 25 న 120 మంది సామూహిక సత్యాగ్రహం జరిపారు. వీరందరు తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ జీపాశెం రమణాదరెడ్డి, శ్రీ యం. వాసుదేవరెడ్డి, తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ డి జగన్నాథం, మునిసిపల్‌కార్మిక నాయకులు శ్రీ ఆర్. రామనాథరెడ్డి, తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పెండ్యాల పద్మదేశినాయుడు, శ్రీ నెన్నూరి మాణిక్యం, శ్రీ కోదూరు చెంగయ్యగార్ల నాయకత్వాన తిరుపతి పుర వీధుల వెంబడి ప్రదర్శన జరిపారు. వీరివెంట, వీరిని బలపరుస్తూ 1000 మందికి పైగా ప్రజలుకూడా పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రారు ఆఫీసు ముంగిట, ఆవరణలోపల జరిపిన బహిరంగసభలో, నాయకులు మాట్లాడిన తర్వాత, పెద్దత్తం సత్యాగ్రహులను ప్రజలకు పరిచయం చేశారు వారందరిని ప్రజలు పుష్పమాలలతో సత్కరించారు.

తరువాత వీరందరు సబ్-రిజిస్ట్రారు ఆఫీసు వరండాలోనికి ఏరు జట్లుగా, సత్యాగ్రహులు జడుపుటకు ముందుకుపోగా, తిరుపతి పట్టణ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అందరిని అరెస్టు చేశారు. వీరందరిని పోలీసు స్టేషన్‌కు తీసుకు పోతూవుంటే ప్రజలందరు నినాదాలిస్తూ, పోలీసు స్టేషన్ వరకు వెళ్లారు. సాయంత్రం 4 గంటల వరకు సత్యాగ్రహులందరిని పోలీసు స్టేషన్‌లో పెట్టుకొని, పై వీడుగురు నాయకులను తప్ప మిగతావారిని యిళ్ళకు పంపి వేశారు.

పై వీడుగురు నాయకులను, తిరుపతి డిస్ట్రిక్ట్ మున్సిఫ్ (ఫుల్లుక్లాసు మేజిస్ట్రేటు) ముందు హాజరుపరచి, దేశరక్షణ చట్టం నిబంధనల క్రింద, డాక్టిషీటు దాఖలుచేశారు, వీరికి ప్రతి ఒకరికి 14 రోజులు కఠినశిక్ష విధించారు.

వీరిని చిత్తూరు జిల్లా జెయిల్‌లో పెట్టారు

రాయచోటిలో సత్యాగ్రహోద్యమ ప్రగతి

కడపజిల్లా రాయచోటి తాలూకాపేసువద్ద ఓదివీడు, పెదవీడు, మట్లి, అబ్బవరం కొత్తపల్లి రాయచోటి గ్రామంనుండి వచ్చిన 141 మంది మార్చి 23 న 5 వ దళంగా సత్యాగ్రహం చేశారు. ఓదివీడుకు చెందిన శ్రీయుతులు నాగరాజు, చమర్తి సిద్దిరాజు, సన్నగాని గురప్ప, రాఘవరాజు అచ్చిరాజు గారలు మట్లికి చెందిన శ్రీయుతులు సాధు బాస్కరరెడ్డి కొల్లి సుబ్బానాయుడు, పడిగాటి రెడ్డెయ్యగారలు, పెదవీడుకు చెందిన జాటిగొట్ల చిన రెడ్డెయ్య, నాగిరెడ్డి సాంబశివారెడ్డి, బోలు నాగిరెడ్డి, జాటిగొట్ల చెన్నారెడ్డి, ముక్కంటి ఉత్తన్నగారలు పెదవీడు హరిజనవాడకు చెందిన శ్రీ రెడ్డన్న, అబ్బవరం శ్రీ వారు వెంకటాద్రిగారలు నాయకత్వం వహించారు. సత్యాగ్రహదళం తాలూకాఫీసు మెయిన్ గేటువద్ద పికెటింగు ప్రారంభింతగానే తహశీల్దారు తమ హోలు తలుపులు మూసివేయించి లోపలనే ఉండిపోయారు సత్యాగ్రహులను కలుసుకొనుటకు అంగీకరించలేదు. సత్యాగ్రహులు ఆఫీసులోనికి ప్రవేశించ ప్రయత్నించగానే పోలీసులు కస్టడిలోకి తీసుకొని ఆ సాయంత్రం వదలివేశారు.

అంతకుముందు ముఖ్యవీధులగుండా జరిగిన ఊరేగింపులో వేయిమందికి పైగా పాల్గొన్నారు

మార్చి 26 నుండి 28 వరకు యువజన కార్యకర్త శ్రీ టి. శంకరరెడ్డిగారు నిరాహార దీక్ష పూనారు.

తాడిపత్రి

అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకా చింతలాయపల్లె గ్రామం నుండి వచ్చిన 9 మంది సత్యాగ్రహులు తాడిపత్రిలో శ్రీనివాస్ త్రిపర్దిలేటి నాయకత్వాన మార్చి 28 న సత్యాగ్రహం చేశారు. వీరినిపాడు త్రవరకు రిమాండుచేసి తర్వాత వదిలారు.

ఇప్పటికి 66 గ్రామాలనుంచి 1153 మంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

గిద్దలూరు

మార్చి 23 వ తేదీన బోళ్ళపాడు, అక్కపల్లిగ్రామాలనుండివచ్చి 72 మంది సత్యాగ్రహం చేశారు. వీరు 13 మైళ్ళు కాలినడకన బయలుదేరి 7 గ్రామాలలో ప్రచారం చేసి గిద్దలూరు చేరుకున్నారు. ఈ దళానికి శ్రీ బత్తిని రామయ్య (ఎంపాయతీ వ్రసిడెంటు), అప్పిశెట్టి రామయ్య (80 సం॥), దప్పలి పిచ్చిరెడ్డిగార్లు నాయకత్వం వహించారు.

మార్చి 24 న పొట్టిపల్లె, నారాయణపల్లె నాగిరెడ్డిపల్లె గోవిందంపల్లె గుంట్రెడ్డి పల్లెల నుండి 60 మంది రైతులువచ్చి గిద్దలూరులో ఊరేగింపు జరిపి సత్యాగ్రహం చేశారు ఈ దళానికి శ్రీయుతులు కమ్మరి కోటయ్య రావూరి చన్నయ్య, డి. ఇమాంసాహెబ్ కొత్తకోట అయితన్న గుమాం వీరయ్యగార్లు నాయకత్వం వహించారు.

రాజమండ్రి

అఖిలపక్ష కార్యాచరణసమితి అధ్యక్షుడైన శ్రీ బుద్ధవరపు సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన ఒకదళం. శ్రీ ఇమంది శ్రీరాములు నాయకత్వాన ఒకదళం రాజమండ్రి రాజీబార్ కార్యాలయం యెదుట సత్యాగ్రహంచేశారు.

సర్వంపేటలో సత్యాగ్రహులకు శిక్షలు

వరంగల్లు జిల్లా సర్వంపేటలో మార్చి 23న శ్రీ వి. దేవదానుగారి నాయకత్వాన పాపయ్యపేట గ్రామంనుండి వచ్చి సత్యాగ్రహము చేసిన వారల విచారణ మార్చి 28 న మజిస్ట్రేటు మేజిస్ట్రేటు ముందు జరిగింది పోలీసువారు తమ అభియోగములో సత్యాగ్రహులు శిక్షించకూడదని అన్నారని అన్నారు.

తాము కేవలము ఇదనపు శిస్తు దట్టంగా రద్దు కావాలనీ, బందరు భూములు పేదలకు పట్టా లివ్వాలని మాత్రమే సత్యాగ్రహం చేశామని సత్యాగ్రహులు వాఙ్మూలం ఇచ్చినారు. దానిపై మేజిస్ట్రేట్ తన తీర్పుతో దేశరక్షణల నిబంధనల క్రింద చేయబడిన ఆరోపణలను త్రోసివేస్తూ సత్యాగ్రహులకు 341 - క్రి. ప్రొ. కో. క్రింద రు. 20 ల జరిమానాను, అదికట్టని యెడల 15 రోజులు సాధారణ శిక్షవిధించారు సత్యాగ్రహులు జరిమాన కట్టుటకు నిరాకరించినందున వారిని వరంగల్ జిల్లా సెంట్రల్ జైలుకు పంపించినారు.

సత్యాగ్రహుల పేర్లు - బి. దేవదాను (దళ నాయకుడు), తాళ్ల రామచంద్రరెడ్డి, బి. రాంలాల్, మూడులలక్ష్మి

సిర్పూర్

సిర్పూరు తాలూకా తహశీల్ ఆఫీసు ముందు రైతు సంఘ కార్యకర్త శ్రీ హనుమాన్ నాయకత్వాన 37 మంది రైతులు మార్చి 26 న సామూహిక సత్యాగ్రహంజరిగింది. అదనపు శిస్తు రద్దును కోరుతూ సిర్పూరు తహశీల్ ఆఫీసు ముందు మూడు రోజులనుండి నిరాహారదీక్షలోవున్న శ్రీ సై. ఎస్. మూర్తి గారు మార్చి 27 న దీక్ష విరమించారు, రైతు సంఘ కార్యదర్శి శ్రీ హనుమాన్ ఆయనకు నిమ్మపళ్ళరసం యిచ్చారు.

మార్చి 27 న శ్రీ సై. యస్. మూర్తిగారి నిరాహారదీక్షకు, రైతు సత్యాగ్రహానుకు సానుభూతిగా సిర్పూరు దుకాణదార్లు హర్తాళ్ చేశారు.

సందిగామ తాలూకాలో జాతీయ సత్యాగ్రహ సమితి బహిరంగ సభలు

నందిగామ తాలూకా జాతీయ సత్యాగ్రహ సమితి ఆధ్వర్యమున మార్చి 25, 26, 27 28 తేదీలలోమునగాహగల్లు, ముప్పాళ్ళ, చింతలపాడునందిగామలలో బహిరంగ సభలుజరిగినవి ఆ సభలలో శర్వశ్రీ కొడాలి వెంకటేశ్వర్లు కొమరగిరి కృష్ణమోహన్, సుందర సత్యనారాయణ, కోగంటి వెంకటేశ్వరరావు, దమ్మాలపాటి వెంకటేశ్వరరావుపాల్గొని ఉపన్యసించారు. అధికశిస్తుల చట్టము 17 వ రాజ్యాంగసవరణ బిల్లుపంబకము అధికధరలు, బంగారు కంట్రోలు ఆర్డరు గురించి వివరించారు.



శ్రీ పుతుంబాక వెంకటపతి నాయకత్వాన సత్తెనపల్లిలో జరిగిన సామూహిక సత్యాగ్రహదృశ్యం

హనుమాన్ జంక్షన్‌తో సేల్స్‌టాక్సు చెక్‌పోస్టు

ప్రమాదాలు జరగకుండా స్థలం మార్చాలని విజ్ఞప్తి

హనుమాన్ జంక్షన్, మార్చి 30

ఇబ్బట ఏలూరు, గుడివాడ, బూతవీరు, విజయవాడ నాలుగురోడ్లు కలుపు ప్రదేశములో కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటువారు చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌లో చెక్‌పోస్టు ఏర్పాటు చేయుట మూలంగా బస్సులు, లారీలు, చిన్నకారులు, రిక్షాలు, బండ్లు మొదలగు ట్రాఫిక్ అంతా స్తంభించిపోతున్నది సెంటర్‌లో కొన్ని ప్రమాదాలుకూడా జరుగుతున్నాయి. ఈ చెక్‌పోస్టు సెంటరునుండి ఏదోఒకప్రక్కకు జరిపించి ట్రాఫిక్‌కి ఇబ్బందిలేకుండా, ప్రమాదాలుజరగకుండుటకై యేర్పాటు చేయువలసినదిగా స్థానిక కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎమ్. సత్యనారాయణ కమర్షియల్ టాక్స్ డిపార్ట్ మెంటువారికి విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ అలా జరిపించలేదు.

పై కారణాల మూలంగా సెంటర్‌లో అనేక ప్రమాదాలకు గురికావలసి వస్తున్నదని, కావున ఈ చెక్‌పోస్టును సెంటర్‌కి రెండు ఫర్లాంగుల దూరంగా జరిపించే ఏర్పాటు చేయవలసినదిగా కృష్ణాజిల్లా కలె

దేశ సంక్షోభ పరిష్కారానికి సింహళ వామ పక్ష పార్టీల ప్రతిపాదన: మితవాదుల కుట్రలకు మోసపోవద్దని ప్రజలకు హెచ్చరిక

కొలంబో, మార్చి 31

అతివాద ధోరణి కనుగుణంగా ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించడానికి అధికారంలోవున్న శ్రీ లంక ప్రీడం పార్టీ పూనుకుంటే అందుకు సహకరించడానికి సింహళ వామపక్ష ఐక్య సంఘటన తన సంసిద్ధతను వెల్లడించింది.

వామపక్ష ఐక్యసంఘటనలో లంక సమాజ్ పార్టీ, కమ్యూనిస్టుపార్టీ, మహాజన ఎక్సల్ పర్యాలు వున్నాయి.

గతరాత్రి సమావేశమయిన వామపక్ష ఐక్య సంఘటన సంయుక్త కమిటీ ఒక ప్రకటనచేస్తూ ప్రజాసంరక్షణకు దీక్షవహించామంటూ కల్లబొల్లి కబుర్లుచెప్పే యునైటెడ్ నేషనల్‌పార్టీ తప్పుడు ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని దేశప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ప్రజాస్వామ్య రక్షణ పేరుతో అధికారం కాజేయచూస్తున్న అభివృద్ధి నిరోధక మితవాద వర్గాల ప్రయత్నమే దేశసంక్షోభానికి కారణమని ఆ ప్రకటనలో పేర్కొన్నది.

ఈ క్లిష్ట తరుణంలో లంకక్రీడం పార్టీలోని అతివాద శక్తులు, యునైటెడ్ నేషన్స్ పార్టీ చేసే దుష్ప్రయత్నాలను తిప్పికొట్టడానికీ, ప్రస్తుత సంక్షోభాన్ని అతివాద దృక్పథంతో పరిష్కరించడానికీ నడుం కట్టాలని కోరింది.

ప్రస్తుత సంక్షోభంనుండి బయటపడటానికి దేశాభివృద్ధికి వామపక్ష ఐక్యసంఘటన సూచించిన మార్గంఅత్యుత్తమమయినదనిస్పష్టం చేసింది.

పంజాబ్ శాసనసభ నుండి శ్రీరామ్‌ప్యారా బహిష్కరణ

చండీఘర్, మార్చి 31

పంజాబ్ శాసనసభ, దాదాపు యాభై నిమిషాల పాటు సాగిన గందరగోళం ఏమ్మట, ప్రజాతంత్రపార్టీ సభ్యుడైన శ్రీ రామ్‌ప్యారాను బడ్జెట్ సమావేశం ముగిసేవరకూ సభనుండి బహిష్కరించింది.

ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ ఈ బహిష్కరణ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

శ్రీ రామ్‌ప్యారాను శాసనసభ హాలునుండి తొలగించడానికి స్పీకర్ హర్బన్స్‌లాల్ శాసన సభ మార్షల్‌ను పిలిపించవలసి వచ్చింది.

శ్రీ రామ్‌ప్యారా చాలాసేపు సభను విడిచి వెళ్ళడానికి నిరాకరించగా, మార్షల్, శ్రీ రామ్‌ప్యారా చేయి పట్టుకొని కొంత దూరం నడిపించుకు వెళ్ళారు. అటు పిమ్మట శ్రీ ప్యారా ప్రతిపక్ష సభ్యులు "సిగ్గు" "సిగ్గు" అని కేకలు వేస్తుండగా తన్నునుసరించే మార్షల్‌తో సభ విడిచి బయటికి వెళ్ళిపోయారు.

మంత్రివర్గంపై ప్రతిపాదింపబడిన విశ్వాస రాహిత్య తీర్మానంపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉండగా శ్రీ రామ్‌ప్యారా అడ్డుకొనడంతో సభలో గలభా ప్రారంభమైంది.

"ఆహార రేషనింగ్ ప్రతిపాదనలేదు"

న్యూఢిల్లీ, మార్చి 31

దేశంలోని ఏ ప్రాంతంలోనూ ఆహార రేషనింగును ప్రవేశ పెట్టే ప్రతిపాదన లేదని నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. యమ్ ఖాసమ్ తెలియ జేశారు.

దక్షిణాఫ్రికాకు యూథాంట్ విజ్ఞప్తి

వ్యతిరేకులను ఉరితీయవద్దని

బరాస, మార్చి 30

అత్యహంకార విధానాలను వ్యతిరేకించిన కొందరిపై ఇటీవల విధించిన ఉరి శిక్షలను రద్దుచేయవలసిందిగా బరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్, దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి నేడు విజ్ఞప్తి చేశారు.

ఈ ఉరిశిక్షలను రద్దు చేసినట్లయితే, పరిస్థితి మరింత విషమించకుండా నివారించి, దక్షిణాఫ్రికా సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు తోడ్పడిన వారవుతారని ఆయన తన విజ్ఞప్తిలో తెలిపారు.

తపాలా కార్యాలయం ద్వారా భీమా ప్రీమియం

న్యూఢిల్లీ, మార్చి 31

తపాలా కార్యాలయాలద్వారా జీవితభీమా ప్రీమియములను వసూలు చేసే పద్ధతిని రాజస్థాన్‌లోని యితర కేంద్రాలకు మద్రాసు, కేరళ, ఆంధ్ర, మైసూరు సర్కిల్సుకు కూడా విస్తరింప జేయవచ్చునని కేంద్ర తంతితపాలా శాఖ ఉపమంత్రి శ్రీ వి. భగవతి నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఇంతకుముందు రాజస్థాన్‌సర్కిల్‌లో ఈపథకాన్ని అమలు జరపగా జయప్రదమైంది

జీవితభీమాసంస్థ సూచించిన స్థలాలలోని తపాలా కార్యాలయాల్లోనే ఈసౌకర్యంప్రవేశపెడతారు.

వార్తా పత్రికలపై సెన్సార్ విధింపు

తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వంచే

రావల్పిండి, మార్చి 31

బహిరంగసభలు, ప్రదర్శనలు, వయోజన ఓటింగ్ ప్రాతిపదికగా ఎన్నికలు జరగాలన్న ఉద్యమానికి సంబంధించిన వార్తలను వార్తా పత్రికలు ప్రచురించరాదని తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం నేడు ఉత్తరువులను జారీచేసింది.

ఈ ఉద్యమానికి సంబంధించిన ఆరెస్టులనుకూడ ప్రచురించరాదని ఆ ప్రకటనలో ఉంది.

నాగార్జునసాగర్ పనితీరు పరిశీలన

ఇరిగేషన్ శాఖ ఆర్థిక సలహాదారుచే జరిపించబడుతున్నట్లు మంత్రి డా॥ కె. యల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 31

నాగార్జునసాగర్, గండక్ ప్రాజెక్టులపై పని ఎంతవరకు జరిగిందో సవివరంగా పరిశీలించి, లోటు భర్తీ చేయడానికి సలహా ఇవ్వవలసిందిగా తన శాఖ ఆర్థిక సలహాదారును ఈ ప్రాజెక్టులపద్దకు పంపడం జరిగిందని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి డా॥ కె. యల్. రావు నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ బడ్జెట్ డిమాండ్లపై జరిగిన చర్చకు జవాబిస్తూ, ఇరిగేషన్ పనుల ద్వారా సాధించదలంపెట్టిన లక్ష్యంలో లోటు పర్చడానికి ప్రాజెక్టుల నిర్మాణపు అర్థ దాదాపు 40 శాతం నుంచి 50 శాతం వరకు పెరగడం ఒక కారణమని డా॥ రావు తెలియ చేశారు

ఈ లోటును భర్తీచేయడంకోసం ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరిస్తూ, రాజస్థాన్ కాలువ నిర్మాణాన్ని శీఘ్రతరం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు రాజస్థాన్ కాలువ ధాంబల్ ప్రాజెక్టుల విషయంలో చాలావసులు చేయవలసిఉన్నదని, ఈ వ్యవహారాలు చూచే నిమిత్తం తాను ఒక సంప్రదింపుల బృందాన్ని నియమించానని ఆయన అన్నారు

ప్రణాళికా పథకాలద్వారా తయారైన ఇరిగేషన్ వసదులను దేశంలో 82 శాతం వరకు వినియోగించుకొనడం జరుగుతున్నదని, ఇది అత్యద్భుతమైన పరిణామమని, ప్రసంగంలో ఏ ఇతర దేశంకూడా ఇంతస్వల్పవ్యవధిలో ఇంత హెచ్చుగా వినియోగాన్ని సాధించలేదని ఇరిగేషన్ మంత్రి తెలియజేశారు

విద్యుచ్ఛక్తి విషయం ప్రస్తావిస్తూ, ఈ విషయంలో దేశం యావత్తు ఐదు ప్రాంతీయ గ్రిడ్‌లక్రింద విభజింప బడిందని, నాలుగవ ప్రణాళికఅఖరుకల్లా ఈ ప్రాంతీయగ్రిడ్‌లను కలుపుకూ అఖిల భారత గ్రిడ్ స్థాపన జరగగలదని డా॥ రావు పేర్కొన్నారు.

అస్సాంలో వరద నిరోధక చర్యలను అధ్యయనం చేయడానికి కేంద్రంచే ప్రత్యేక చీఫ్ ఇంజనీర్ నియమింప బడ్డారని ఆయన అన్నారు.

పరాకా బ్యారేజి ప్రాజెక్టుపై పని సంతృప్తికరంగా సాగటం లేదని, దామోదర్‌లోయ కార్పొరేషన్ ప్రాజెక్టు విషయంలో, కార్పొరేషన్ పని విధానాన్ని పునర్వ్యవస్థీకరించడానికి కేంద్రం సూత్రప్రాయంగా అమోదించిందని. ఈప్రాజెక్టు నిర్మాణంలో పాల్గొంటున్న రాష్ట్రాలతోకేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం సమాలోచనలు జరుపుతున్నదని ఆయన అన్నారు.

ఇరిగేషన్ వసదుల లోటును భర్తీ చేయడంకోసం కొత్త ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టాలని సభ్యులు సూచించినవిషయం ప్రస్తావిస్తూ, యదార్థంగా ఈ పని చేయనవసరం లేదని, మూడు ప్రణాళికలలో పెద్దవిగాని మధ్యరకానికి చెందినవిగాని ఇరిగేషన్ ప్రాజెక్టులు మొత్తం 543 నిర్మాణంలో ఉన్నాయని, వాటిని పూర్తిచేయడం ద్వారానే నాలుగు కోట్ల నలభైలక్షల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు కలిగించవచ్చని డా॥ రావు పేర్కొన్నారు, ప్రస్తుతం 1 కోటి 68 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ వసదులు కలిగింద బడ్డాయని, అందువల్ల ఇప్పుడు నిర్మాణంలో వున్న ప్రాజెక్టులను పూర్తిచేయడానికి అవసరమైన ఆర్థిక, తదితర వసదులను సేకరించడానికి గట్టి కృషి చేయవలసి ఉన్నదని ఇరిగేషన్ మంత్రి వివరించారు.

'ఇది బృహత్తరమైన సమస్య. మూడవ ప్రణాళికలో ఇరిగేషన్ పద్దుక్రింద కేటాయింపబడిన అరువందలకోట్ల రూపాయలుకాక, మరో 740 కోట్ల రూపాయలు వ్యయం చేయవలసి వుంది' అన్నారు డా॥ రావు.

హంగరీలో కృశ్చేవ్

బుడాపెస్టు మార్చి 31

హంగరీలో అధికార పర్యటన జరిపే నిమిత్తం సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడిక్కడకు ప్రత్యేక రైలులో వచ్చారు.

హంగరీ ప్రధాని జానోస్ కాదర్ ఆయన సతీమణి, కృశ్చేవ్ దంపతులకు స్టేషనులో స్వాగతమిచ్చారు.

కృశ్చేవ్‌కు స్వాగతమిచ్చేందుకు వేలాది ప్రజలు బారులుతీరి రోడ్డు కిరువైపుల నిలబడినారు.

సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో, కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి యూరీ ఆండ్రోపోవ్‌లు కూడ కృశ్చేవ్‌తోపాటు వచ్చారు

హంగరీ విముక్తి దినోత్సవానికి హాజరయ్యేందుకు వీరు హంగరీ ప్రభుత్వం, కమ్యూనిస్టుపార్టీ ఆతిథులుగా వచ్చారు.

ఈ ప్రతినిధివర్గం దాదాపు పదిరోజులపాటు హంగరీలో గడపవచ్చు.

సింగ్‌భూం జిల్లాలో పశాంత పరిస్థితులు

పాట్నా, మార్చి 31

అల్లర్లకు గురైన సింగ్‌భూం జిల్లాలో పరిస్థితులు త్వర త్వరగా మామూలు పరిస్థితులకు వస్తున్నాయి. అందువలన బైదాపాసు, చక్రధర్‌పూర్‌లలో విధించిన కర్ఫ్యూను నేటి నుండి కొంత సడలించినట్లు యిద్దరు కందిన అధికార వార్తలు తెలియజేస్తున్నాయి.

అయితే సింగ్‌భూం జిల్లాలో విధించిన 144 వ సెక్షన్ మాత్రం ఏప్రిల్ 11వ తేదీవరకు అమలులో ఉంటుంది.

బైదాపాలో పాఠశాలలు తిరిగి తెరిచారు. నేటి ఉదయంనుండి రాష్ట్ర రవాణా బస్సులు తిరగటం ప్రారంభించాయి.

అడవిజాతుల అల్లర్లలోనూ, పోలీసులు జరిపిన కాల్పులలోనూ మరణించిన శవాలను పరీక్షకోసం బైదాపా తీసుకొచ్చారు.

రాంచీనుండి అందిన వార్తలనుబట్టిరాంచీ జిల్లాలో కూడా పరిస్థితులు చెప్పుకోదగినంతగా మెరుగయ్యాయి.

నేటి సాయంత్రంవరకు ఒక్క సంఘటన కూడా జరిగినట్లు వార్తలు రాలేదు. ప్రజల్లో విశ్వాసం ఏర్పడుతున్నప్పటికీ బందోబస్తు కొనసాగుతూనే ఉంది.

కుంతి కాంపీకుల క్యాంపునుండి నదిహేసు మంది తమ స్వగృహాలకు వెళ్ళిపోయారు.

షేక్ అబ్దుల్లా విడుదల నిర్ణయానికి హర్షం

శ్రీనగర్, మార్చి 31

షేక్ అబ్దుల్లాను విడుదల చేయాలని జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వం చేసిన నిర్ణయానికి ఇక్కడ అంతా హర్షం వెలిబుచ్చుతున్నారు.

అబ్దుల్లాను విడుదల చేయాలన్న పాకిస్తాన్ ప్రభుత్వ నిర్ణయం "సాహసవంతమైన చర్య" అని రాజకీయ నాయకులంతా మెచ్చుకొంటున్నారు.

రాజకీయ కాన్ఫరెన్సుకు అధ్యక్షుడు శ్రీమొహియుద్దీన్ పాకిస్తాన్ ప్రకటనకు హర్షం వెలిబుచ్చుతూ దీనినిబట్టి 'కొత్త ప్రభుత్వం అనుకొన్నదేదో అచ్చితంగా చేసేదిగా' కనపడుతున్నదని వ్యాఖ్యానించారు.

కాశ్మీరు ప్రజలందరి ఏకగ్రీవ డిమాండును సూతన ప్రభుత్వం ఆమోదించిందన్నారు.

అఖిల జమ్మూ-కాశ్మీర్ కాంగ్రెసుసోషలిస్టు ఫోరమ్ వర్కింగు కమిటీ సమావేశమై షేక్ అబ్దుల్లాను విడుదలచేయాలన్న సూతన ప్రభుత్వ నిర్ణయానికి హర్షం వెలిబుచ్చారు.

కాశ్మీరు రెవెన్యూమంత్రి శ్రీ మీర్ కాసిం మాట్లాడుతూ, కాశ్మీరులో ఒక రకమైన రాజకీయ స్వేచ్ఛా వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వం తీసుకొన్న కార్యక్రమంలో షేక్ అబ్దుల్లా విడుదల ఒక భాగమే నన్నారు.

ఇరాక్ అధ్యక్షుని స్వదేశ పయనం

బొంబాయి, ఏప్రిల్ 1

ఇరాక్ అధ్యక్షుడు అరిఫ్ భారతదేశంలో ఒకవారం రోజులపాటు పర్యటన జరిపిన తరువాత ప్రత్యేక విమానంలో నేటి ఉదయం బాగ్దాదుకు బయలుదేరి వెళ్ళారు.

విమానాశ్రయంలో ఆయనకు ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్, గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్, ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, బొంబాయి మేయర్ షెరీఫ్ వీడ్కోలు నిచ్చారు.

భోపాల్ ఫ్యాక్టరీలో పని పూర్తిగా బంద్

భోపాల్, మార్చి 31

నిన్న సాయంత్రం నుండి భోపాల్ భారీ యంత్రాల ఫ్యాక్టరిని మూసివేసిన పరిణామంగా నేటితో ఉత్పత్తి పూర్తిగా స్థంభించి పోయింది.

ఈ ఫ్యాక్టరీతో పనిచేస్తున్న కార్మికులు చేస్తున్న ఆందోళన సందర్భంలో ఫ్యాక్టరీ అస్తులకు నష్టం కలుగ చేస్తారనే నెపంతో ప్రభుత్వం ఫ్యాక్టరీని పూర్తిగా మూసివేసింది.

కార్మికులపై నిర్బంధ విధానం మరింత ఎక్కువ చేస్తున్నారు. ఫాక్టరీ చుట్టుపట్ల ప్రదర్శనలు, జరిపేరంగసభలు జరపరాదని విధించిన నిషేదాన్ని, నేడు భోపాల్ పట్టణమంతటికి విస్తృత పర్చారు.

ఈరోజు మరో ముగ్గురు ట్రేడ్ యూనియన్ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారు.

మరో నెలరోజులవరకూ 144 వ సెక్షన్ అమలులో ఉంటుందని అధికారులు అంటున్నారు. నిన్న 11 మందిని అరెస్టు చేశారు.

ఫ్యాక్టరీ మూసిన తర్వాత ఎక్కడా ఎటువంటి అల్లర్లుగానీ, ఘర్షణలుగానీ జరగలేదు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా రేటు

తగ్గించాలని అభ్యర్థన

గుంటూరు, ఏప్రిల్ 1

మార్చి చివరివారంలో యిక్కడ జరిగిన భారత వాణిజ్యమండలి సభలో ఆంధ్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి సరఫరా రేటు చాలా హెచ్చుగావున్న విషయం చర్చించారు.

విద్యుచ్ఛక్తి వాడకందార్ల సదస్సు కమిటీ సభ్యుడు గూడా యీ సమావేశానికి హాజరైనారు.

విద్యుచ్ఛక్తి వాడకందార్ల రాష్ట్ర సదస్సు జరిపి, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి అవరోధంగావున్న విద్యుచ్ఛక్తి సరఫరా రేట్లు తగ్గింపుకోసం, ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని తెర్చయిందాడు.

కలకత్తాలో నిరశనదీక్ష విరమణ

కలకత్తా, మార్చి 31

ఏడు అతివాద పార్టీలకు చెందిన రెండు వందల యాభై మంది, తాము దీక్షసభలు ప్రారంభించిన 24 గంటల నిరశనదీక్షను నేడు విరమించారు.

పాకిస్తాన్‌లోని మైనారిటీ జాతుల పట్ల ప్రభుత్వం పాసుభూతి రహిత విధానం అవలంబిస్తోందనీ, పశ్చిమ బెంగాల్లో కొత్తగా వచ్చే కాందిశీకులకు పునరావాస సౌకర్యం కలిందటానికి నిరాకరిస్తున్నందుకు నిరసనగా ఈ నిరశన దీక్షను ప్రారంభించారు. రాజా సుబోధ్‌మల్లిక్ స్క్వేరువద్ద యీ నిరశన దీక్ష కొనసాగిందారు.

ఈ ఏడు అతివాద పార్టీలలోనూ, రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీలు కూడా ఉన్నాయి.

పాకిస్తాన్ విమానాలచే భారత సరిహద్దు అతిక్రమణ

అగర్తలా, మార్చి 31

పాకిస్తాన్ హెలికాప్టర్ విమాన మొకటి ఈ నెల 28 వ తేదీన భారత భూభాగంలోని త్రిపుర ఉత్తరప్రాంతంలోని ధర్మానగర్‌లోని హవ్‌లాంగ్ - చెరా ప్రాంతం సరిహద్దుపై అరుమైళ్లు దాటి వచ్చి ఎగిరినట్లు ఇప్పుడు కందిన సమ్మకమైన వార్తలబట్టి తెలుస్తూంది.

అధికారులనే ధృవపరచని యీ వార్తలనుబట్టి, ఆ హెలికాప్టర్ ఆప్రాంతంలో తెల్లవారు జామున సదిహేను నిముషాలుపాటు ఎగిరినట్లు తెలుస్తోంది.

అదేరోజు మధ్యాహ్నం పాకిస్తాన్ జకోబాబాద్ విమాన మొకటి ఇండియా సరిహద్దును దాటి త్రిపురాలోని దక్షిణ ప్రాంతంలోకి వచ్చినట్లు కూడా ఆ వార్త తెలియజేస్తోంది.

సరిహద్దులో పాక్ కాల్పులు

ఇద్దరు భారతీయుల మృతి

న్యూఢిల్లీ, మార్చి 31

నౌషేరాకు 11 మైళ్ళ దక్షిణాన యుద్ధవిరమణ రేఖవద్ద మార్చి 29 వ తేదీన పాకిస్తానీయులు కాల్పులు జరపడంవలన ఒక వ్యక్తి మరణించారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన మరోవ్యక్తి ఆ తరువాత మరణించాడు.

పొంచిపై పాకిస్తానీయులు కాల్పులు జరుపుతున్న ప్రాంతానికి ఒక భారతీయ గస్తీ దళం పంపించబడింది.

ఉత్తమ పంచాయితీ సమితిగా 'ములుగు'

వరంగల్, మార్చి 31

వరంగల్ జిల్లాలో ములుగు పంచాయితీ సమితి ఉత్తమ పంచాయతీగా 1963-64 సంవత్సరానికి ఎన్నికయ్యింది.

వ్యవసాయఉత్పత్తి, సమాజాభివృద్ధితదితర అభివృద్ధి కార్యక్రమాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించినందుకు, పదివేల రూపాయలు బహుమతి ఈ సమితికి లభించుతుంది.

చెరియాలబ్లాకులోని కూచిమెట్ల గ్రామానికి ఈజిల్లాలో ఉత్తమ పంచయతి బహుమతి లభించింది. ఈ పంచాయతికి 5 రూపాయల నగదుబహుమతిగా వస్తుంది.

విశేషంగా ముడిసరకులు, లఘుపరిశ్రమల విడిభాగాలు దిగుమతి: 1964-65 లో భారత ప్రభుత్వ దిగుమతి విధానం వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 31

వచ్చే ఆర్థిక సంవత్సరంలో ముడిసరకులు, లఘుపరిశ్రమల కవసరమైన విడిభాగాల దిగుమతి గణనీయంగా పెంచబడుతుందని కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, అంతర్జాతీయ వాణిజ్య, మంత్రిత్వశాఖల ప్రతినిధులు నేడిక్కడ భారతప్రభుత్వ దిగుమతి విధానాన్ని వివరిస్తూ ప్రకటించారు.

దిగుమతులలోటు భర్తీచేసుకోవడం, చల్లనూ మిత్రదేశాలనుంచి ప్రాజెక్టులకు కాకఇతర విషయాలపై జరిగే సహాయం వల్లనూ, దేశంలో ఇప్పుడున్న పారిశ్రామికోత్పత్తి శక్తి మరింత హెచ్చుగా వినియోగించుకో బడగలదని తత్ఫలితంగా మరింత హెచ్చుగా ఉత్పత్తి జరగగలదని ఈ ప్రతినిధులుఆశాభావం వెల్లడి చారు.

స్థిరవస్తు దిగుమతి వ్యాపారులు ఇప్పటి వరకు దిగుమతి చేస్తూన్న అల్ప ప్రాధాన్యగల కొన్ని వస్తువుల దిగుమతిపై కోత విధించబడినా, ఉదితంగా లభించే విదేశీహూరకద్రవ్య వనరులనుండి ఈ దిగుమతులకోసం వ్యయం చేయబడే మొత్తం సొమ్ము వర్తమాన ఆర్థిక సంవత్సరంలో జరిగిన వ్యయంతో సమానంగా ఉండగలదని ఈ ప్రతినిధులు పేర్కొన్నారు. అయితే ఈ మొత్తం ఎంత వుంటుందో చెప్పడానికి ఈ ప్రతినిధులు నిరాకరించారు. అలాగే స్థిరవస్తు దిగుమతిదారులు కొన్ని వస్తువులను హెచ్చుగా దిగుమతి చెసుకొనడం జరుగుతుందని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో వారు జరిపే మొత్తం దిగుమతుల విలువ వర్తమాన సంవత్సరంలో లాగా రు. 16 నుంచి 18 కోట్లవరకు ఉండగలదని. అందువల్ల దిగుమతివ్యాపారులకు ఏ విధంగానూ నష్టం వాటిల్లదని వారు వివరించారు.

అతి నాణ్యమైన జింకురేకులు, అల్లిక, కుట్టు పని యంత్రాలు, కొన్నిరకాల మోటారు వాహనాల విడిభాగాలు, వైద్య సంబంధంగావాడే సిల్కు, లేక కృత్రిమ సిల్కు వస్తువులు మొదలైనవాటి కోటాలలో కోత కోయబడుతుందని ఈ ప్రతినిధులు తెలియచేశారు. అలాగే ఉక్కు, బెల్టులు, పెన్సిలిన్, ఇంకా అలాంటి మందులు, ఔషధులు, హోమియోపతి మందులు, శస్త్ర చికిత్సలు, పేరింగులు వంటి మోటారు వాహనాల విడిభాగాలు మొదలైన వస్తువుల కోటాలు పెంచబడ్డాయని వారన్నారు.

వివిధ పరిశ్రమల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వినియోగదారులే కొన్ని రకాల వస్తువులను దిగుమతి చేసుకోడానికి అవకాశం కలిగించబడిందని, దిగుమతి లైసెన్సులకు దరఖాస్తులు వర్తమాన సంవత్సరంలోలాగా సాంవత్సరిక ప్రాతిపదికపైనే జరుగుతాయని ఈ ప్రతినిధులు పేర్కొన్నారు.

కుష్టునివారణ కార్యకర్తల సభ

రాజమండ్రి ఏప్రిల్ 1

ఈ సంవత్సరం జూన్‌మాసంలో ఆంధ్రప్రదేశ్ కుష్టునివారణ కార్యకర్తల సభ జరిపించాలని రాజమండ్రి గౌతమీ జీవకారుణ్య సంఘంవారు నిర్ణయించారు.

మహాసభ ప్రారంభోత్సవం చేసేటందుకు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి సుశీలా నయ్యరును, సభాధ్యక్షత వహించవలసిందిగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని ఆహ్వానించాలని నిర్ణయించారు.

10 వేల మంది వనితలు పనిచేస్తున్న ఫ్యాక్టరీ

మాస్కో, మార్చి 28

ఉక్రేయిన్‌లో నూతనాక్రమశోర్కోయంత్ర నిర్మాణపు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న మొత్తం 10,000 మంది వనితల్లో 2,500 మంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులుగా వుంటున్నారు. జీవిత మెషిన్ అవసరాలకు ఫ్యాక్టరీలకు అనుబంధంగా వున్న కళాశాలల్లో, సాంకేతిక పాఠశాలల్లో శిక్షణను పొందారు. ఫ్యాక్టరీ డిజైనర్లలో ముఖ్యురాలైన అస్పారిస్పెంకో సామ్యవాద శ్రమవీర బిరుదును పొందింది డిజైనర్ జరిగిన జరుపుకు గంటకు 3,000 పనపు మీటర్లమట్టిని త్రవ్వగల ఒక ఎక్స్‌కవేటర్‌ను డిజైనుచేసింది. క్లాలియా గుర్జియంకో అనే అసిస్టెంటు చీఫ్ మేటలర్జిస్టు రెండు సంవత్సరాల క్రితం ప్యారిస్‌కు వెళ్ళి అక్కడ ఉన్యాపాలిచ్చింది.

ఇన్నీస్‌పేట యువజనసంఘ వార్షికోత్సవం

రాజమండ్రి, మార్చి 29

రాజమండ్రి ఇన్నీస్‌పేట (నెం. 2) యువజనసంఘ వార్షికోత్సవం ఈరోజు ఉదయం శ్రీ అమరా వెంకటలక్ష్మీపతిగుప్త జండా ప్రతిష్ఠాపనతో ప్రారంభమైంది.

శ్రీ దేల అప్పారావు సభికులకు స్వాగతం చెప్పారు.

అనంతరం జరిగినసభకు శ్రీ ఏలూరి సీతారాం అధ్యక్షత వహించారు.

జిల్లా యువజనసంఘ కార్యదర్శి శ్రీ సత్యారావు చెల్లారావు సభను ప్రారంభిస్తూ పెరుగుతున్న ధరలకు, మునిసిపాలిటీ పెంచిన పన్నులకు వ్యతిరేకంగా యువజనసంఘం ఆందోళన చేయాలన్నారు.

తర్వాత శ్రీ జి ఎస్ బాలాజీదాసు, శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి గార్లు మాట్లాడారు.

అనంతరం శ్రీ కడింపల్లి సుబ్బారావు అధ్యక్షులుగానూ, శ్రీ గిద్దాన పాపారావు కార్యదర్శిగా 12 మందితో క్రొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. తర్వాత కొన్ని తీర్మానాలు నామోదించారు. (పి. వి.)

సుప్రీంకోర్టుచే నోటీసులు జారీ

యు. పి. తగాదా విషయమై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ఏప్రిల్ ఆరో తేదీన కోర్టుకు హాజరు కావలసిందిగా కోరుతూ సుప్రీంకోర్టు నేడు ఉత్తర ప్రదేశ్ శాసనసభకు, రాష్ట్రహైకోర్టుకు నోటీసులను జారీ చేసింది.

రాష్ట్రపతి అడిగిన దానిని గురించి చర్చించేందుకు ఒక తేదీని నిర్ణయిస్తాను.

ఈ నోటీసు భారతదేశంలోని శాసనసభ్యులందరికీ, హైకోర్టు లన్నింటికీ పంపింపబడింది.

రాజ్యసభకు, లోక్ సభకు, అటార్నీ జనరల్‌కుకూడా నోటీసులు పంపడానికి నిర్ణయించారు.

ఉత్తరప్రదేశ్ శాసనసభకు, అల్లాబాద్ హైకోర్టుకు సంబంధించిన అధికారాల విషయంలో వచ్చిన తగాదాను పరిష్కరించి ఎలా నిందిగా సుప్రీంకోర్టును రాష్ట్రపతి కోరారు.

శ్రీ సత్యనారాయణ గారికి పితృవియోగం

విజయవాడ, ఏప్రిల్ 1

శ్రీ కంతంపాటి సత్యనారాయణగారి తండ్రి శ్రీ విశ్వనాథంగారు నేటి మధ్యాహ్నం 11 గంటలకు గుణదలలో, శ్రీ సత్యనారాయణగారి ఇంటివద్ద మరణించారు.

శ్రీ విశ్వనాథంగారి వయస్సు 76 సంవత్సరాలు. వీరు చాలాకాలం తుని ఎస్టేట్‌దివాన్‌గా పనిచేశారు.

సాధన సమితి పంచమ కళోత్సవాలు

కావలి, మార్చి 18

కావలి సాధన సమితి యొక్క పంచమ కళోత్సవములు జూన్ 11, 12, 13, 14 తేదీలలో కావలిలో జరుపబడుతాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లా హిత నాటక సంస్థలు పాల్గొనవచ్చును. పూర్తి వివరములకు కార్యదర్శి, సాధన సమితి, కావలి, నెల్లూరు జిల్లా.

తిరుపతిలో నాటకపోటీలు

తిరుపతి శ్రీ వీరభద్ర నాట్యమండలివారు మేనెల కడపటివారంలో నాటిక, నాటక, ఏకపాత్రాభినయం జరిపించాలని తీర్మానించారు. కళాకారులకు వారి ప్రదర్శనలోజన ఉచిత లోజన గృహవసతులు కల్పిస్తున్నారు. దరఖాస్తు పత్రాలు నియమావళి 15 న. పై. జతదరవి శ్రీ కె. మునిరెడ్డి అధ్యక్షులు, బాలాజీభవన్, తిరుపతి అని వ్రాసి పొందవచ్చును.

ఏలూరులో నాటక కళ శిక్షణ తరగతులు

ఏలూరు, మార్చి 24

శ్రీరామప్రసాద్ నాట్యకళా విద్యాపీఠం స్థాపనోత్సవం ఉగాది పండుగనాడు శ్రీ పి. శ్రీరామమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ అల్లేపల్లి సూర్యనారాయణగారు సభను ప్రారంభించారు.

సభలో శ్రీయుతులు మజ్జి రామారావు, పుష్పాల సోమరాజు, పుష్పాల సూర్యనారాయణ సూరలపాటి శ్రీహరిరావు గంటా కనకరావు, కవులూరి వెంకటేశ్వరరావు, కందుకూరి తిరం జీవిరావు, నిడుముక్కల చుబ్బారావు ప్రభృతులు ఉపన్యసించారు.

యువకళాకారులకు అనుభవజ్ఞులతో నాటక కళలో తర్ఫీదుయిచ్చుటకు తరగతులను నడుపుటకు నిర్ణయించారు. (వి వి)

పడమర విప్పర్రు గ్రామ యువజనసంఘ ఉత్సవాలు

విప్పర్రు, మార్చి 30

తాడేపల్లిగూడెం తాలూకా, పెంటపాడు బ్లాకు పడమర విప్పర్రు గ్రామ నేతాజీ యువజన కరక సంఘ ఉత్సవాలు మార్చి 27, 28, 29 తేదీలలో జరిగినవి.

27 వ ఉదయం శ్రీ పసల సూర్యనారాయణ (పెంటపాడు సమితి యువజన సంఘ అధ్యక్షుడు) జెండా ప్రతిష్ఠ చేశారు.

పెంటపాడు బ్లాకు వి. డి. ఓ. శ్రీనివ ప్రారంభోత్సవం చేశారు.

27, 28 29 తారీఖులలో రెండు పూటలు ఆటల పోటీలు చెరుగుడు, బ్యాటు మెంటను ఈత, పరుగు, దదరంగం, కారమ్సు వగైరా జరుపబడినవి, ఆటవికి వ్యవసాయక పద్ధతులను గురించి, ఆరోగ్యం గురించి వ్యవసాయ అభివృద్ధిని గురించివిహాడా క్లాసులు జరుపబడినవి.

శ్రీ చింతలపాటి శ్రీరామచంద్రర వరప్రసాద మూర్

ప్రభుత్వోద్యోగుల స్థిర, చరాస్తుల వివరాలు

ఎప్పటి కప్పుడు ప్రభుత్వానికి తెలియజేయాలని సంతానం కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ప్రభుత్వోద్యోగులంతా, తమస్థిర చరాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ ఉండేలా నిబంధించాలని, అవినీతి చర్యల నివారణంకోసం ఏర్పడిన సంతానం కమిటీప్రభుత్వానికి సిఫార్సుచేసింది.

ఉద్యోగులు ధరించే దుస్తులు, వారుకొనే పాత్ర సామాగ్రి, చదువుకునే గ్రంథాలు మొదలయిన వాటిని మినహాయించిన, తమ కుటుంబ సభ్యులపైవుండే నగదుట్టు గురించిన సమాచారం తప్పక ప్రభుత్వానికి తెలియజేయాలని యీ కమిటీ సూచించింది.

ప్రస్తుతం, ప్రభుత్వోద్యోగులు తమస్థిరాస్తికి సంబంధించిన సమాచారాన్ని మాత్రమే సాధారణ ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు.

లంచగొండితనం, అవినీతి చర్యలకు పాల్పడిన ఉద్యోగులను విచారించేబందుకు కోర్టులకు అధికారం కల్పించేబందుకు వీలుగా రాజ్యాంగంలోని 311 వ నిబంధన సవరించాలనీ, ప్రభుత్వోద్యోగాలనుండి రిటైర్ అయిన వారు ప్రయివేటు సంస్థలలో ఉద్యోగాలు చేయడాన్ని నిషేధించాలనీ గూడా కమిటీ సూచించింది

అయితే, యీలాంటి విషయాలలో దేశ పౌరులకులైన కేంద్ర, రాష్ట్రాల మంత్రులే కూర్గదర్శకులుగా వ్యవహరించాలని కమిటీ చెప్పింది.

మంత్రుల ప్రవర్తనా నిబంధనావళి

అస్తుల సంపాదన, బహుమతులను పుచ్చుకోవడం, తమ ఆదాయ వ్యయాలను వెల్లడించడం మొదలైన విషయాలలో మంత్రుల కొక ప్రవర్తనా నిబంధనావళి వుండాలనీ, యీ నిబంధనావళిని పార్లమెంటు, రాష్ట్ర శాసన సభలచేత ఆమోదింపజేసి, దానిని సక్రమంగా అమలు జరిగేలా చూచే బాధ్యత, ప్రధానికీ, ముఖ్యమంత్రులకు, అప్పగించాలని కమిటీ సిఫార్సు చేసింది.

మంత్రులపై అవినీతికరమైన దుర్వ్యవహారాలను గురించి వచ్చే ఆరోపణలను విచారించేందుకు, రాష్ట్రపతి ఒక కేంద్ర స్థాయి కమిటీని నియమించాలనీ, నలుగురు పార్లమెంటు సభ్యులు కలిసి చేసిన ఫిర్యాదు దేనిపైనా యీ కమిటీ పరిశీలించాలనీ యీ కమిటీ నివేదిక ప్రతిపాదించింది.

మంత్రులపైన, ఉన్నత పదవులలోవున్న వారిపైన బాధ్యతారహితంగా ఆరోపణలుచేసే పత్రికలపైన గట్టిదర్యాప్తు తీసుకోవాలనీ, తాముచేసేఆరోపణలను రుజువు పరచుకోనే బాధ్యత ఆ పత్రికలవారిపైనే వుండేలా క్రిమినల్ చట్టాన్ని సవరించాలని చెప్పబడింది.

వ్యాపారసంస్థలు తరపున శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, వాటి పనులను చేయించడంకోసం మంత్రులవద్దకు వెళ్ళేపద్ధతిని పూర్తిగా నిషేధించాలనీ, అలాంటి సభ్యులు ఆయా సంస్థల ఉద్యోగులైతే, వారే ఆ విషయాన్ని బహిరంగంగా ప్రకటించుకోవాలని కమిటీ సూచించింది.

వ్యాపార వాణిజ్యసంస్థలు రాజకీయపార్టీలకు, రాజకీయ కార్యకలాపాలకూ విరాళాలిచ్చే పద్ధతికి స్వస్తి చెప్పించాలనీ, తమకు తప్పిన విరాళాలను గురించిన సరైన లెక్కలు చూపలేని పార్టీలను ఎన్నికల కమిషన్ గుర్తించరాదని కమిటీ సూచించింది.

రక్షణ సర్వీసుల్లో అవినీతి సమస్యల దర్యాప్తుకు వేరే ఒక దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది.

న్యాయశాఖ వ్యవహారాలపై కేంద్రస్థాయి తోనూ రాష్ట్రాల స్థాయిలోనూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాష్ట్ర హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు అవినీతి నిరోధక సంస్థలను యేర్పాటు చేయాలని యీ నివేదిక కోరింది.

విశ్వవిద్యాలయాలలో అవినీతి మొదలైన విషయాలను దర్యాప్తు చేసేబందుకు గ్రాంట్స్ కమిషన్, అంతర్విశ్వ విద్యాలయబోర్డు ఒక దర్యాప్తు సంస్థను యేర్పాటు చేయవచ్చని కమిటీ సూచించింది.

శ్రీ లచ్చయ్య మృతి

రాజమండ్రి మార్చి 29

రాజమండ్రి తాలూకా రామవాపురం గ్రామ మునసబు 80 సంవత్సరాల వయోవృద్ధుడు, జాతీయవాది, ఉదారుడు శ్రీ కోట్ల లచ్చయ్యగారు ఈనెల 25 వ తేదీన మరణించారు.

వీరు సీతానగరం ఆశ్రమస్థాపకులు, స్వర్గీయ బ్రహ్మాత్మయ్యల సుబ్రహ్మణ్యంగారికి కుడి భుజంగా పనిచేయడమేకాక, సీతానగరం ఆశ్రమానికి 1924 లో 8 యకరాల సుక్షేత్రమైన భూమిని దానంచేశారు.

బ్రిటిష్ రోజులలో ఒక గ్రామ మునసబుగా వుంటూ కూడా ధైర్యంగా బహిరంగంగా జాతీయోద్యమానికి సహాయం చేసిన ధైర్యశాలి. వీరికి నలుగురు కుమారులు, నలుగురు కూతుళ్లు కలరు. (ని వి)

"గ్రామ లక్ష్మి" శిక్షణ శిబిరం

రేపల్లె, ఏప్రిల్ 1

రేపల్లె బ్లాకు పంచాయితీ సమితి ఆధ్వర్యాన "గ్రామ లక్ష్మి" శిక్షణా శిబిరం మార్చి 30 వ తేదీవరకు నిర్వహింపబడింది. సమితి అధ్యక్షులు శ్రీ ఉన్నవ చింపయ్యశిక్షితులైన మహిళలకు యోగ్యతా పత్రాలిచ్చారు

కుటుంబ నియమిత శిక్షణ కేంద్రం

రేపల్లె బ్లాక్ సమితి అధ్యక్షులు మార్చి 29వ తేదీన పెసర్లంక గ్రామంలో ఒక కుటుంబ నియమిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.

విజయవాడ మున్సిపాల్టీ స్వర్ణోత్సవాలు

ఆర్థికసంఘ నియామకం

విజయవాడ, మార్చి 31

విజయవాడ మున్సిపాలిటీ స్వర్ణోత్సవాలకు 25 మందితో ఒక ఆర్థిక సంఘం నియమించారు. అందులో పెరీఫెరల్సెన్ అహమ్మద్ (కన్వీనరు), శ్రీయుతులు కె యల్. యన్. ప్రసాద్, వల్లూరు కేశ్వరరావు, చింతాసర్వారావు, అడుసుమిల్లి రామచంద్రరావు (మున్సిపల్ కౌన్సిలరు) పి. జి బెనర్జీ, కాట్రగడ్డ శ్రీనివాసరావు, వచ్చిపులుసు వెంకట సుబ్బారావు, బి. వి. రాఘవరావు, ఎ. ఎస్. రామారావు, ప్రభృతులు వున్నారు.

భారత సోవియట్ వైజ్ఞానిక సహకారం

సోవియట్ విజ్ఞాన శాస్త్రజ్ఞుని ప్రశంస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

జపాను వైజ్ఞానిక సమితి ఆహ్వానంపై ఆదేశానికి వెడుతున్న సోవియట్ విజ్ఞాన శాస్త్రజ్ఞుల ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్న కెల్డిష్, జపానుకు పోతూ దారిలో ఢిల్లీలో మార్చి 16 నుండి 18 వరకు ఆగారు. ఆ సందర్భంలో జరిగిన గోష్ఠిలో ఆయన ఈ క్రింది విషయాలను తెల్పారు.

"వైజ్ఞానిక అభివృద్ధికోసం ప్రణాళికలను చేసుకోవడం యీ నాడు అత్యధిక ప్రాధాన్యతను వహిస్తోంది. ఈ సమస్యపట్ల అచ్చితమైన దృక్పథాన్ని అవలంబించడం అవసరం.

సోవియట్ యూనియన్‌లో ప్లానింగు, వైజ్ఞానిక పరిశోధన, సోవియట్ సమాజపు ఆర్థిక రాజకీయ అభివృద్ధితోను కమ్యూనిస్టు నిర్మాణ పథకంతోను సన్నిహిత సంబంధం కలిగి వుంటాయి. రెండున్నర సంవత్సరాల క్రింద జరిగిన సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22వ మహాసభలో ఆమోదింపబడినకార్యక్రమంలో ఇది పూర్తిగా ప్రతిబింబింపబడివుందిఅందులో ఆశ్చర్యపడవలసినదేమీ లేదు ఎందుచేతనంటే మానవ జాతి చరిత్రలో శాస్త్రీయ సిద్ధాంతాల ప్రాతిపదికపై నిర్మింపబడి, వాటి ననుసరించే అభివృద్ధి అవుతున్న మొట్టమొదటి సమాజం సోవియట్ సమాజమే. అందుచేతనే సోవియట్ యూనియన్‌లో విజ్ఞానశాస్త్రానికి, వైజ్ఞానిక పరిశోధనలకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వబడుతోంది" అన్నాడు

రోదసీ పరిశోధనలలో సోవియట్ విజయాలు ప్రణాళికాబద్ధమైన వైజ్ఞానిక అభివృద్ధి మూలంగానే సాధ్యమైనాయని కెల్డిష్ అన్నారు. ఆయనిలా చెప్పారు: "సోవియట్ వైజ్ఞానిక, సాంకేతిక విజయాలను యావత్ ప్రపంచమూ ప్రశంసించింది. రోదసీ పరిశోధనలో సోవియట్ వ్రజలు సాధించిన విజయాలలో అవి పూర్తిగా ప్రతిబింబించాయి.

సూతన ప్లానింగు పద్ధతుల అభివృద్ధిలో సోవియట్ విజ్ఞాన శాస్త్రజ్ఞులకు సాధ్యమైనంత సహాయము, చొరవ ఇవ్వబడుతున్నాయి అని ఆయన అన్నారు. మొట్టమొదటి అణు విద్యుదుత్పత్తి కేంద్రం సోవియట్ యూనియన్‌లో నెలకొల్పబడిందని దానివల్ల సోవియట్ రసాయన శాస్త్రజ్ఞులు, భౌతిక శాస్త్రజ్ఞులు, జీవ శాస్త్రజ్ఞులు, ఇంకా ఇతర వైజ్ఞానికశాఖలలోని నిపుణులు గొప్ప విజయాలను పొందినగ్గారని ఆయన ఉద్ఘాటించారు.

పెంపొందుతున్న భారత - సోవియట్ వైజ్ఞానిక, సాంకేతిక సహకారాన్ని గురించీ, ఆ రెండు దేశాలమధ్య జరుగుతున్న సందేశు, విజ్ఞాన శాస్త్రజ్ఞుల పరస్పర మార్పిడిని గురించీ ప్రస్తావిస్తూ అవి ఆ రెండు దేశాల మధ్యనున్న స్నేహ సంబంధాలను మరింత బలపరుస్తాయని చెప్పారు. 'భారత దేశాన్ని సందర్శించడం నాకిదే మొదటిసారి అయినప్పటికీ, నేనిప్పుడిక్కడ వుండేది చాలా కొద్ది కాలమే అయినప్పటికీ, ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రాన్ని గురించి, దానికి ప్రాతినిధ్యం వహించే ప్రఖ్యాత శాస్త్రజ్ఞులను గురించి నాకు తక్కువ ఏమీ తెలియదు' అన్నారాయన.

భారత శాస్త్రజ్ఞులకు ప్రశంస

ప్రముఖ భారత విజ్ఞానశాస్త్రజ్ఞులైన సర్. సి. వి. రామన్, ప్రొఫెసర్ పి సి మహలనోబిస్‌గారలు, సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు విదేశశాఖలో సభ్యులని ఆయన నొక్కి వక్కాణించారు. మాస్కోలో అంతర్జాతీయ సమావేశాలలో తాను వారిని చాలాసార్లు కలుసుకున్నానని కూడా చెప్పారు. ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్‌ను, ప్రఖ్యాత భారత భౌతిక శాస్త్రజ్ఞుడు డా. హోమిభాభాను, భారత వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధన కౌన్సిల్ డైరెక్టరు జనరల్ డా. ఎస్. హు స్సేన్ జహీర్‌లను కలుసుకున్న విషయాన్నికూడా ఆయన జ్ఞాపకం చేశారు.

ఇప్పుడు తనతో వచ్చిన సోవియట్ ప్రతినిధివర్గ సభ్యులలో చాలమంది ఏదో ఒక సందర్భంలో భారతదేశాన్ని యిదివరకు సందర్శించినవారేనన్నారుకాబట్టి, ఇటీవలఢిల్లీలో ప్రాచ్య పరిశోధకుల మహాసభలోను, జయపూర్‌లో ప్రగ్వాష్ మహాసభలోను జరిగిన ఎనిని ఆయన ఎంతో ప్రశంసించారు ఆ రెండు అంతర్జాతీయ సమావేశాలకు సోవియట్ విజ్ఞాన శాస్త్రజ్ఞులు హాజరయారు. విజ్ఞాన శాస్త్రం అంతర్జాతీయమైనది. దానికి జాతీయ హద్దులు లేవు అని భావించడం వల్లనే వారు వచ్చారు అని ఆయన అన్నారు.

ఇంటర్వ్యూను ముగిస్తూ కెల్డిష్ శక్తి వంతమైన పరిశ్రమలను నెలకొల్పు కోవడంలోను, ప్రజల క్షేమాన్ని అభివృద్ధి చేయడంలోను భారత ప్రజలకు, విజ్ఞాన శాస్త్రజ్ఞులకు విజయం చేకూరుగాక అని ఆకాంక్షించారు.

నిరాయుధీకరణకై యువజనుల కృషి

ఫ్లారెన్స్ మహాసభ సాధించిన ఫలితాలపై సోవియట్ ప్రతినిధివర్గ నాయకుని వివరణ

మాస్కో, ఏప్రిల్ 1

ఇటలీ దేశానికి చెందిన ఫ్లారెన్సు నగరంలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ యువజన విద్యార్థి మహాసభ చేసిన తీర్మానాలను గురించి, సోవియట్ యువజన సంఘాల కమిటీ అధ్యక్షుడు శ్రీ పి రెష్టెట్నోవ్ మాస్కోలో ఇటీవల పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ క్రింది విషయాలు తెలియ జేశారు.

ఇటీవల సంవత్సరాలలో జరిగిన సమావేశాలలో కల్లా ఫ్లారెన్సు సమావేశమే యువజనులకు, విద్యార్థులకు ఎక్కువ ప్రాతినిధ్యం వహించిన సమావేశం, దానిలో 62 దేశాల నుండి, 130 విద్యార్థి, యువజన సంఘాల తరపున 185 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని జాతీయ స్వాతంత్ర్య పోరాటాలకు ప్రాతినిధ్యం వహించిన ఆ ప్రతినిధులు ఆ మహాసభ జరిగే విధానంపైన, దాని నిర్ణయాలపైన తమ ప్రభావాన్ని ఎంతో ఎక్కువగా చూపారు.

పారెన్సు మహాసభ, శాంతికోసం, నిరాయుధీకరణకోసం, జాతీయ స్వాతంత్ర్యంకోసం జరిగే పోరాటపు వివిధ రీతులను గురించి చర్చించింది మహాసభ విషయానుక్రమణికలోని ముఖ్య విషయాలపై, జపాను, సోవియట్ యూనియన్, అమెరికా, ఘనా, ఇండోనీషియా, అల్జీరియా, వెనిజులా, పోలెండ్, బ్రిటన్ దేశాలప్రతినిధులు విస్తృతసమావేశాలలో ప్రసంగించారు. అభిప్రాయ భేదాలున్నప్పటికీ, ఎస్తుత కాలపు ప్రధాన సమస్యలను మదింపు వేయడంలో ఐక్య నిర్ణయాలకే వచ్చారు. ఇవి చాలా గొప్ప విజయం. ఫ్లారెన్సు మహాసభయొక్క ఫలితాలతో కల్లా అత్యంత ముఖ్యమైనవి ఏమిటంటే, అందులో పాల్గొన్న వారందరూ, నిరాయుధీకరణకూ, శాంతి పోరాటానికీ, బలప్రయోగానికి వ్యతిరేకంగా జరిగే జాతీయవిమోచన పోరాటానికివున్న సన్నిహిత సంబంధాన్నిగురించిఏకగ్రీవంగా ఉద్ఘాటించారు

సామ్రాజ్యవాద వ్యతిరేకత

ఆ మహాసభ మంచి చురుకైన సామ్రాజ్యవాద వ్యతిరేక వాతావరణంలో జరిగింది. మహాసభ తాలూకు కమిషన్లు సామ్రాజ్యవాదానికి వ్రభుత్వంగా పోరాటం సాగిస్తున్న కూబా, ఎనాహ, వెనిజులా, దక్షిణవియత్నాం, పైప్రస్ తదితర దేశాల యువకులను బలపరుస్తూ తీర్మానాలు చేశాయి. అణుపరీక్షలను నిషేధిస్తూ మాస్కోలో జరిగిన ఒడంబడికను శాంతికర్తల విజయంగా లెక్కవేస్తూ, ఆ మహాసభ ఉత్తర అట్లాంటిక్ సంధిసంస్థ నెలకొల్పుతున్న సమిష్టి అణుఆయుధ బలగానికి వ్యతిరేకంగాను ఉత్తర అట్లాంటిక్ సంధి రాజ్యాలకు, వార్సా ఒడంబడిక రాజ్యాలకు మధ్య సంధి జరగాలని కోరుతూ ప్రకటించింది.

నిధాయుధీకరణ కోసం, శాంతికోసం, జాతీయ స్వాతంత్ర్యంకోసం పోరాటం సాగించే యువకులందరిమధ్య, సన్నిహిత సహకారం నెలకొల్పడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చేయబడిన సిఫారసులను మహాసభ ఆమోదించింది.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు, ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, అల్జీరియా, సింహళం, క్యూబా, తదితర దేశాల యువజన సంఘాలు, జాతీయ విమోచనపోరాటాన్ని గురించి ఈ సంవత్సరం ఒకబ్రహ్మాండమైన అంతర్జాతీయ యువజన మహాసభను జరపాలని సూచించాయి సోవియట్ ప్రతినిధి వర్గం ఆ సూచనను బలపరుస్తూ, సోవియట్ విద్యార్థి, యువజన సంఘాలు ఆ మహాసభలో పాల్గొనేవారికి ఆతిథ్యమివ్వడానికి సంసిద్ధులై ఉన్నాయని ప్రకటించింది. ఆ మహాసభను శాంతికోసం, ఐక్యతకోసం జరిగే ప్రపంచ యువజన విద్యార్థి మహాసభ అనిపిలవాలని, దానిని యీ సంవత్సరం ఆగస్టు - సెప్టెంబరు నెలలలో మాస్కోలో జరపాలని సూచించింది. ఆ సూచనకు మహాసభ అంగీకరించింది. ఫ్లారెన్సు మహాసభ సమయంలోనే మాస్కోలో జరుగనున్న సభను బలపర్చబలసిందిగాప్రపంచ యువజనులకు పిలుపునిస్తూ 40 దేశాలనుండి 57 విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు

జూట్ కార్మికుల పోరాటం బలపరచండి

శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రకటన

హైద్రాబాద్, ఏప్రిల్ 1

గుంటూరు ఏలూరు 5 వారాలుగా సమ్మె జేస్తున్న జూట్ కార్మికుల కోర్కెలను ఆమోదించమని కోరుతూ, మేనేజిమెంట్లను ప్రభుత్వానికి టెలిగ్రాములు పంపమని కోరుతూ ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి నేడొక ప్రకటన చేశారు. వారా ప్రకటనలో ఇలా అన్నారు.

గుంటూరు, ఏలూరు, జూట్‌మిల్లులలో పని చేస్తున్న మూడు వేలమంది కార్మికులు, గత ఐదువారాలుగా, వేజ్‌బోర్డు నిర్ణయాలను అమలు పరచాలని కోరుతూ సమ్మె జేస్తున్నారు. వేజ్‌బోర్డు నిర్ణయాలను మేనేజిమెంటుచే అమలు జరిపించటంలో ప్రభుత్వం ఉపేక్షవిధానాన్ని అవలంబించింది చివరకు ఈ విషయాన్ని పారిశ్రామికట్రిబ్యునల్‌కు పంపడానికి ప్రభుత్వ నిర్ణయించింది - వేజ్‌బోర్డు నిర్ణయాలను అమలు జరగకుండా, పాడుచేసి, భగ్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కోడ్పడుతున్నది.

తమ న్యాయమైన కోర్కెల సాధనకు ఎంప్లాయిస్ అసోసియేషన్, ఏ డబ్ల్యు డి, హైవేస్ పనివారు పోరాటానికి సన్నద్ధ మవుతున్నారు.

తమ న్యాయమైన కోర్కెల సాధనకు ఆందోళనచేస్తున్న పోరాటం, జూట్‌కార్మికులను బలపరుస్తూ సోదర కార్మికులంతా సభలు, తీర్మానాల ద్వారా తమ సంఘీభావాన్ని వ్యక్తం చేయవలసిందిగానూ, కార్మికుల న్యాయమైన కోర్కెలను ఆమోదించమని కోరుతూ ఆయా మేనేజిమెంట్లకు, రాష్ట్ర కార్మిక మంత్రికి టెలిగ్రాములు పంపవలసిందిగానూ కోరుతున్నాను.

సరిహద్దులో కాందిశీకుల పయాణానికి రక్షణ

కలకత్తా, మార్చి 31

బారిసాల్ ఎక్స్‌ప్రెస్‌లో వందలకొలదీ కాందిశీకులతో ఉన్న ఒక పెట్టెను పాకిస్తాన్ సరిహద్దులోపల ఉన్న బెనాపోల్‌వద్ద నేర్పు విదిచి పెట్టినట్లు పార్లమెంటు సభ్యులు పశ్చిమబెంగాల్ పౌరహక్కుల కమిటీ అధ్యక్షులు శ్రీ ఎన్ పి. చటర్జీ, శాసనసభ్యులు శ్రీ అపూర్‌బలాల్ ముజుందార్‌గార్లు వెల్లడించారు.

ప్రధానికి పంపించిన తంతివార్తలో యీ సంఘటన తెలిసి తాము విభ్రాంతుల మయ్యామనీ, అనేకమంది యువతులను బలవంతంగా బందీనుండి దింపివేశారనీ తెలియజేశారు.

పెట్రోల్. టోయరా, హరదాస్‌పూరి ప్రాంతాలలో పర్యటించిన తరువాత బాన్‌గాన్ సరిహద్దునుండి యీ తంతి పంపినారు. కొద్ది మంది మాత్రమే కాందిశీకులు పెట్రోల్ చేరుకోగలుగుతున్నారని ఆ తంతిలో తెలియజేశారు.

టోయరా సరిహద్దులోని అవుట్ పోస్టును బలపర్చాలనీ, కాందిశీకులు క్షేమంగా రావటానికి హామీ ఉండాలని కూడా కోరారు.

ఈ తంతి కాపీలను కేంద్ర మంత్రి శ్రీ శాస్త్రికి, హోం శాఖ మంత్రి శ్రీ నందాకు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సేన్‌కుకూడా పంపించారు.

పశ్చిమ ప్రాంతీయ విద్యుత్ బోర్డు

న్యూఢిల్లీ, మార్చి 31

తమ ప్రాంతంలో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసి, పంపిణీచేసేందుకు పశ్చిమ ప్రాంతీయ విద్యుత్ బోర్డును నెలకొల్పుకోవడానికి గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఆమోదించాయి

మన దేశంలో యిలాంటి విద్యుత్ బోర్డులు ఏర్పడటంలో ఇవి అయిదోబోర్డు. తతిమ్మా బోర్డులయినవి

దక్షిణబోర్డు మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళ.

ఉత్తరబోర్డు: జమ్మూ-కాశ్మీరు, హిమాచల ప్రదేశ్, పంజాబ్, ఢిల్లీ, రాజస్థాను, ఉత్తర ప్రదేశ్.

తూర్పుబోర్డు: పశ్చిమబెంగాల్ బీహార్, ఒరిస్సా

ఈశాన్యబోర్డు అస్సాం, మణిపూర్, త్రిపుర, నేఫా

యన్. జి. ఓ ప్రతినిధుల రిక్విజిషన్ నోటీసు

జాయింటు స్టాఫ్ కౌన్సిలు సమావేశంకోసం

హైద్రాబాద్, ఏప్రిల్ 1

యన్. జి. ఓ. లు, 4 వ తరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రతినిధులు జాయింటు స్టాఫ్ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయమని ప్రభుత్వ కార్యదరికి రిక్విజిషన్ నోటీసులు పంపారు. అధిక ధరలు, కరువుభత్యం. వేతనాల వ్యవస్థలో వున్న వైరుధ్యాలను గురించి చర్చించాలని వారా నోటీసులో కోరారు.

తాత్కాలికంగా కరువుభత్యం రూ. 10 లు పెంచాలనీ, పే కమిషన్ను నియమించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మార్చి 20 వ తేదీన రాష్ట్ర వ్యాపితంగా నిరసన దినోత్సవాన్ని జరిపారు.

నల్లదు సభ్యులకు తక్కువ లేకుండా నోటీసు యిస్తే అధ్యక్షులు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి.

ఈ నోటీసు ప్రకారం ఏప్రిల్ 10 వ తేదీలోగా సమావేశం ఏర్పాటు చేయాలి.

కజక్‌స్తాన్‌లో సోవియట్ - భారత స్నేహ వారం

ఆల్మా-అటా, మార్చి 21

కజక్ ఉపాధ్యాయ శిక్షణా సంస్థలో జరిగిన సోవియట్-భారత స్నేహసభలో మాట్లాడుతూ, డాక్టర్ ఇషింబాయ్ కరకులోవ్ యిలాఅన్నాడు: "ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో భారతదేశం సాధించిన విజయాలు నిజంగా మనమైనవి. ఉదాహరణకు. సమాజంలో స్త్రీల ప్రతిపత్తిలో వచ్చిన మార్పు యీ విషయాన్నే వ్యక్తం చేస్తుంది. విద్యార్థులు, ఉద్యోగులలో స్త్రీసంఖ్య యే సంవత్సరాని కా సంవత్సరం పెరుగుతున్నది. ఆత్యుదయకర భావాలు గల శ్రీ సంఘాలు అనేకం నెలకొల్పబడుతున్నాయి.

ఇషింబాయ్ కరకులోవ్ "భారత మిత్రులను కలుసుకొన్నప్పుడు" అన్న గ్రంథంలో తాను భారత దేశంలో జరిపిన రెండు పర్యటనలను గురించి వివరించారు.

గుల్బరాష్ బైతుగయేవా మాట్లాడుతూ, "భారతదేశ ప్రతినిధులకు కజకస్తాన్ లో యెల్లప్పుడూ స్వాగతం యివ్వబడుతుంది, అన్నారు. ఈమె రచ్యన్‌భాష అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

ఒక సంయుక్త ప్రకటన చేశారు.

విలేకరులడిగిన ప్రశ్నలకు జవాబు చెబుతూ రెషెతోవ్, మాస్కోలో జరుగనున్న మహాసభకు దాదాపు వెయ్యిమంది ప్రతినిధులు వస్తారని ఆశించబడుతోందనీ. ఆ సభ 10 రోజులు జరుగుతుందని అన్నారు, యువజనుల అనేక అనేక విషయాలను గురించి,—ఆటలు, సాంస్కృతిక విషయాలతోసహా—చర్చలు జరపడానికి క్లబ్‌లు ఏర్పాటు చేయబడతాయి, అతరువాత అతిదులంతా సోవియట్ యూనియన్‌లోని వివిధ పట్టణాలను రిపబ్లిక్కులను సందర్శిందడానికి బయలుదేరుతారు.

మాస్కో మహాసభ ఎలా వుండాలి? దాని కార్యక్రమ వివరాలు ఏమిటి అనే విషయాన్ని అంతర్జాతీయ సన్నాహక సంఘం తరువాత నిర్ణయిస్తుంది జాతీయ విమోచన పోరాటాన్ని బలపర్చే అన్ని ప్రపంచ విద్యార్థి యువజన సంఘాలను యీ అంతర్జాతీయ సన్నాహక సంఘంలో పాల్గొన వలసినదిగా ఆహ్వానించాము అని ఆయన ఉద్ఘాటించారు.

కాలికట్ మునిసిపల్ కార్పొరేషన్‌మంది బడ్జెట్టుపై చర్చ జరుగుతున్న సందర్భంలో, 11 మంది కాంగ్రెసుసభ్యులు నిష్క్రమించారు.

జెనీవా వాణిజ్య సభకు కృశ్చేవ్ సందేశం

మాస్కో, మార్చి 28

ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన జరిగిన వాణిజ్య ప్రపంచ అభివృద్ధి మహాసభలోపాల్గొన్నవారికి నికితా కృశ్చేవ్ ఒక అభినందన సందేశాన్ని పంపించారు.

(ఈవార్త క్లుప్తంగా ఇదివరకు ఇచ్చాము. —సం)

ఆ సందేశంలో యిలా ఉన్నది సమానత్వంపరస్పర ప్రయోజనాలతోకూడినవాణిజ్యం విభిన్న సాంఘికవ్యవస్థలతోకూడిన రాజ్యాల శాంతియుత సహజీవనానికి ఒకదక్కని ప్రాతిపదిక కాగలదని అంతర్జాతీయ ఉద్రిక్తత సడలింపుకూ ప్రపంచమంతటా శాంతివాతావరణాన్ని కల్పించగలదనీ మేము గట్టిగా నమ్ముతున్నాము.

"సర్వసత్తాధికారంపట్ల గౌరవం, ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న దేశాల ముఖ్యావసరాలను దృష్టిలో పుంచుకోవటం అన్ని ప్రాతిపదికమీద కొనసాగే వాణిజ్య, ఆర్థిక సహకారాలు, ఆ దేశాలు తమ ఆర్థిక రంగం మీద, విదేశీ వాణిజ్యం మీదా పదిన వలస పెత్తందారీ పోలన దుష్పరిణామాలను అంతమొందించుకోటానికి, స్వతంత్రమయిన జాతీయ తొలిక రంగాన్ని రూపొందించుకోటానికి, దోహదం చేయగలవు" అని శ్రీ కృశ్చేవ్ తమ సందేశంలో తెలియజేశారు.

ప్రస్తుతం అంతర్జాతీయ వాణిజ్యరంగంలో వున్న అనారోగ్యకర పరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ, కృశ్చేవ్ ఇలా వ్రాశారు. "పశ్చిమపైపరోలో కూడివున్న ప్రస్తుత అంతర్జాతీయ క్రమవిభజనా, అభివృద్ధిచెందిన దేశాల్లో ఉత్పత్తి అయిన వస్తువుల ధరలకూ, ఆ దేశాలు దిగుమతి చేసుకొనే వస్తువులకూ మధ్య వుండే తేడా నానాటికీ పెరిగిపోతూ వుండటమూ, దీని ఫలితంగా యిప్పుడిప్పుడే అభివృద్ధిచెందుతున్న దేశాల వనరులు సన్నగిల్లుతుండటమూ ఇరవన్నీ సామ్రాజ్యవాద దోపిడీ విధానం ఫలితాలు. వివక్షతలూ, కృత్రిమపు అవరోధాలు అంతర్జాతీయ వాణిజ్యం పెంపొందకుండా అటకాయిస్తాయి. రాజకీయ వాతావరణాన్ని విషపూరితం చేస్తాయి.

"సోవియట్ దేశానికి సంబంధించినంత వరకూ అది సమానత్వం, పరస్పర లాభం ప్రాతిపదికమీద ప్రపంచంలోని అన్ని దేశాలతో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను పెంపొందజేసుకొనే విధానాన్ని నిరంతరం అనుసరిస్తుంది

మహాసభలో పాల్గొంటున్న వారికి ఆజిజ్యాన్ని సవ్యమైన స్థితికి తేవటానికీ, కృత్రిమమైన అవరోధాలు, వివక్షతలను అంతమొందించటానికీ, అంతర్జాతీయ క్రమ విభజనలో అన్ని దేశాలకూ అర్హమైన స్థానాన్ని చేకూర్చడానికీ, అంతర్జాతీయ వాణిజ్యాన్ని, ఆర్థిక సహకారాన్ని అభివృద్ధి చేయటానికీ, తోడ్పడే అవరణ యోగ్యమైన దర్యలను రూపొందించటానికీ, మహాసభ తీర్మానాలు అత్యంత వేగంగా అమలు వర్చ బడేందుకు సమర్థవంతమైన ఒక సంస్థను నిర్మించటానికీ దోహదం చేయగల సూత్రాలను తయారు చేయవలసిన సమస్య యెదురవుతున్నదని కృశ్చేవ్ తెలియజేశారు.

మహాసభ అంతర్జాతీయ ఆర్థికసంబంధాల దరిత్రలో ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభించగలదన్న ఆశాభావాన్ని కృశ్చేవ్ తమ సందేశంలో ప్రకటించారు.

సోవియట్-యెమెన్ స్నేహ ఒడంబడిక

మాస్కో, మార్చి 25

సోవియట్ దేశమూ, యెమెన్ అరబ్బు రిపబ్లిక్కూ తమ "రెండు దేశాలమధ్యా శాశ్వత శాంతి, సామరస్యాలు నెలకొని వుంటాయ"ని ప్రకటించాయి. వివాదా లేవైనా యేర్పడినట్లయితే వాటిని శాంతియుత దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకొంటాయనికూడా తెలియజేశారు.

మార్చి 21 వ తేదీన మాస్కోలో చేసుకొన్న సోవియట్ - యెమెన్‌స్నేహ ఒడంబడికలో యీ విషయాలు ప్రకటింపబడ్డాయి. సోవియట్ దేశ సుప్రీమ్ సోవియట్ అధ్యక్షవర్గ సభాపతి లియోనిడ్ బ్రెజ్నేవ్, యెమెన్ అరబ్బు రిపబ్లిక్ అధ్యక్షుడు అబ్దుల్ అల్ సల్లాల్ యీ ఒడంబడికపైన సంతకాలు చేశారు.

యెమెన్ రాజధానంలో వచ్చిన విప్లవాన్నీ, ప్రపంచమంతటా వచ్చిన మార్పులనూ దృష్టిలో పుంచుకొని ఉభయుపక్షాలు 1955 అక్టోబరు 31 వ తేదీన చేసుకొనబడిన ఒడంబడిక